# VRS & YRN COLLEGE

(Affiliated to Acharya Nagarjuna University)

**Vodarevu Road, Chirala – 523 157.**

**Prakasam District, Andhra Pradesh.**

(Accredited with "A" Grade by NAAC)

## భావవీణ ప్రత్యేక సంచిక

**Journal of Literary, Culture & Language Study**

ज्ञान-विज्ञान विमुक्तये UGC University Grants Commission UGC Approved Journal No. 42500

**Vol : 16 Issue No. 1 Special Edition Monthly November 2018 ISSN No. : 2456-4702**


ज्ञान-विज्ञान विमुक्तये

*UGC Sponsored*

*National Seminar on*

# New Vistas In English and Indian Languages

*on 28th November 2018*




*Organized by :*

**Departments of English, Telugu, Hindi and Sanskrit**

## VRS & YRN COLLEGE

(Affiliated to Acharya Nagarjuna University)

**Vodarevu Road, Chirala – 523 157.**

**Prakasam District, Andhra Pradesh.**

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Literary, Culture & Language Study**

(సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 16 - Issue No. 1 - Spl. Edition - Monthly - November 2018 - ISSN No. : 2456-4702**

## EDITORIAL BOARD

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San).,
M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.
7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.
8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Dr. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr.D.ESWARA RAO,** M.A.,
Associate Professor, Dept.of English,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

**LEGAL ADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**COVER PAGE & PAGE SETTING**

**TENALI PRAKASH**, G.L.S. ENTERPRISES, Guntur. 9494 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar,
Guntur - 522 002. Ph. 9703301698.

# National Seminar

on

# New Vistas In English and Indian Languages

*Organized by :*

**Departments of English, Telugu, Hindi and Sanskrit**

# VRS & YRN COLLEGE

*(Accredited with “A” Grade by NAAC)*

**Vodarevu Road Chirala – 523157**

(Affiliated to Acharya Nagarjuna University)

# New Vistas In English and Indian Languages


భావవీణ ప్రత్యేక సంచిక

**ISSN No. : 2456-4702**

**RNI No. APTEL/2003/12253**

**UGC Approved Journal No. 42500**

| | | |
|---|---|---|
| First Edition | : | 28 November 2018 |
| Copies | : | 500 |
| For Copies | : | Principal, VRS & YRS College, Chirala. |
| Note | : | The articles in this publication are purely personal opinions of the authors the Editorial Team is not responsible for any errors caused due to oversight or otherwise. |
| Editorial Address | : | Holy House Apartments, Postal Colony, 4th Lane, Guntur - 522 002. |
| D.T.P & Printing | : | Tenali Prakash<br>G.L.S. Enterprises, Guntur, Cell : 94 94 660 509. |

# New Vistas In English and Indian Languages

***BHAVAVEENA SPECIAL EDITION***


**EDITOR**

| | | |
|---|---|---|
| Honorable Editor | : | Sri. **M. BRAHMAIAH**<br>Principal |
| Chief Editor | : | Dr. **L. JYOTHEESWARA NAIDU**<br>Seminar Director |

**EDITORIAL BOARD**

1. N. VENKATA RANGAM - HOD of Hindi
2. T. POLAIAH - HOD of English
3. J. SYAMALA DEVI - HOD of Telugu
4. P. DINESH BABU - Dept. of English
5. Dr. J. ANURADHA - Depr. of Telugu
6. G. RATNA PAPA - Dept. of English
7. P. S. KIRAN KUMAR - Dept. of English
8. G. RAMESH - Dept. of English

# Messages

# ACHARYA NAGARJUNA UNIVERSITY

**PROF. A. RAJENDRA PRASAD**
*L.L.M., Ph.D.*
VICE CHANCELLOR

Nagarjuananagar - 522 510
Guntur District, A.P., India
Phone : Off : 0863 - 2346101, 2293238
Fax : 0863-2293378, Resi : 0863-2233334
Mobile : 9949497019
e-mail : nu_vc@yahoo.co.in
rajendraaduru@yahoo.com
website : http://www.anu.ac.in



## Message

I am delighted to learn that VRS & YRN College, Chirala is organizing a national seminar on “New Vistas in English and Indian Languages” on the 28th of November 2018. This goes a long way in realizing the academic realities pertaining to the study and teaching of English and Indian Languages and the nuances in the Literatures. It also widens the perspective of academicians abreast with the changes in the pedagogic practices of the respective literatures.

I wish the organizers success in their endeavour to bring the faculty and learners together for a noble cause of learning and dissemination of knowledge.

(VICE CHANCELLOR)

# ACHARYA NAGARJUNA UNIVERSITY
The National Assessment and Accreditation Council (NAAC) Awarded ANU as 'A' Grade University
Nagarjunanagar - 522 510

Prof. G. Rosaiah
M.Sc., M.Phil., Ph.D.
REGISTRAR

Guntur District, A.P., India
Phone : 0863-2346102
Fax : 0863-2293320
Mobile: +91-7901482979
e-mail : registraranu@yahoo.co.in


## Message

It gives me immense pleasure to learn that VRS & YRS College, Chirala has organized a National Seminar on "New Vistas in English and Indian Languages". It is a bold initiative from the departments of languages to rope in the research potential in exploring the knowledge and skill dimensions of languages and literatures. It is high time to integrate our socieity with that of global village.

The seminar would benefit the knowledge society by promoting the scholarly exchange of ideas from diverse disciplines. I congratulate the faculty members of the Departments of English, Telugu, Hindi and Sanskrit of VRS & YRN College for organizing the seminar.

REGISTRAR

# VRS & YRN COLLEGE

*(Accredited with "A" Grade by NAAC)*

**Vodarevu Road Chirala – 523157**

(Affiliated to Acharya Nagarjuna University)



## Message

It is a matter of pride for VRS & YRN College to host an interdisciplinary national seminar on "New Vistas in English and Indian Languages". I am happy to state that the language departments are marching ahead as a team in research and academic pursuits by way of organizing seminars for furthering knowledge. It is indeed another feather to our cap in our march towards excellence. I appreciate the departments of English, Telugu, Hindi and Sanskrit for their efforts in the conduct of the seminar and the publication of the proceedings.

**Secretary**

# VRS & YRN COLLEGE

*(Accredited with "A" Grade by NAAC)*

**Vodarevu Road Chirala – 523157**

(Affiliated to Acharya Nagarjuna University)

## Principal's Message

Language and Literature are both powerful media of cultural expression. They form foundation to the society in their intellect, emotion and spirituality. Our endeavours towards understanding the society start with the understanding of the culture of the society and its language and literary heritage.

The diversity of the society, with its unity in spirit of living, is seen in the literary and cultural manifestations. As such the language faculties of English, Telugu, Hindi and Sanskrit have put forth an audacious venture to interact on the recent developments in the chosen area of "New Vistas in English and Indian Languages". I extend my warm wishes to the organizers of the seminar.

**Principal**

काशी हिन्दू विश्वविद्यालय
BANARAS HINDU UNIVERSITY
An Institution of National Importance established by an Act of Parliament

तेलुगु विभागकला संकाय
Department of Telugu
Faculty of Arts
Varanasi -221 005
Prof. C.S.Rama Chandra Murty
Professor& Head



# అభినందన చందనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చీరాల పట్టణం మన దేశ స్వాతంత్ర్య సమరానికి ఊపిరిలూదింది. రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో చీరాలకు చెప్పుకోదగ్గ స్థానముంది. మొక్కవోని దేశభక్తులచే నెలకొల్పిన వి.ఆర్.ఎస్ & వై.ఆర్.ఎన్ కళాశాల ఎందరో మేథావుల్ని దేశానికిచ్చింది. ఈ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎం. బ్రహ్మయ్య గారు, తెలుగు శాఖ ఆచార్యుడు డాక్టర్ ఎల్. జ్యోతీశ్వరనాయుడు గారలు; ప్రస్తుత సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ ఎ. వేణుగోపాల్ గారి సూచనలతో, యూనివర్శిటీ గ్రాంట్ కమీషన్ వారి ఆర్థిక సహకారంతో "New Vistas in English and Indian Languages" అనే అంశంపై 28-11-2018వ తేదీన జాతీయ సదస్సు సమర్థవంతంగా నిర్వహించారు.

సంస్కృత సాహిత్య పోకడల్ని ఆచార్య పి. వరప్రసాదమూర్తి, ఆంగ్ల సాహిత్య ధోరణుల్ని ఆచార్య జె.భీమయ్య, హిందీ సాహిత్య తీరుల్ని కృష్ణ గారలు వివరించారు. తెలుగు సాహిత్యంలోని ఆధునిక ధోరణుల్ని వారణాసిలోని కాశీ హిందూ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షుడు ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి ఆవిష్కరించారు.

తెలుగు భాష ప్రవహించే జీవనదిలాంటిది. అందుకే **ప్రవాహినీ దేశ్యా** అన్నారు పెద్దలు. సజీవ భాషలో మార్పులు సహజం. క్రీ.శ. 11వ శతాబ్దిలో ఆదికవి నన్నయ నుండి మొదలైన తెలుగు సాహిత్యం 1875 నుండి క్రొత్తదారుల్లో పయనించి ఆధునిక కవిత్వంగా రూపొందింది. దీనికి విదేశీ సాహిత్య ప్రభావాలు, మన జాతీయోద్యమాలు దోహదం చేశాయి. గిడుగువారి వ్యావహారిక భాషోద్యమం, గురజాడ ఆలోచనలు, రాయప్రోలు వారి సాహితీ ధోరణి, కందుకూరి వంటివారి సంస్కరణ భావనాబలం వంటివి ఆధునిక తెలుగు సాహిత్యానికి పునాదులయ్యాయి. సర్రియలిజం, రొమాంటిసిజం, హ్యూమనిజం, డాడాయిజం, మార్క్సిజం లాంటివన్నీ తెలుగులోకి చొచ్చుకు వచ్చాయి. ఈ కాలపు కవుల ఆలోచన, ఇతివృత్తం, ఛందస్సు ప్రక్రియలలోనూ కొంగ్రొత్త ధోరణులు పొడసూపాయి. లఘుకావ్యం, ఖండకావ్యం, అభ్యుదయ కవిత్వం, దేశభక్తి కవిత్వం, భావ కవిత్వం, విప్లవ కవిత్వం, దిగంబర కవిత్వం, అనుభూతి కవిత్వం, మానవతావాద కవిత్వం, స్త్రీవాద కవిత్వం, మైనారిటీవాద కవిత్వం, ప్రాంతీయవాద కవిత్వం, వచన కవిత్వం, దీర్ఘ కవిత్వం, స్మృతి కవిత్వం, వ్యాసం, కథ, కథానిక, ఆత్మ కథ, కాలం కథలు, కార్డు కథలు, నాటిక, గల్పిక, రకరకాల గేయాలు, రకరకాల సినిమా పాటలు, గజల్, పరి శోధన నిబంధాలు, పాత్రికేయ రచన, దృశ్య రూపకం, శ్రవ్య మాధ్యమాలకు, దృశ్య మాధ్యమాలకు, దృశ్య మాధ్య మాలకు వ్రాసే రచనలు, హైకూలు, నానీలు, టుమ్రీలు వంటివారితో ముత్యాల సరాలు, మాత్రా ఛందస్సులతో కూడిన అనేక రకాల పాద నియమాలున్న ప్రక్రియలు ఆధునిక తెలుగు సాహితీ లోకాన్ని సుసంపన్నం చేస్తున్నాయి. విశ్వనాథ, జాషువా, తుమ్మల, మధునా పంతుల, కుందర్తి, తిలక్, బైరాగి, శ్రీశ్రీ, నారాయణబాబు, పఠాభి, దాశ రథి, కాళోజి, దువ్వూరి, పుట్టపర్తి, సముద్రాల, ఆత్రేయ, దేవులపల్లి, సి.నా.రె., నాగభైరవ, కోవెల, భరద్వాజ వంటి ఎందరో మహాకవులు తెలుగు సాహితీ సరస్వతిని తమ అమూల్య రచనలతో ఆరాధించి తరించారు. యు.జి.సి. జాతీయ సదస్సు భారీస్థాయిలో చక్కగా నిర్వహించి, విద్యార్థి సమాజానికి సాహితీ విలువలనందించి, వారి అభివృద్ధికి నిరంతరాయంగా పాటుపడుతున్న కళాశాల పాలకవర్గ సభ్యులకు, ప్రధానాచార్యులు, ఎం.బ్రహ్మయ్య గారికి, సెమినార్ డైరెక్టర్ జ్యోతీశ్వర నాయుడు గారికి, దీనికి సహకరించిన ఇతర సిబ్బందికి అభినందన చందనాలు.

**(ఆచార్య చల్లా శ్రీరామచంద్రమూర్తి)**

# ACHARYA NAGARJUNA UNIVERSITY
## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
**NAAC - 'A' GRADE**





**Prof. P. VARAPRASADA MURTHY**
*M.A., Sahitya Acharya, Visarada (Hindi), Vidya Vardhi (Ph.D.)*
PROFESSOR OF SANSKRIT
Head, Department of Telugu & Oriental Languages &
Director, Distance Education Centre (CDE)





(0863) 2346432 (O)
(0863) 2320014 (R)
Nagarjuana Nagar - 522 510
Guntur District,
Andhra Pradesh.


## శుభాశంసనమ్

తేది : 26-11-2018.
నాగార్జుననగర్.

**'ఇదమంధం తమ్ల కృత్స్నం జాయేత భువనత్రయమ్!**
**యది శబ్దాహ్వయం జ్యోతిరా సంసారం న దీప్యతే !!'**

ఈ సకలచరాచర సృష్టిలో ఏ జీవికి లేని సౌలభ్యం, మానవునికి మాత్రమే పరాత్పరుడు ప్రసాదించిన వరం భాష. అంతటి మహత్తరమైన, బృహత్తరమైన శక్తి కలిగిన ఈ భాషయే లేకపోతే ప్రపంచమంతా అంధకార-బంధురమే.

అంటి ఈ భాషను మానవుడు తానున్న పరిస్థితులకు, పరిసరాలకు అనుగుణంగా వివిధ రకాలుగా సృష్టించుకున్నాడు. అలా నేడు మనకు అసంఖ్యాకమైన భాషలు కనిపిస్తున్నాయి. ప్రతి భాష యొక్క ముఖ్య లక్ష్యం మానవ జీవనాభ్యుదయమే.

అలాంటి భాషలలో భారతీయ ప్రాచ్యభాషలైన సంస్కృతం, హిందీ, తెలుగు మరియు పాశ్చాత్యభాషగా, ప్రపంచభాషగా వినుతి కెక్కిన ఆంగ్ల భాషలలో జరుగుతున్న పరిశోధనలు, పరిణామాలు, భాషాస్థితిగతులు, నేటి కాలానికి అనుగుణంగా ఈ భాషలలో రావలసిన మార్పులు, బోధనరంగంలో భాషావికాసానికి గైకొనవలసిన చర్యలను సరిక్రొత్తకోణంలో, సవివరంగా చర్చించాలనే సదుద్దేశ్యంతో ఆంధ్రముంబయిగా పేర్గాంచిన సాగరతీర పట్టణం చీరాలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలగా ప్రకాశం జిల్లాలో ప్రకాశిస్తూ, ఎందరో విద్యార్థుల జీవనోన్నతికి బంగారు బాటలను వేస్తూ, ప్రముఖ విద్యాకేంద్రంగా విరాజిల్లుతున్న వి.ఆర్.యస్. అండ్ వై.ఆర్.యన్. కళాశాలలోని ఆంగ్ల, తెలుగు, హిందీ మరియు సంస్కృత విభాగాలు సంయుక్తంగా **'న్యూ విస్టాస్ ఇన్ ఇంగ్లీష్ అండ్ ఇండియన్ లాంగ్వేజస్'** అనే అంశంపై యుజిసి వారి ఒక్కరోజు జాతీయ సదస్సును కళాశాలలో నిర్వహించటం ఎంతోముదావహం.

భాషల మధ్య తులనాత్మక అధ్యయనం జరిగినప్పుడే భాషాశాస్త్ర లక్ష్యం నిజంగా నెరవేరినట్లుగా భావించాలి. అప్పుడు మాత్రమే వివిధ భాషాసాహిత్యాలలో ఇంతవరకు జరిగిన, జరుగుతున్న వివిధ పరిశోధన వైజ్ఞానికాంశాలు తెలిసే వీలు కలిగి, ఇకపై జరుగవలసిన విషయాలను లోతుగా పరిశీలించడానికి అవకాశం కలుగుతుంది. అలాంటి సమున్నత లక్ష్యసాధన దిశగా ఈ కళాశాలలోని నాలుగు భాషా విభాగాల వారు కలిసి ఈ సదస్సును ఏర్పాటుచేయటం, సదస్సుకు నన్ను రిసోర్స్‌పర్సన్‌గా ఆహ్వానించడం నాకెంతో సంతోషంగా ఉంది.

సామాజికభాషా ప్రయోజనాలనే ప్రధాన లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటుచేసిన కళాశాల యాజమాన్యం వారికి, సదస్సు నిర్వాహకులైన డా. ఎల్. జ్యోతీశ్వరనాయుడు గారికి, డా. జె.అనూరాధ గారికి మరియు కళాశాల ప్రాచార్యులైన శ్రీ యమ్. బ్రహ్మయ్య గారికి హార్ధిక అభివందన శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**భవదీయుడు**



हैदराबाद विश्वविद्यालय
University of Hyderabad

Centre for Comparative Literature
School of Humanities
University of Hyderabad
Hyderabad.

## Message

I am delighted to write a brief message on the recently organized UGC sponsored National Seminar on **"New Vistas in English and Indian Languages"** in VRS & YRN College, Chirala, Prakasham District (A.P). It was a very interesting seminar in terms of its broader theme. It is really a viable and relevant theme chosen by the organizers. Without hesitation, I gave my consent after being infatuated by the theme of the seminar. In fact, it was my privilege to have been invited by the organizers to deliver the key-note address for the event. A host of key-notes merited the seminar in all linguistic and thematic aspects. Under the active direction of Dr.L. Jyotheeswara Naidu, Department of Telugu, the seminar was systematically organized. I congratulate the director of the seminar and also Sri M. Brahmaiah, the Principal of the college on the academic initiative.

It was a unique blend of four language-literature departments - English, Telugu, Hindi and Sanskrit associated with the academic discussions which benefitted the delegates, the teachers and the students. The college with 67 years of academic excellence has produced eminent academics, administrators and statesmen. It is a premier higher education institution which is highly credited with thousands of students hailing from rural milieu, has opened up opportunities for academic study.

It is a matter of immense pleasure that the NAAC has reaccredited the college with '**A**' in recognition to the distinguished academic contribution and dynamism. This would further inspire the administration and the faculty to work more enthusiastically than ever to achieve the intended goal. I congratulate the editor-Heads of the language departments on bringing out an edited volume on seminar with a variety of contributions made by the paper presenters in all four representative languages.I am sure that the college management would enthuse and encourage the stakeholders for academic contribution in the years to come.I wholeheartedly extend my warm wishes to the college management, the principal, the faculty of all departments and the students as well in their collective endeavour for vibrant academic success.

***Dr. J. Bheemaiah***

# VRS & YRN COLLEGE

*(Accredited with "A" Grade by NAAC)*

**Vodarevu Road Chirala – 523157**

(Affiliated to Acharya Nagarjuna University)




**Dr. L. Jyotheeswara Naidu**

M.A.,B.Ed., Ph.D.

*Dept.of Telugu.*


## Preface

Since the time immemorial human ethos are reverberated in the cultural product of the society. Language and literature are the reflection of the culture of any society. The very language and literature of the society mould it in its metamorphosis towards amelioration or its degeneration. The life is intertwined with cross cultural exchange with the changing order in the social milieu. With the erasing of boarders, the life abounds in cross cultural exchange. The world is metaphorically shrinking to give way to a small place with multiple perspectives.

The languages and literatures voice the emotions and intellectuality of the people who use it. It breathes the aesthetic spirit of the community while including the cultural conflicts and varied dynamic forces that drive them. Hence the study of language and literature is no longer a passive exercise but an embodiment of ideas that hold the sway. The flux in social context has a definite bearing on the academics. The design and implementation of curriculum with indisciplinarity of outlook is the new order of knowledge.

This ensemble is the output of the National Seminar on "New Vistas in English and Indian Languages " addresses the key issues of the seminar. The scholarly presentation of well researched articles by eminent teachers, scholars and students is compiled for the benefit of academic exploration of the nuances of the study of language and literatures. The academic exercise has evinced the enthusiasm of inquisitive minds from many institutions across India.


It is apt to record our heartfelt gratitude to our honourable President Sri. V. V. Ramachandra Vasu, Sri. Addagada Venu Gopal, Secretary, College Committee, and Partron, Sri. M. Brahmaiah, Principal. The organization of the seminar owes a lot to the members of the organizing committee for their unstinted support in making the seminar a success. We are grateful to the Members of the College Management, Teaching and Non-teaching Staff for their co-operation and support.


Seminar Director

(Dr. L. Jyotheeswara Naidu)

# CONTENTS

## TELUGU


| | | | |
|---|---|---|---|
| 1. | తెలుగు సామెతలు - సాంస్కృతిక జీవనం | - డా॥ జి. ఝాన్సీవాణి | 17 |
| 2. | భారత జాతీయోద్యమంలో ఆంధ్ర కవుల పాత్ర | - డా॥ డి. సత్యలత | 22 |
| 3. | భాషా బోధన - పదజాలము - శిక్షణా వ్యూహాలు | - డా॥ జె. అనూరాధ | 28 |
| 4. | తెలుగు సాహిత్యం - ఆధునిక ధోరణులు | - జొన్నలగడ్డ శ్యామలాదేవి | 31 |
| 5. | దళిత సాహిత్య పూర్వ వేదిక | - డా॥ టి. మాల కొండయ్య | 34 |
| 6. | తెలుగున నవ్య కవితోదయం | - పూషడపు సుబ్బారావు | 38 |
| 7. | మినీ కవిత్వం - రావి రంగారావు | - బి.ఎస్.ఎల్. పద్మశ్రీ | 42 |
| 8. | మినీ కవిత్వం | - డా॥ శ్రీపాద సీతామహాలక్ష్మి సత్యవతీ పేరమాంబ | 48 |
| 9. | తెలుగు భాషపై మాండలికాల పరిభాషల ప్రభావం | - యం. అనురాధ లక్ష్మి | 54 |
| 10. | స్త్రీవాదం - ప్రధాన ధోరణులు | - డి. ధాత్రికుమారి | 57 |
| 11. | పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస సాధనం - విద్య | - డా॥ లంకిపల్లె జ్యోతీశ్వర నాయుడు | 60 |
| 12. | 'లందపొద్దు' కవితా సంకలనం - బహుజనుల కర్తవ్యం | - రాఘవేందర్ .కె | 65 |
| 13. | ఆచార్య సుమతీ నరేంద్ర సాహిత్యం - సమాలోచనం | - డా॥ వి. త్రివేణి | 70 |
| 14. | వర్తమాన లిపి - సామాజిక వ్యవస్థ | - డా॥. బూసి వెంకటస్వామి | 80 |
| 15. | కవిత్వ లఘురూపాలు | - డా॥ మన్యం నరసింహులు | 84 |
| 16. | తెలుగులో పర్యావరణ కవితోద్యమం | - దేవరపల్లి రాజు | 89 |


## ENGLISH


| | | | |
|---|---|---|---|
| 1. | 'Theorists of Translation West-Eugene A. Nida, Catford and Peter New Mark'. | - Dr. Byra Sujatha | 92 |
| 2. | English Language and Teaching Practices | - Dr. K. Jayaraju | 96 |
| 3. | English Literature and Current Trends in India | - Dr. N. Thyagaraju | 102 |
| 4. | Commonwealth Literature : An Over View | - Dr. P. Ravichandra | 106 |
| 5. | Folklore, Folk Culture and Folk Literature Some Reflections in Andhra Tradition | - Dr. T. Krishnamurthy | 110 |
| 6. | Kalidasa's Objectives in the Portrayal of Nature | - A.V. Krishna Rao | 115 |
| 7. | Developing English Language Skills in Non-Native | - Dr. G. Sujatha | 118 |
| 8. | Annals and Growth of Indian English Litureture | - Dr. K.Rajamanikyam | 126 |
| 9. | Advantages of ICT in Teaching and Learning English | - Dr. P. N. V. D. Mahesh | 131 |
| 10. | English Language Teaching Approaches Methods and Techniques for Indian Students | - Dr. Putla. Ananda Rao | 137 |

| | | | |
|---|---|---|---|
| 11. | A Critical Appraisalof Jawahar Lal Nehru's An Autobiography | - G. Ramesh | 145 |
| 12. | Post - colonial Indian English literature | - G. Ratna Papa | 148 |
| 13. | Proclamation of identity and struggle for Existence in AmitavGhosh's *'The Shadow Lines'* | - Mopati Chandra Sekhar & Dr. R. Poli Reddy | 150 |
| 14. | Complexities in Indian Spoken English | - S. Nagendra | 155 |
| 15. | Premchand's Godaan : A Progressive perspective | - Dr. I. Kesava Rao & P. Dinesh Babu | 160 |
| 16. | New Trends in Post-Ciolonial Literature - A Special Focus on Australian Literature | - P. S. Kiran Kumar | 163 |
| 17. | Humanity in Tagore's Poetry | - Dr. P. Venkata Sudhakar | 167 |
| 18. | The Globalization of English Language and Literature | - R. Jyothsna Rani | 170 |
| 19. | Title of the Paper | - M. Subbaraju | 174 |
| 20. | Indain Literature as a Genre | - T. Polaiah | 178 |
| 21. | CCE (Continuous Comprehensive Evaluation) A Step Towards a change in The Education System of INDIA. | - Thatiparthi Prathyusha | 180 |
| 22. | Diasporic Throb in Kiran Desai's The Inheritance of Loss | - Mrs. Y. Sumithra | 184 |


## HINDI


| | | | |
|---|---|---|---|
| 1. | साहित्य एक शैली | - डॉ.के. जास्मिन | 186 |
| 2. | रामचरितमानस | - एन. वेंकट रंगम | 189 |
| 3. | बाषा सिशण - एक व्यवसाय | - डॉ. बोडेपूडि वेंकटस्वर रा | 195 |
| 4. | शिक्षण शास्त्र के प्रथाओं के अन्तर्गत साहित्य विधाओं का शिक्षण | - डॉ. बि. गिता देवी | 198 |


## SANSKRIT


| | | | |
|---|---|---|---|
| 1. | संस्कृतसाहित्ये प्रकृतिदृश्यानां वर्णनम् | - Dr. K. Kameswara Rao | 206 |
| 2. | रामायणे मानवीय गुणाः | - Dr. T. Venkateswarlu | 211 |
| 3. | अर्थशास्त्रे दूतानां वर्गीकरणम् | - के यश्वन्त् कुमार रेड्डी | 215 |
| 4. | गोष्ठीपत्रम् आधुनिककाले पुराणसाहित्यस्य ग्राह्यता | - डॉ. सीहेच्. पवन्कुमारः | 217 |
| 5. | ''युगकर्त्री श्री भाष्यं विजयसारथि महोदयेन विरचिते उपस्सूक्ते मानवीय मूल्यानि'' | - श्रीमति के. वीणावाणी | 224 |
| 6. | मृच्छकटिकम् - सांघिकपरिस्थितय : | - Y. Bujji | 230 |
| 7. | The Indian English writer's works- Their Reflections, an over view | - Dr. P. Madhavi | 235 |
| 8. | Seminar Brochure | | 239 |

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# తెలుగు సామెతలు – సాంస్కృతిక జీవనం

డా॥ జి. ఝాన్సీవాణి
రీడర్, శాఖాధిపతి, తెలుగు శాఖ,
బాపట్ల ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, బాపట్ల.

శిష్టసాహిత్యం, జానపద సాహిత్యం అని సాహిత్యం రెండు రకాలు. శిష్ట సాహిత్యాన్ని పండితులు సృష్టిస్తే, సామాన్య జన జీవనం గడిపే పామరులు తమ వినోదం కొరకు మానసిక ఉల్లాసం కొరకు జానపద సాహిత్యాన్ని సృష్టించారు. ఎన్నోవర్గాల ప్రజల జీవన విధానానికి చిహ్నం ఈ జానపద సాహిత్యం. ప్రజల్లోంచి సహజంగా పుట్టి పెరిగిన ఈ జానపద సాహిత్యం ప్రజల జీవితంతో సామాజికంగా, సాంస్కృతికంగా పెనవేసుకుని ఉంటాయి. ఏ బాషలోనైనా జానపద సాహిత్యం యొక్క మూలాలను, ఆవిర్భావాన్ని కనుగొనడం అంత సులభం కాదు. భాష, సాహిత్యాల యొక్క పూర్వాపరాలను, పరిణామ వికాసాన్ని తెలుసుకోవడానికి జానపద సాహిత్యం ఎంతో తోడ్పడుతుంది. తెలుగు జానపద విజ్ఞానాన్ని పరిశోధకులు కొన్ని వర్గీరరణలు చేశారు. అవి -

**కథాసాహిత్యం** - నీతి కథలు, వీరకథలు, అద్భుత కథలు, వ్రత కథలు, పురాణ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, పేరంటాలు కథలు మొదలగునవి.

**గేయ సాహిత్యం** - శ్రామిక గేయాలు, స్త్రీల పాటలు, శృంగార గేయాలు, బతుకమ్మ పాటలు, తుమ్మెద పాటలు మొదలగునవి.

**నాటక సాహిత్యం** - ఒగ్గు కథ, బుర్ర కథ, వీధి నాటకం, భామాకలాపం, తోలు బొమ్మలాట, భాగవతుల నాటకం మొదలగునవి.

**నాట్య సాహిత్యం** - కోలాటాలు, కురవంజి, భజనలు, గొల్లసుద్దులు మొదలగునవి ఇవేకాక జాతీయాలు, సామెతలు, పొడుపుకథలు మొదలగునవి జానపద సాహిత్యానికి సంబంధించినవే.

## సామెతలు :

సామెతలనేవి దేశచరిత్రకు, జాతి సంస్కృతికి, మానవ నైజానికి అద్దం పడుతుంటాయి. దేవతల పుట్టుక, ఏరుల పుట్టుకలా సామెతలపుట్టుక కూడా తెలుసుకోవడం కష్టసాధ్యం. సామెతను ఆంగ్లభాషలో 'ప్రోవెర్బ్స' అని, సంస్కృతంలో 'లోకోక్తి' అని, కన్నడంలో 'గాదె', 'నాణ్ణుడి' అని, తమిళంలో 'పళమొళి' అని మలయాళంలో 'పళం చోల్' అని హిందీలో 'కహానత్' అని వ్యవహరిస్తారు.

తెలుగుభాషకు వెన్నెముకలాంటి సామెతలు మన దైనందిన జీవితంలో ఒక భాగం వెనుకటి తరంలోని అధిక సంఖ్యాకులు ఏదో ఒక సామెతలు ఉపయోగించనిదే మాట్లాడేవారుకాదు. సామెతల సృష్టికర్తలు సామాన్యులు. అవి వారి అనుభవసారం నుండి మధింపబడ్డవి. ఏ భాషకైనా పరిపుష్టిని కలిగించేవి సామెతలు. సామెతలకు తెలుగులో లోకోక్తి, నానుడి మున్నగు అనేక పేర్లు ప్రాచుర్యంలో వున్నాయి.

సామెత కూర్పు ఒక్కరిదే అయినా అనుభవం మాత్రం అందరిదీ. ఒక సంపూర్ణ జీవితసారం మొత్తం ఒక సామెతలో ఇమిడి ఉంటుంది. అందుకే కాబోలు కన్నడ ప్రజలు సామెతను వేదంతో పోల్చారు. (గాదెవేదక్కె సమాన)

సామెతల్లో కొన్ని ఫక్కున నవ్వించేవైతే, కొన్ని వాడిగా, కొన్ని చురుక్కుమనేలా, కొన్ని సూటిగా గుచ్చుకునేలా ఉండి జనజీవనాన్ని ప్రతిబింబించే విధంగా వుంటాయి.

"మనుష్యులు పోయినా మాటలు నిలుస్తాయి. అని సామెత. ఒక అనుభూతి తీవ్రతచేత ఒక్కడెవడో ఒక మాటను కూర్పుచేస్తాడు. వివేకవంతమూ, వంజనా యుతము అయిన ఆమాట ప్రజామోదం పొంది, జన ప్రియమైన సామెతగా నిలిచిపోతుంది." అని వేదవతిగారు పేర్కొన్నారు.

## సామెత నిర్వచనం :

మనం చెప్పదలుచుకున్న విషయాన్ని సూటిగా, స్పష్టంగా, పదునుగా, పోలికతో వ్యక్తపరచడానికి ప్రతి ఒక్కరికి ఉపకరించేది సామెత, సామెతను జోడించి చెప్పే మాట కచ్చితంగా మనసుకు హత్తుకుంటుంది. తమ మాటను బలపరచుకోవడానికే గాక ఎదుటి వారికి స్పష్టంగా అర్థం కావడానికి సామెతలు తోడ్పడతాయి. సామెతలు ఎక్కువగా సంప్రదాయబద్ధంగా, వివేకవంతంగా, సంక్షిప్తంగా ఉంటాయి. సామెత అను పదం "సామ్యత" నుండి వచ్చింది. వీటి ముఖ్యలక్షణం సామ్యము (పోలిక) ను చెప్పటమే దీనినే దృష్టాంతము అని అంటారు. అలంకారికంగా (ఉపమ, రూపకం, దృష్టాంతం) నూ, సూటిగాను, సంక్షిప్తంగాను ఉండే సామెతల వెనుక ఒక పరిపూర్ణ జీవిత సత్యం దాగి ఉంటుంది. " సామెతలు సంక్షిప్తంగానూ, వివేక వంతంగానూ ఉండే సాంప్రదాయక అభివ్యక్తులు " అని రోగర్ డి.అబ్రహామ్స్ నిర్వచించారు.

సామెతల్లో ప్రాసతో కూడిన లయ ఉంటుంది. ఈలయ సామెతలను గుర్తుంచుకోవడానికి ఉపకరిస్తుంది. తక్కువ అక్షరాలతో గొప్ప భావాన్ని ప్రకటించే ప్రత్యేక సామర్థ్యం సామెతలకుంది.

## సామెతలపై కృషి :

ఎందరో పరిశోధకులు ప్రాంతాల వారీగా వేలకొద్ది సామెతలను సేకరించి, పరిశోధించి ప్రచురించారు. వారిలో చిలుకూరి నారాయణరావు గారి కృషి అభినందనీయం. వీరు లక్షకుపైగా సామెతలను సేకరించారు. మన దేశీయులే గాక విదేశీయులు కూడా వీటిపై చెప్పుకోదగ్గ కృషి చేసారు. వారిలో కెప్టన్ కార్ల్ వాండర్ గారి కృషి ఎనలేనిది. వీరు 3 వేలకు పైగా తెలుగు సామెతలను సేకరించి వాటిని ఆంగ్లంలోకి అనువదించారు. సామెతల్లోని వివిధ కోణాలపై ఎందరో విశిష్ట కృషి చేసారు. ఇతర జానపద విభాగాలతో పోలిస్తే సామెతలు వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తాయి.

## సామెతలు - ప్రాచుర్యం:

జాతి సంపదలో ఒక భాగమే సామెతలు. ప్రతిభాశక్తి, కల్పనాశక్తి కలిగి ఉన్న ప్రాచీనమానవుడు తన అనుభవ జ్ఞానంతో కొన్ని భావాలను వ్యక్తీకరించడానికి వేరే కొన్ని విషయాలతో పోల్చి మాట్లాడడం ప్రారంభిస్తే ఆ వాక్యాలే తదనంతర కాలంలో అనేకులు ఉపయోగించడంచేత అవి సామెతలుగా ప్రాచుర్యం చెంది ఉంటాయి. కాబట్టి సామెతల కాల నిర్ణయం దుస్సాధ్యం.

## సామెతలు -వర్గీకరణ :

మానవ మనుగడలో అడుగడుగునా అనుభవంలో వచ్చిన ప్రతి అంశము సామెతల్లో చోటుచేసుకుంటాయి. కుటుంబ జీవనం, సాంఘిక జీవనం, సాంస్కృతిక జీవనం, ప్రాకృతిక జీవనం ఇలా అన్ని కోణాల్లోనూ సామెతలు పుట్టి ప్రాచుర్యం చెంది భాషకు పరిపుష్టిని అందించాయి.

**I. కుటుంబ జీవనం :**

మన భారతీయ సమాజంలో కుటుంబ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యముంది. కుటుంబ సభ్యులమధ్య, బంధువుల మధ్యగల సంబంధాలకు సంబంధించిన అనేక సామెతలున్నాయి.

**అడగందే అమ్మయినా పెట్టదు**

**అమ్మపుట్టిల్లు మేనమామ దగ్గరా**

**అత్త ఒకింటి కోడలే**

**అత్తలేని కోడలుత్తమురాలు కోడలులేని అత్త గుణవంతురాలు**

**అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు**

**మొగుడు కొట్టినందుకు కాదు తోటికోడలు నవ్వినందుకు**

అత్తమీది కోపం దుత్తమీద చూపినట్లు
కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకులు పుడతారు.
గృహానికి సంబంధించినవి
ఇంటగెలిచి రచ్చగెలువు
ఇంట్లో ఈగలమోత బయట పల్లకీమోత
ఇల్లలకగానే పండుగవుతుందా?
ఇంతబతుకుబతికి ఇంటివెనుక చచ్చినట్లు
ఇంటిని చూసి ఇల్లాలిని చూడు.

**II. సాంఘీక జీవనం :**

కుటుంబ జీవన పరిధికన్నా సాంఘీక జీవనపరిధి విస్తృతమైంది. సహజ వనరుల మధ్య, పరిపాలనాధికార పరిధిలో, వివిధ వ్యాపారాల మధ్య అనేక వృత్తులు నిర్వహిస్తూ ప్రజలు సామూహికంగా సాంఘీక జీవనంలో భాగస్వామ్యం వహిస్తూ జీవిస్తుంటారు.

1. వ్యవసాయ ఆధారిత సామెతలు :

ఆరుద్రలో అడ్డెడు చల్లితే, పునాసకు పుట్టెడు
చిత్తలో చల్లితే చిత్తుగా పండుతుంది.
పండనినేల పదులకంటే పండే నేల కొంచెం చాలు
రైతు దున్నితేనే రాజులకు అన్నము
పాడిగుట్టు పంట రట్టు
కలుపు తీసిన చేను కనుల పండుగ

2. వృత్తులకు సంబంధించిన సామెతలు :

కూటికోసం కోటివిద్యలు
సోదిచెప్తే సోదమ్మ, మంత్రమేస్తే తంత్రమేస్తే మంత్రగత్తె
దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యడు
కరణాన్ని, కంసాలిని కాటికిపోయినా నమ్మరాదు
కోమటికి లేమి కంసాలికి కలిమి ఉండదు
పనిలేని మంగలి పిల్లి తల గొరిగినట్లు

3. వ్యాపారానికి సంబంధించిన సామెతలు :

అమ్మబోతే అడవి కొనబోతే కొరివి
కడుపు నిండిన బేరం
దమ్మిడి ఆదాయంలేదు క్షణం తీరిక లేదు

4. ఆహారపు అలవాట్లకు సంబంధించిన సామెతలు :

జిహ్వకోరుచి పుర్రెకోబుద్ధి
అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో
సద్దన్నం తిన్నమ్మ మొగుడాకలి ఎరుగదట
ఏపాటు తప్పినా సాపాటు తప్పదు.
పొరుగింటి పుల్లకూర
తినబోతూ రుచిఅడిగినట్లు
ఆకలి రుచెరుగదు నిద్రసుఖమెరుగదు.

5. వాతావరణానికి సంబంధించినవి :

కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు
ఆరుద్ర కురిస్తే ఆరుకార్తెలు కురుస్తాయి.
అశ్విని కురిస్తే అంతానష్టం.
ఏ ఎండ కాగొడుగు

6. వైద్యానికి సంబంధించినవి:

రోగి కోరిందీ పాలే, వైద్యుడు చెప్పిందీ పాలే.
ఉల్లి చేసే మేలు తల్లికూడా చేయదు.
ఆరోగ్యమే మహాభాగ్యం
పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదు.
కొండనాలుకకి మందువేస్తే వున్న నాలుక వూడింది.

7. సంపదకు సంబంధించినవి:

డబ్బుంటే కొండమీది కోతికూడా దిగొస్తుంది.
ఐశ్వర్యానికి అంతంలేదు, దారిద్ర్యానికి మొదలు లేదు.
అప్పుచేసిపప్పుకూడు.
కలిమిలేములు కావడి కుండలు.
సొమ్మొకడిది సోకొకడిది.
సిరిరామోకాలొడ్డినట్లు

8. పురాణ, ఇతిహాసాలకు సంబంధించినవి:

రామాయణంలో పిడకలవేట
రామాయణం రంకు భారతం బొంకు
రామాయణమంతా విని రామునికి సీత ఏమవుతుందన్నాడట.

9. స్థల విశేషాలకు సంబంధించినవి:

రామేశ్వరానికి పోయినా శనీశ్వరం తప్పలేదు.
కాశీకి పోయినోడు కాటికి పోయినోడు ఒకటే
దీనిభావమేమి తిరుమలేశా
తిరుపతి క్షౌరం
కాలితో నడిస్తే కాశీకి పోగలంగాని, తలతో నడిస్తే తలవాకిలి దాటగలమా.

**III.** సాంస్కృతిక జీవనం :

విభిన్నజాతులకు విభిన్న సంస్కృతులుంటాయి మతం, ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, కళలు, వినోదాలు, విలాసాలు, ఆటలు మొ॥ అందులో భాగాలే.

1. దైవసంబంధమైనవి :

తానొకటి తలిస్తే దైవమొకటి తలుచును
ఇంటికన్నా గుడి పదిలం
నారుపోసినవాడే నీరుపోస్తాడు
శివుడాజ్ఞలేనిదే చీమైనా కుట్టదు.
మొక్కబోయిన దేవుడెదురైనట్లు
దిక్కులేనివారికి దేవుడే దిక్కు
మంత్రాలకు చింతకాయలు రాలవు

2. కులసంబంధమైనవి :

బలవంతపు బ్రాహ్మణార్థం
యాదవకులంలో ముసలం పుట్టినట్లు
హరిదాసు కందరూ తనవారె

3. అలంకరణకు సంబంధించినవి :

స్త్రీకి సిగ్గే అలంకారం
జుట్టున్నమ్మ ఏ కొప్పైనా పెట్టొచ్చు.
చక్కనమ్మ చిక్కినా అందమే.
చీరసింగారించేసరికి ఊరు మాటుమణిగింది.

4. వివాహాలకు సంబంధించినవి :

ఊళ్లో పెళ్లయితే కుక్కలకు హడావిడి
పెళ్ళికి వెళుతూ పిల్లిని చంకను పెట్టుకెళ్ళినట్లు
కక్కొచ్చినా, కళ్యాణం వచ్చినా ఆగదు.
ఇల్లుకట్టిచూడు పెళ్ళి చేసి చూడు

5. నమ్మకాలకు సంబంధించినవి :

బిడ్డొచ్చినవేళ గొడ్డొచ్చిన వేళ
ఒక కన్ను కన్నూ కాదు ఒక్క కొడుకు కొడుకూ కాదు.
గతికితే అతకదు

6. మరణాలకు సంబంధించినవి :

చావుకబురు చల్లగా చెప్పినట్లు
వానరాకడ ప్రాణం పోకడ ఎవరికెరుక
బ్రతకని బిడ్డ బారెడు
ఊరు పొమ్మంటుంది. కాడు రమ్మంటుంది.

## IV. ప్రాకృతిక జీవనం :

మనిషి ప్రకృతిలో ఒక భాగం. తన చుట్టూ ఉన్న ప్రకృతి వనరులను ఉపయోగించి జీవనం సాగిస్తాడు. ప్రకృతిలో భూమి, ఆకాశం, కొండలు, నదులు, అడవులు మొదలైన వాటిమీద ఆధారపడి తన జీవితాన్ని అనునిత్యం మెరుగు పరచుకుంటాడు.

సముద్రంలో ఆవగింజంత
వానలుంటే పంటలు లేకుంటే మంటలు
కొండను చూసి కుక్క మొరిగినట్లు
నక్కతోక తొక్కినట్లు
అడవికాచిన వెన్నెల
ఎంత చెట్టుకంతగాలి
పులిని చూసి నక్కవాతపెట్టుకున్నట్లు
ఏరుదాటినాక తెప్పతగలేసినట్లు
కుక్కకాటుకి చెప్పుదెబ్బ

సామెతలు జనప్రియ సామెతలు, గ్రంధస్థ సామెతలు అని రెండు రకాలు. పైన పేర్కొన్న జనప్రియ సామెతలే కాక గ్రంధస్థ సామెతలు కూడా బహుళ ప్రచారంలో ఉన్నాయి. వాటిల్లో కొన్ని

నన్నయ : గతకాలం మేలు వచ్చుకాలము కంటెన్
వృద్ధుల బుద్ధులు సంచలింపవే
లేడి కడుపున పులి పుట్టునే

| | | |
|---|---|---|
| **నన్నెచోడుడు** | : | ఎలుక మీది కోపమున నిల్లేర్చి నట్లు. |
| **ఎఱ్ఱన** | : | కుంపటిలో తామర మొలిచిన క్రియ<br>నిప్పున ( జెదలంటునే |
| **పోతన** | : | ఊరకరారు మహాత్ములు |
| **వేమకూర వేంకటకవి** | : | చదువబెట్టగ ఉన్నమతియు బోయె |
| **వేమన** | : | తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు<br>కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా<br>చిత్తశుద్ధిలేని శివపూజలేలరా |

ఏభాషలోని సామెతలయినా అవి ప్రజల ఆలోచనలకు, ఆశయాలకు ప్రతిబింబాలు. అందుకే ప్రాచీన కాలంలోనే సామెతల ప్రయోజనాన్ని ఎందరో మహా మహులు గుర్తించారు. కాబట్టి ప్లాటో, అరిస్టాటిల్, ఏసు క్రీస్తు వంటి వారు ధార్మిక ప్రసంగాలలోను వీటిని సందర్భానుసారంగా వాడారు.

నిత్య జీవితంలో అంతర్భాగమైన ఈ సామెతల్లో కొన్నింటి యొక్క రూపురేఖలు కాలక్రమేణా మారి పోతుండగా మరికొన్ని పూర్తిగా కాలగర్భంలో కలిసి పోతు న్నాయి. సామెతలు, జాతీయాలు వంటివి మన జాతి ఉమ్మడి సంపద. జాతి జీవన వికాసంలోని అనేక అను భవాల నుండి జాలువారిన బంగారు గనులు. వీటిని భద్ర పరచడమంటే వీటిని వినియోగించడం ఒకటే మార్గం. నేటి తరం వారికి వీటి అవసరాన్ని, వినియోగ విధానాన్ని తెలియజేయవలసిన బాధ్యత మన అందరిది.

## ఉపయుక్త గ్రంథాలు :

1. ఆంధ్రుల జానపదవిజ్ఞానం - ఆర్.వి.ఎస్. సుందరం
2. సామెత - సి. వేదవతి.
3. జానపద విజ్ఞాన వ్యాసావళి - జి. ఎస్. మోహన్

❊ ❊ ❊

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# భారత జాతీయోద్యమంలో ఆంధ్ర కవుల పాత్ర

- డా॥ ఓ. సత్యవతి
తెలుగు శాఖాధ్యక్షులు,
హిందూ కళాశాల, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

జాతీయత అంటే ఒక జాతి ఆత్మగౌరవానికి, ఔన్నత్యానికి సంబంధించిన స్థితి. జాతి, సంప్రదాయాలను, సహజత్వాన్ని ప్రవహింపచేసే జీవనది జాతీయత. గురజాడవారి దేశభక్తి గీతం జాతీయతకు వివరణే. ఒకే మనుగడ, ఒకే విశ్వాసం గల మానవ సమూహపు భావజాలమే జాతీయత. భిన్నత్వంలో ఏకత్వమే జాతీయత. మనమంతా ఒక్కటే అన్న భావమే జాతీయత.

జాతీయ భావాలున్న వారికి స్వాతంత్ర్యకాంక్ష తప్పని సరిగా ఉంటుంది. స్వాతంత్ర్యం అనేది జన్మత: సంక్రమించే సహజ లక్షణం. మానవుని ఆర్థిక, సామాజిక రాజకీయ, మానసిక, ఆత్మీయ ఆధ్యాత్మిక స్వాతంత్రాలే అసలైనవి. అందుకే బాల గంగాధర తిలక్ "స్వాతంత్ర్యం నా జన్మహక్కు" అని ఎలుగెత్తి చాటాడు. జన్మ భూమిని దాస్య శృంఖలాల నుండి విముక్తి చేయించాలని ఎందరో త్యాగాలు చేసారు. జాతి విముక్తి కోసం, మాతృభూమి స్వేచ్ఛ కోసం కవులు కలాలు పట్టారు. అదే జాతీయోద్యమ కవిత్వం. ఆంగ్లేయులు భారతీయుల్ని బానిసలుగా చేశారు. వారి పాలనను మట్టు పెట్టి స్వరాజ్యం స్థాపించటానికి జాతీయోద్యమం ప్రారంభమైంది.

1857 సిపాయిల తిరుగుబాటు ఇది ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం. ఈ సంగ్రామంలో నానాసాహెబు, ఝాన్సీ లక్ష్మీబాయి స్వర్గస్థులయ్యారు. ఈ పోరాటాన్ని ఆంగ్లేయులు అణచివేశారు. అయినా భావి సంగ్రామానికి ఈ పోరాటం కరదీపిక అయింది.

1885లో భారతీయ కాంగ్రెస్ హ్యూమ్ వల్ల రూపు దిద్దుకొంది. అరవింద ఘోష్, తిలక్ వంటి వారు ఉద్యమ తత్వాన్ని ప్రచారం చేశారు. శ్రీమతి అనిబిసెంట్ 1916లో దివ్యజ్ఞాన సమాజాలన్నిటిని మార్చి దేశీయ సేవా ఉద్యమంగా హోంరూలు ఉద్యమాన్ని ప్రారంభించి జాతీయోద్యమానికి ప్రదీపకురాలయింది. 1917లో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం, స్వదేశీ, ఖాదీ ఉద్యమం వంటివి దేశమంతటా వ్యాప్తిచెందాయి. రైతు జనసేన, అస్పృశ్యతా నివారణ, మద్యపాన నిషేదం, జాతీయ విద్య సైమన్ కమీషన్ బహిష్కరణ వంటి కార్యక్రమాలతో గాంధీజీ జాతిని ఏకం చేశారు. ఆంధ్ర గర్జన, శాసనోల్లంఘన, దండి ఉప్పు సత్యాగ్రహం సాగింది. ఆంధ్ర దేశంలో ఈ ఉద్యమం మరువలేనిది.

తెల్లదొరల ఉదాసీనత, ఉద్యమ అణచివేతలు డయ్యారు కాల్పుల మరణకాండ నుంచి ప్రతీకారజ్వాల రగులుతూ స్థిరరూపం దాల్చింది. 1942లో క్విట్ ఇండియా ఉద్యమం, 1947లో మౌంట్ బాటన్ రాజ ప్రతినిధిగా వచ్చి స్వతంత్రదేశంగా ప్రకటించడంతో భారత దేశం సర్వ స్వతంత్ర దేశమైంది.

తన చుట్టు ఉన్న దారుణ భీకర పరిస్థితులను గమనిస్తూ ఉదాసీనత వహించే దివాంధం కాదు కవి. తన జాతి పరాయి పాలకుల పద ఘట్టనల కింద జీవచ్ఛవంలా బతుకుతున్నప్పుడు కవి చేతులు ముడుచుకుని కూర్చోలేడు. తెలుగు కవులు తమ కలాల్ని తుపాకులుగా తమ గీతాల్ని తూటాలుగా చేసుకుని ఆంగ్లేయులపై ధ్వజమెత్తారు. మన కవులేగాక ఆంగ్ల కవులు కూడా మన పక్షాన నిలచి గళమెత్తిన విశేషాల్ని మద్దూరి సుబ్బారెడ్డిగారు తెలియపరిచారు. ఈస్టిండియా కంపెనీ భారతభూమిని పెట్టేహింసలను సహించలేక విలియం కూపర్ అనే కవి "Look to the east, where gangaμ & swarthy race shall shake your tyrant empire to its base" అంటూ తమ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇలాగే కాల్ రిడ్జి, థామస్, కాంపెబెల్‌లు మనకు అండగా నిలచారు.

ఆంధ్ర జాతీయోద్యమ కవిత్వంలో ఆరితేరిన కవి సార్వభౌములు చాలా మంది ఉన్నారు. వీరివల్ల తెలుగు

సాహిత్య చరిత్రలో జాతీయోద్యమ కవిత్వం ఒకశాఖగా ప్రజ్వరిల్లింది. సమిష్టి శ్రేయస్సుకోసం తెలుగు కవులు సాహిత్య శంఖా÷రావం చేసారు. 1907 నుంచి తెలుగులో జాతీయోద్యమ కవిత్వం ప్రారంభమయినట్టు తెలుస్తుంది. జాతీయోద్యమ కవిత్వాన్ని ఈ క్రింది విధంగా వర్గీకరించ వచ్చు.

1. నాయక స్తుతి కావ్యాలు, 2. నాయక స్మృతి కావ్యాలు, 3. సంస్కరణాత్మక కావ్యాలు, 4. ప్రబోధాత్మక కావ్యాలు, 5. ప్రభావిత కావ్యాలు, 6. ఖండ కావ్యాలు, 7. గేయ కావ్యాలు-ప్రచార గీతాలు, 8. శతకాలు 9. దండ కాలు, 10. కీర్తనలు, భజనలు, హరికథలు.

1905లో వంగ దేశ విభజనతో భారతీయులలో వందే మాతరోద్యమం ప్రారంభమైంది. బిపిన్ చంద్రపాల్ బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా దక్షిణాన పర్యటించి గంభీరమైన దేశభక్తి పూరితమైన ఉపన్యాసాలిచ్చారు. ఆయన రాజ మండ్రిలో ఉపన్యసించినపుడు చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు కూడా ఆశువుగా గుండె లోతులనుండి పెల్లుబికిన పద్యాన్ని సభలో చెప్పారు.

**"భరత ఖండంబు చక్కని పాడియావు**
**హిందువులు లేగదూడలై యేడ్చుచుండ**
**తెల్లవారను గడుసరి గొల్లవారు**
**పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"**

ఈ పద్యం ప్రతిచోట మారుమ్రోగింది. 1905 డిసెం బరు 15వ తేదీన కృష్ణా పత్రికలో "ది క్రై ఆఫ్ మదర్ ఇండియా అనే గీతం ప్రచురించబడింది. ఇదే జాతీ యోద్యమ ప్రథమ గేయమని చాలా మంది అభిప్రాయం. "హిందువులారా ఎన్నాళ్ళీగతి." దీని కర్త ఎవరో తెలియదు. అలాగే "మేలుకొను మీ భరత పుత్రుడ మేలుకొనుమి" 1909 నాటి గేయకర్తపై సందేహాలున్నాయి. ఏమైనా చిలక మర్తి పద్యమే దేశభక్తి కవిత్వానికి శ్రీకారమని చెప్పాలి.

స్వాతంత్రోధ్యమంలో ఎందరో లాఠీలను రుచి చూశారు. బూట్ల కాళ్ళతో తన్నినా, తుపాకి మడమలతో బాదినా, జైలులోకి తోసినా ఎవ్వరు వెనుకంజ వేయలేదు. లాలాలజపతిరాయ్‌ని జైలులో నిర్భంధించినప్పుడు ఆంధ్రదేశంలో నిరసనలు పెల్లుబికాయి అప్పుడు చిలక మర్తి స్పందించి

**"చెరసాలల్ పృధు చంద్రశాలలెయగున్, చేదోయి గీలించున**
**య్యెర దండల్ విరి దండలయ్యేడున్, హేయంబైన చోడంబలే.**
**పరమాన్నంబగు, మోటు కంబళులు దాల్పన్ లట్టు సెల్లాలగున్"**
**స్థిరుడై యే నరుడాత్మ దేశమును భక్తింగొల్చు నవ్వానికిన్"**

అని సూటిగా ఆంగ్లప్రభుత్వాన్ని విమర్శించిన మొదటి జాతీయ కవి చిలకమర్తివారే అన్న సి.నారాయణరెడ్డిగారి మాటలు అక్షర సత్యాలు.

గాంధీజీపై కావ్యాలు, శతకాలు, దండకాలు, గేయాలు, హరికథలు వెలువడి ప్రజలను దేశభక్తులుగా, ఉద్యమశీలురుగా చేసాయి.

**'కొల్లాయి గట్టితే నేమి? మా గాంధి**
**కోమటై పుట్టితేనేమి?**
**వెన్న పూస మనసు కన్నతల్లీ ప్రేమ**
**పండంటి మోముపై బ్రహ్మతేజస్సు'**

అన్న బసవరాజు అప్పారావుగారి గేయం ఆనాడు సంచలనం కలిగించింది. గాంధీజీపైనే కాకుండా మిగిలిన నాయకులపై కూడా కవిత్వం వెలువడింది. కొంత స్మృతి కవిత్వం, మరి కొంత స్తుతి కవిత్వం.

**"దేశ బంధువనుచు దేశదేశంబున**
**పేరు గాంచినట్టి భారతీయ**
**పుజ్య చరిత విన్న పుణ్యంబుగావున**
**లజపతీంద్రు వినుడు ప్రజలొకింత"**

అంటూ చెరుకువాడ వెంకట్రామయ్య, గాదె జగన్నాథ స్వామిగార్లు లఘుకావ్యం రాశారు. మంత్రిప్రగడ భుజంగ

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

రావు "గోఖలే చరిత్రము" దాదాబాయి నౌరోజి చరిత్రము" 1917-1918లలో రాశారు. చెళ్ళపిళ్ళ వెంకటేశ్వర కవి "లోకమాన్యతిలక్" 1941లో రాసారు. నేతాజీపై లఘు కావ్యాలు, నాయకుల మరణానికి దు:ఖిస్తూ స్మృతి కావ్యాలు కవితలు(ఎలిజీలు)వెలువడ్డాయి.

**"ఏ దేశ మేగినా ఎందుకాలిడినా**
**ఏ పీఠమెకినా ఎవ్వరేమనినా**
**పొగడరా నీతల్లి భూమిభారతిని**
**నిలుపరా నీ జాతి నిండు గౌరవము" - రాయప్రోలు**

**"పచ్చి బాలింతరాలు మా భరతమాత**
**మాతలకు మాత సకల సంపత్సమేత" - జాషువా**

**"ఓసి జాతీయతా, నీ బలోజ్వలత్వ**
**మెంత, నీశక్తి సామర్ధ్యమెంత నీదు**
**శంఖరవమునగల యింద్రజాల మెంత!**
**అస్థి పంజరములు సైతమాడునౌర"**

దువ్వూరి రామిరెడ్డిగారు 1928లో వీర ప్రబోధం చేశారు. మన విద్యలు, కళలు ధార్మికత, వీరత్వం మళ్ళీ పునరుజ్జీవింపచెయ్యాలని సందేశమిస్తూ అనేకానేక కవితలు వెలువడ్డాయి.

**"హిందూ ముసల్మాను లేకమై యున్నాము.**
**సందేహమేల నిశ్చయము స్వరాజ్యము"**

అంటూ ఆత్మస్థైర్యాన్ని కలిగించారు.

జాతీయోద్యమంలో సహాయ నిరాకరణ, మద్యపాన నిషేదం, హరిజనోద్ధరణ, క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహం వంటి ఘట్టాలు స్వరాజ్య సోపానాలు. ఈ వీరోచిత సన్నివేశాలకు స్పందిస్తూ తెలుగు కవులు కవిత్వం వెలువరించి హితబోధ చేశారు. ప్రజలను కదనవీరులుగా చేశారు కవనరంగం, కదనరంగం ఒకటేనని రుజువుచేశారు. కత్తికన్న కలం మిన్నా అని చాటి చెప్పారు.

**వద్దురా మనకొద్దురా పరపాలనంబిక ॥ వద్దురా ॥**
**హద్దు పద్దు లేని పన్నులరుద్ది పీల్చుచుండెనురా ॥ వద్దురా ॥**
**మాన ప్రాణములకు మహమ్మారియై యున్నాడురా ॥ వద్దురా ॥**
**దీనయై మనదేశమాత దేవులాడుచు నుండెరా ॥ వద్దురా ॥**

అని గరికపాటి మల్లావధాని పిలుపినిచ్చారు.

**"అందారు పుట్టిరి హిందమ్మ తల్లికి**
**అందారు ఒక్కటై ఉండాలి సక్కంగ"**

అంటూ ఓ అజ్ఞాత కవి మాలవాండ్ర పాట 1909లో రాయడం విశేషం. మంగినపూడి వెంకట శర్మ 1915లో నిరుద్ధ భారతం అనే కావ్యంలో అస్పృశ్యత నివారణను బోధించారు.

**"మమత దప్పిన యాతడు మాలగాక**
**మాట దప్పిన యాతడు మాలగాక**
**అనెమును పున్నెమెఱుగని యట్టి మాల**
**మాలయే దేవుమెడ పూలమాలగాక"....**
**॥వేంకట పార్వతీశ్వర కవులు॥**

అని పంచమాభి వందనం చేశారు.

జాషువా అపూర్వమైన కవితా శక్తిని ప్రదర్శిస్తూ "గబ్బిలం" కావ్యం సృష్టించాడు. హరిజనోద్ధరణ జాతీయోద్యమంలో ఒకశాఖగా ప్రజ్వరిల్లింది. గురజాడ, "మంచి అన్నది మాలయితే మాల నేనౌతా" మాదవపెద్ది బుచ్చి సుందరరామ శాస్త్రి "అంటరాని వారెవరు - నా వెంటరానివారు" మొదలైన కవులు అంటరానితనం అనే అమానవీయతను ఖండించారు.

మద్యపాన నిషేదం గూర్చి "పిశాచమా! నిశాచర! పెను భూతమా!వెడలుమ" అంటూ మద్యపాన నిషేదానికి వత్తాసు పలికారు గురజాడ రాఘవశర్మ, మంగినపూడి పురుషోత్తమ శర్మ.

**"కల్లు త్రాగబోకురా! నీ యిల్లు వళ్ళు కూడ**
**గుల్లలౌతాయిరా**
**కల్లు సారాలమ్మి కొల్లాగొట్టి సొమ్ము**

**కల్లూరి సరకారు ఖైదులో పెడతారు"** అంటూ హిత బోధ చేశారు

**"ఉప్పు కొనండయ్యా! స్వరాజ్యపు ఉప్పు కొనండయ్యా ఉప్పు చట్టమును దిక్కరించితే తప్పక మనకు స్వరాజ్యము వచ్చు".**
**బానిసతనము బాపే మందిది-భారతీయుల భాగ్య ఫలంబిది".**

అంటరా మంగినపూడి పురుషోత్తమ శర్మ ప్రార్థించారు.

**"సిగ్గు లేదా నీకు శరము లేదా**
**అన్నమైన లేక బీదలల్లాడుతుంటేను**
**సీతాకోక చిలుకలాగ సీమగుడ్డ కట్టి తిరుగ**
**॥సిగ్గులేదా॥"**

అని బసవరాజు అప్పారావు ఖద్దరు ఉద్యమాన్ని ప్రచారం చేశారు. జాతీయోద్యమంలో జాతీయ పతాక, రట్నం జైలు వంటి వీటిపై ప్రత్యేకంగా కవితలు వెలువ రించి కవులు ఉత్సాహాన్ని చైతన్యాన్ని కలిగించారు. జాతి వర్ణకుల మతాలకు అతీతమైన లక్ష్యానికి ప్రతీకగా నిలచింది పతాక. బందర ఆంధ్ర జాతీయ కళాశాల ఉపాధ్యాయుడైన పింగళి వెంకయ్య 1921లో జాతీయ పతాకను రూపొందించారు. వీరులకు వెన్నెముకగా, దేశభక్తికి చిహ్నంగా జాతి సమగ్ర సమైక్యతకి ప్రతీకగా జెండా రెపరెపలాండి. మన జెండా ఎగురవేసినా, చేత పట్టుకొన్నా లాఠీ దెబ్బలు తప్పలు. బూట్ల కాళ్ళ తన్నులూ తప్పవు. అయినా స్వాతంత్ర్య సమరయోధులు జెండా పండుగలు, సభలు జరిపేవారు, తెల్ల దొరల దారుణా లకు బలైపోయారు. "ఝుండా ఊంఛా రహే హమారా" గీతం ఆనాడు యావద్దేశంలో మార్మ్రో గింది.

**"వడకు వడకు కదుర - వడకవే కదురా**
**వడకి మాదారిద్ర్యమెడపవే కదరా**
**మానంబు కాపాడి మన్నించు కదురా**
**మా భోగభాగ్యాలు మరలవే కదురా."**

అని నెల్లూరి వెంకటరామానాయుడు రాట్నంపై ఎక్కువ గేయాలు రాశారు. పంగనామాముల రామ చంద్ర రావు, కాటూరి వెంకటేశ్వర్రావు, వానమమలై వరదా చార్యులు రాట్నంపై ఎందరో కవితలు రాశారు. జాషువా అన్నట్టు "గాంధీజీ పుట్టుభోగి చేతికి రాట్నం ఇచ్చి నూలు వడికించాడు".

స్వాతంత్ర్య సమరంలో ఎందరో జైలుకు వెళ్ళి పడరాని పాట్లు పడ్డారు. వికలాంగులయ్యారు. చితికిన జీవితాలతో క్రుంగిపోయారు. అయినా జైలుకు వెరవలేదు. జైలుకు వెళ్ళడం మహద్భాగ్యంగా భావించి మాతృభూమి సేవలో పునీతులయ్యారు. ఈ జైలు కూడా కవులకు గొప్ప వస్తు వైంది. జైలు బాధలను వర్ణిస్తూ తెల్ల దొరపై ద్వజమెత్తడం, జైలు స్వర్గమని భావించడం ఈ కవితల్లో కనబడుతుంది. జైలు కవిత్వం అనగానే చిలకమర్తి వారి

**"చెరసాలల్ పృథుచంద్రశాలలెయగున్ చేదోయి కీలించున"**

అనే పద్యమే గుర్తుకు వస్తుంది. దాశరధి కృష్ణమా చార్యులు

**"నీళ్ళలో నిప్పు మాదిరి నిప్పులోన**
**నీళ్ళ మాదిరి కృష్ణాల నీడలందు**
**సుఖము నివసించునంత ఉస్సురను వేడి**
**ఊర్పులోన పరిమళాలున్నవంట"** అని వినూత్న భావ గాంభీర్యాన్ని ప్రదర్శించాడు.

పంజాబ్‌లో జలియన్ వాలాబాగ్‌లో రౌలత్ చట్టాన్ని ప్రతిఘటిస్తూ 13-4-1920న జరిగిన సమావేశంలో కిక్కిరిసిన జనంతో మహోద్వేగంగా సాగిన ఆ సభలో డయ్యరు సేనాని పాశవికంగా కాల్పులతో మారణహోమం సాగించాడు. స్త్రీలను అవమానపరిచాడు. కొండపల్లి జగన్నాధదాసు "హిందూ మాతనురా డయ్యరు" అంటూ హుంకరించాడు. గురజాడ రాఘవశర్మ "పాంచాలి" అనే ఖండికను రాశారు.

క్రిప్సు రాయభారం విఫలమైన తరువాత శాసనోల్లం ఘన ఉద్యమం మొదలైంది. 1942 ఆగష్టులో క్విట్ ఇండియా - 'మాదేశం నుండి తొలగిపొండి' అనే నినా దంతో దేశమంతటా మార్మ్రోగింది. గాంధీజీతో సహ

పలువురు నాయకులను బ్రిటీష్ ప్రభుత్వం జైలులో పెట్టింది క్విట్ ఇండియా ఉద్యమానికి స్పందించి మన కవులు ఇలా గళమెత్తి స్వాతంత్ర్య శంఖం పూరించారు.

**"పరదేశీయులు తొలగండి. !**
**ఈ భారతదేశం-మాదేశం.**
**వినండి వినండి ! విశ్వప్రజలు**
**వీర భారత యువకుల్లారా"**
**(వానమామలై)**

ఇంకా సాంబశివరావు, కరుణశ్రీ మొదలగువారు కవిత్వీకరించారు.

తెలుగులో జాతీయోద్యమ కవిత్వం అనగానే గరిమెళ్ళ సత్యయారాయణగారిని గుర్తుచేసుకోవాలి కళింగాంధ్ర శ్రీకాకుళం మండలంలో-నరసన్న పేట తాలుకా గోనెపాడు గ్రామం శివారు, ప్రియాగ్రహారంలో జన్మించిన జాతీయ గేయకవి సార్వభౌములు గరిమెళ్ళ తన యావత్ జీవితాన్ని దేశానికి దారపోసిన వీరుడు. తమిళ జాతీయకవి సుబ్రహ్మణ్య భారతితో సమానుడైన గరిమెళ్ళ రచించిన ఈ గేయం జనాన్ని ఉద్రేకపరచింది. తెల్ల దొరల గుండెల్లో గుబులు పుట్టించిన ఈ గేయం వీర రస ప్రధానమైనది.

**మాకొద్దీ తెల్లదొర తనము దేవ ॥ 2 ॥**
**మా ప్రాణాలపై పొంచిమానాలు హరియించె**
**॥ మాకొద్దీ ॥**

**పన్నెండు దేశాలు-పండుచున్నగాని**
**పట్టెడన్నమె లోపమండి.**
**ఉప్పు ముట్ట కుంటె దోషమండి.**
**నోట మట్టి గొట్టి పోతాడండి. ॥ మాకొద్దీ ॥**
**నూట నలుబది నాలుగు-నోటికి తగిలించి మాట లాడవద్దంటాడు.**
**మమ్ము పాట పాడ వద్దంటాడు.**
**తనను దాట్టి వెళ్ళ వద్దంటాడు.**
**అయ్యో చేటు తెచ్చుకొమ్ము చెడిపోవమంటాడు.**
**॥ మాకొద్దీ ॥**

అంటూ సాగే సుమారు 120 పంక్తుల గేయంలో తెల్ల దొరల అకృత్యాలు, భారతీయుల కడగండ్లు విశదంగా కళ్ళకు కట్టారు. గాంధీ చెప్పిన త్రోవ నడువరా....అంటూ గరిమెళ్ళ సందేశమిచ్చారు. గరిమెళ్ళ వారి గేయాలలో "కల్లు" గేయం బహుళ ప్రచారం పొందింది.

**"కల్లు త్రాగి నీయిల్లు నెల్ల గుల్ల చేయకు**
**నీవళ్ళు రోగాలకెల్ల-వడ్డీకీయకు**
**పిల్ల జెల్లలను తెచ్చి-వీధి పెట్టకు ముసలి**
**తల్లిదండ్రులను బట్టి తన్ని కొట్టుకు".......**

భారత జాతీయోద్యమంతో బాటు ఆంధ్రాలో ఒక ఉప జాతీయ భావం వృద్ధికాజొచ్చింది. భాషా ప్రాతిపదికపై ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి ఆంధ్రులు సాగించిన ఉద్యమమే ఆంధ్ర జాతీయోద్యమం అని మద్దూరి సుబ్బారెడ్డిగారు వివరించారు.

**"నాదుజాతి నాదేశము నాదుభాష**
**అను అహంకార దర్శనమంధ్రు మాంధ్ర"**

అని రాయప్రోలు ప్రబోధించారు. విశ్వనాధ, జాషువా, తుమ్మల, మధునాపంతుల, కొడాలి సుబ్బారావు, శ్రీనివాస సోదరులు మొదలైనవారు ఆంధ్రపౌరషాన్ని రెచ్చగొట్టారు.

నిజాం నిరంకుస పాలనలో తెలుగు భాషా సంస్కృతులకు విఘాతం ఏర్పడింది. పాలనలో ఘోర కృత్యాలతోపాటు తెలుగు కాకుండా ఉర్దూ నేర్చుకోమని బలవంతం చేశారు. నేను తెలుగువాడ్ని, నాది తెలుగుభాష అని చెప్పుకోలేని దుస్థితి ఏర్పడింది. ఇది తెలంగాణా ఆంధ్రోద్యమానికి దారితీసింది. కాళోజీ, ధాశరధి, యాదగిరి, రెంటాల, సోమ సుందరం, కుందుర్తి, ఆరుద్ర మొ॥వారు నిజావ్‌కు వ్యతిరేకంగా కవిత్వ భేరి మ్రోగించారు.

**"ఓ నిజాము పిశాచమా ! కానరాడు**
**నిను బోలిన రాజు మాకెన్నడేని**
**తీగలను తెంపి అగ్నిలో దింపినావు.**
**నా తెలంగాణా కోటి రత్నాల వీణ"**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

అన్న ధాశరధి పద్యం

**నైజాము సర్కరోడా**
**నాజీల మించినోడా**
**యమ బాధ పెడ్తివి కొడకో**
**---------------**
**"గోల కొండ ఖిల్లి కింద**
**గోరి కడ్తం కొడకో"** అన్న బండి యాదగిరి పాట ఉద్యమాన్ని ఉపొంగజేశాయి.

అభ్యుదయ కవులు సమాజం కోసం సాహిత్యం సృష్టించాలని పిలుపునిచ్చారు. భారతదేశంలోనే కాదు ఎక్కడ పీడన ఉన్నా అంతం కావాలని ప్రకటించారు. శ్రీశ్రీ మరో ప్రపంచం సామ్యవాద ప్రబోధానికి నాంది పలికింది. ధాశరధి "అగ్నిధార" "రుద్రవీణ", సోమసుందర్ "వజ్రాయుదం" వంటి వాటిలో జాతీయోద్యమతత్వం కనబడుతుంది.

జాతీయోద్యమ ప్రభావంతో తెలుగులో ఉత్తమ కావ్యాలు వెలువడ్డాయి. చాలామంది కవులు కవిత్వాలు రాశారు. జాతీయోద్యమ కవులందరూ నవ్యసాహిత్య వైతాళికులే. భారత స్వాతంత్ర్య పోరాటంలో కవులు సృష్టించిన సాహిత్యం జాతి మనుగడకు మోక్షసాధనాలు.

**పరిశీలనా గ్రంధాలు :**

1. తెలుగులో కవిత్వోద్యమాలు. తెలుగు అకాడమి
2. సంప్రదాయములు - ప్రయోగములు. డా॥సి. నారాయణ రెడ్డి

❋ ❋ ❋

# భాషా బోధన – పదజాలము – శిక్షణా వ్యూహాలు

## (Language Teaching and Vocabulary Learning Strategies)

డా॥ జె. అనూరాధ
తెలుగు ఉపన్యాసకులు,
వి.ఆర్.యస్ & వై.ఆర్. యన్.కాలేజ, చీరాల.

సకల జీవరాశిలోను మానవుడొక్కడే తన భావాలను వాక్ రూపంలో వ్యక్తం చేయగలడు. మానవుడు తన మనస్సులోని అభిప్రాయాలను, ఆలోచనలను బహిర్గతం చేయడానికి ముఖ అవయవంతో చేసే అర్ధవంతమైన ధ్వనుల సముదాయము **'భాష'**.

**'భాష్'** అనే సంస్కృత ధాతువు నుంచి వచ్చిన భాష అను పదానికి మాట్లాడబడేది అని అర్థం. **'భాష్యతే ఇతి భాషా'** - భాషించబడేది భాష.

అలవోకగా ఉత్పన్నమయ్యే కంఠధ్వనుల సాధనాలతో కేవలం మానవ సంబంధమై సహజేతర పద్ధతి ద్వారా మానవోద్రేకాల్ని ఆలోచనలను, వాంఛలను తెలియజేసేదే భాష. -- 'సఫేర్'

మానవుడు మొదట సంభాషణను అలవర్చుకొని ఆ తరువాత తన అనుభవాలను ముందు తరాల వారికి అందించడం కోసం లిపిని కనిపెట్టి భాషకు నిశ్చిత స్థితిని కల్పించాడు. ఏదిఏమైనా భావ వ్యక్తీకరణమే భాష ఆశయం. మానవులందరికి ఉమ్మడి సొత్తు భాష.

ప్రపంచంలో మొదటి భాష ఏది? ఎక్కడ ఎప్పుడు పుట్టింది? అసలు భాషోత్పత్తి ఎలా జరిగింది? అనే ప్రశ్నలకు ఇప్పటికి జవాబులు లేవు. ఈ విషయంలో భాషా శాస్త్రజ్ఞులలో భిన్నాభిప్రాయాలు చోటు చేసు కున్నాయి. ఒక్కొక్క భాషావేత్త తన సిద్ధాంతానికి అను గుణంగా తన వాదాన్ని వినిపించాడు. భాషావేత్తలు తమ వాదాలకు వింత, వింత పేర్లు పెట్టారు. ఇంచుమించు ఈ వాదాలన్నీ సంప్రదాయం మీద, విశ్వాసం మీద, ఊహల మీద, ఆధారపడి పుట్టాయి. అయితే విమర్శ నాత్మక దృష్టితో, హేతువాద దృక్పథముతో, నిశితంగా, లోతుగా పరిశీలిస్తే 'స్వతస్సిద్ధవాదం' భాషావిర్భావాన్ని బాగా నిరూపించినదని చెప్పవచ్చు.

ప్రస్తుతం ప్రపంచంలో దాదాపుగా 5000 భాషలు భారతదేశంలో 1652 బాషలు వ్యవహారంలో ఉన్నాయి. ప్రారంభంలో ప్రపంచంలో అంతట ఒకే భాష ఉన్నదని లనేక మార్పులకులోనై క్రమక్రమంగా పలు భాషలు అయ్యాయని భాషావేత్తలు అభిప్రాయపడ్డారు.

### ప్రపంచ భాషలు - వర్గీకరణ :

ప్రపంచంలో వ్యవహారంలో ఉన్న భాషలు అన్నింటిని భాషా శాస్త్రజ్ఞులు స్థూలంగా 4 రకాలుగా వర్గీకరించారు. అవి

1) వంశానుగుణ వర్గీకరణ లేక జాతి ఆశ్రిత వర్గీకరణం
2) పదాంశ వర్గీకరణం లేక నిర్మాణాశ్రిత వర్గీకరణం
3) భౌగోళిక వర్గీకరణం
4) ధ్వన్యాత్మక వర్గీకరణం

మరల భాష మాతృభాషగా, పర భాష/విదేశీ భాషగా విభజించడమైనది.

### మాతృభాష :

శిశువునకు మొదటి గురువు తల్లి, తల్లి ఒడి నుంచి అప్రయత్నంగా ఏ కష్టమూ లేకుండా నేర్చుకోబడేది మాతృభాష. విద్యావేత్తలు మాతృభాష ద్వారా విద్యా బోధన మంచిదని పేర్కొన్నారు. దీని వలన వైయక్తిక, సామాజిక విలువలు పెంపొందుతాయి.

### పర భాష - విదేశీ భాష :

గట్టి ప్రయత్నం చేత నేర్చుకొనే భాషను పర భాష/ విదేశీ భాష అందురు.

### త్రిభాషా సూత్రం - ఆచరణ :

ప్రపంచంలో అగ్రదేశాలైన అమెరికా, రష్యా, చైనా

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

వంటి దేశాలు తమ తమ మాతృభాషలలోనే సాధారణ స్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు భాషా బోధన సాగిస్తున్నారు. కాని భారత దేశంలో అనేక రాష్ట్రాలలో అనేక భాషలుండటం వలన భాషా బోధన క్లిష్టంగా మారి నది. 1 నుండి 10 వరకు పాఠశాల విద్యలో విద్యా ర్థులు 3 భాషలు నేర్చుకోవాలని 1956 కేంద్ర విద్యా విషయక సలహా సంఘం త్రిభాషా సూత్రాన్ని రూపొందించినది. దాని ప్రకారం

1) మాతృభాష / ప్రాంతీయ భాష
2) జాతీయ భాష హిందీ
3) అంతర్జాతీయ భాష ఆంగ్లములను నేర్చుకోవాలి

కళాశాల స్థాయిలో ఆంగ్లము ప్రథమ భాషగా, రెండవ భాషగా మాతృభాష లేక జాతీయ భాషను నేర్చు కుంటున్నారు. భాషా బోధనోపాధ్యాయుడు, ముందుగా విద్యార్థి మానసిక సామాజిక, ఆర్థిక భాషా స్థితిగతులను పరిశీలించి చక్కగా కొన్ని లక్ష్యాలను, వ్యూహాలను ఏర్ప రచుకొని తరగతి గదిలోనికి ప్రవేశించి వారిలో భాషా పటుత్వమును పెంపొందించాలి. అందుకు ముఖ్యముగా భాషా నైపుణ్యాలైన శ్రవణం, భాషించడం, పఠించడం, లిఖించడం అనే అంశాలను విద్యామనోవిజ్ఞాన శాస్త్ర వేత్తలు చెప్పిన ప్రకారం ఉత్తమ బోధనాపద్ధతులు ఉప యోగించి వారిని భాషా నైపుణ్యము కలవారిగా తయారు చేయాలి.

భాషా నైపుణ్యాల అభివృద్ధి తరువాత భాషలోని పదజాలంలో విద్యార్థిని తీర్చి దిద్దవలసి ఉంటుంది. ప్రతి భాషలో ఉండే భాగాలైన నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, సంధులు, సమాసాలు, నానార్థాలు, పర్యాయ పదాలు, వ్యతిరేకపదాలు, అలంకారాలు చందస్సు వంటి వాటిని విద్యార్థుల స్థాయికి తగినట్లుగా దృశ్య, శ్రవణ పరికరాల సాయంతో ఆధునిక బోధనా పద్ధతుల ఆధా రంగా బోధించవలెను.

పదజాలం ఒక విషయము అర్థం చేసుకునే అవి భాజ్యంగా పదజాలం నేర్చుకోవటం కారణంగా ప్రాము ఖ్యత ఇవ్వబడింది చెప్పకపోయినా, పాఠ్యాంశాల మార్పులు మరియు రెండవ భాష నేర్చుకోవడం పరిస్థి తులు అవసరమైన ఉత్సాహం అందిస్తాయి. అందు బాటులో పద్ధతులు మరియు వ్యూహాలు నుండి దూరంగా ఒకటి అభ్యాసన వ్యక్తి గత ప్రవృత్తి కలిగి ఉండాలి దాని వలన అభ్యసనములో అనుభవం పెరుగును.

## భాషా బోధనలో ముఖ్యమైన పద్ధతులు :

**ప్రత్యక్ష పద్ధతి :** దైనందిన అవసరాలకు అవసరమైన పదజాలం వ్యాయామం రూపలంలో ఇస్తారు. భాష యొక్క సహజ సముపార్జన మరియు ప్రగతి శీల వేగంతో అభ్యాసకులు పదజాలాభివృద్ధిని చేసుకుంటారు. ఇది వాచక చర్యకు మిగుల తోడ్పడుతుంది. ఇది ఉత్తమ పద్ధతి.

**సన్నివేశ పద్ధతి :** ఏదైనా సన్నివేశాన్ని కల్పించి విద్యా ర్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చు ఇది విద్యార్థుల పదజాలాభివృద్ధికి, భయము తొలగించడానికి ఉప యోగించే మంచి పద్దతి.

**సంభాషణ పద్ధతి :** కొన్ని పాత్రలను విద్యార్థులకు ఇచ్చి వారి చేత ఆ పాత్రల సంభాషణలను చెప్పించాలి. దీన వలన విద్యార్థుల భయము తొలగును. దీని ద్వారా పదజాలాభివృద్ధి జరుగును. ఇది మేలైన పద్దతి.

**చట్రాల పద్ధతి :** చట్రాలు అంటే మాదిరి వాక్యాలు. విద్యార్థుల స్థాయిని బట్టి కొన్ని మాదిరి వాక్యాలను ఎన్ను కొని, అటువంటి వాక్యాలనే విద్యార్థుల చేత అభ్యాసం చేయించడం ద్వారా భాషను నేర్పించడం. ఇది పద జాలాభివృద్ధిలో ఆచరణలో అత్యంత శ్రేష్ఠమైనది.

**సహజ పద్ధతి :** ఈ విధానం ప్రధానంగా ఆమోద యోగ్యమైన మౌఖిక ప్రసారక సామర్థ్యాన్ని సాధించడానికి అభ్యాసకుడు సన్నద్ధం లక్ష్యంతో ఇది చేతన లెర్నింగ్ ప్రోత్సహిస్తుంది. ఈ విధానం తప్పుపట్టలేని ఉత్పత్తి కాకుండా సమగ్రంగా మరియు తెలివైన ఉత్పత్తి ఉద్ఘాటిం చారు. అందువలన చదివిన కొత్త పదజాలం రాబట్టడానికి దృష్టి పొందుతాయి.

ఇది భాషను అభ్యసించటానికి మరియు పదావళి విశ్లేషించు వివిధ పద్ధతులు కలిగి, పదజాలం తెలుసు కోవడానికి వ్యూహాలు పాటించేలా చేస్తుంది.

పదజాలం భాష అనుభవాలను నేర్చుకొనే సందర్భం లోనే మాత్రమే జరుగుతుంది. ప్రతి వ్యక్తీకరణ ఒక అవ్యక్త ఆలోచన అవసరంగా ఉండును. "విద్యార్థులు పాఠాలు వారు స్వతంత్రంగా చదివి ద్వారా కొత్త పదజాలం పొందు తారు".

**పునరావృత్తి** : పదజాలం ఒకటి అంతర్గతీకరించే చేయడానికి పునరావృతం లేదా ఇప్పటికే స్వాలంబన పదాలు పునరుద్ధరించాలని ఉంది. పెరుగుతున్న కలుసు కున్న పదాలతో అభ్యాసకుడు లాభాలు పరిచయాన్ని తో మరియు పదాలు అతని/ఆమె పదజాలం క్రియాశీల భాగంగా చేస్తుంది.

**వైఖరి** : భాషా అనుభవాలను అనుసరించి వైఖరులు మారుతుంటాయి. పదజాలం నైపుణ్యం కోరుకునే ప్రతి వ్యక్తి ఉనికిని చాటుకునేందుకు అవకాశం వెతకాలి. అందువలన, అంగీకరించడం మరియు ఒక సమర్థవంత మైన వ్యక్తీకరణ కోసం పదాల పెద్ద సంఖ్యలో కలిగి ఉం టారు.

ఇవే కాక విద్యార్థి భాషా నైపుణ్యాలను పదజాలాభివృద్ధి కొరకు శ్రవ్య పరికరాలైన రేడియో, టేపురికార్డర్ వంటివి, దృశ్య పరికరాలైన టి.వి., ప్రొజెక్టర్ కంప్యూటర్ వంటివి, ఇంకా భాషా ప్రయోగశాలలో మిక్కిలి తోడ్పడతాయి. వీటి నిర్వహణలో ఉపాధ్యాయులు విద్యార్థికి తోడ్పా టును అందించవలెను. దీని ద్వారా విద్యార్థి తాను నేర్చు కోదలచుకున్న భాషలో త్వరితంగా పదజాలమును అభి వృద్ధి పరచుకోగలుగుతాడు.

## ఉపయుక్త గ్రంథములు :


1) విద్యా మనోవిజ్ఞాన శాస్త్రము - తెలుగు అకాడమీ
2) త్రిభాషా సూత్రము - ఆచరణ ..... కొఠారీ కమీషన్
3) తెలుగు వాక్యము ... చేకూరి రామారావు
4) తెలుగు భాషా చరిత్ర .. వెలమల సిమ్మన్న
5) Language Teaching .. NCERT Publication .. 1956
6) Linguistics Survey of India .. Grearson .. 1914


❀ ❀ ❀

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# తెలుగు సాహిత్యం – ఆధునిక ధోరణులు

- జొన్నలగడ్డ శ్యామలాదేవి
తెలుగు శాఖాదిపతి
వి.ఆర్.యస్.అండ్.వై. ఆర్.యన్. కళాశాల, చీరాల.

'హితేన సహితం సాహిత్యం' మంచిని చెప్పేది, బోధించేది సాహిత్యం. విశ్వశ్రేయం కావ్యం అన్నారు పెద్దలు. సమాజ హితాన్ని కోరే సాహిత్యం నాటి నుండి నేటి వరకు వివిధ ప్రక్రియలుగా క్రీ.శ. 11వ శతాబ్దినాటి నన్నయ మహాభారతం మొదలుకొని తెలుగు సాహిత్యంలో 'ఇతిహాసాలు', 'ప్రబంధాలు', 'శతకాలు', 'జానపద సాహిత్యం', కథలు, కవిత్యాలు, నవలలు, వ్యాసాలు, ఎందరెందరో కవుల గళాల నుండి కలాల ద్వారా జాలువారి పండితులను పామరులను ఆనందపరుస్తూ సమాజ శ్రేయస్సు కాంక్షిస్తూ, మానవాభివృద్ధిని ఆకాంక్షిస్తూ శర వేగంగా దూసుకుపోతుంది.

నేడు ప్రపంచం అంతటా తెలుగుభాష అంతర్జాలంలో దూర తీరాలను కాలావధులను అధిగమించి సమాచార ప్రసారంలో ఉన్న పరిమితులను దాటి తెలుగుసాహిత్యం అందరికి అన్ని వేళలా, అన్నిచోట్ల ఎప్పుడైనా ఎక్కడైనా ఎవరికైనా అందుబాటులో ఉంది. ఆధునిక సమాజపు కొత్త పోకడలకు ప్రత్యేకంగా యువతకు ఓ విలక్షణమైన మాధ్యమం ఈ అంతర్జాలం.

తెలుగు సాహిత్యం మౌఖిక స్థాయి నుండి లిఖిత పత్రికలు, అచ్చు పత్రికల స్థాయి నుండి ఎల్లలు దాటి అంతర్జాలంలో విహరిస్తూ వుంది. సాహిత్యం ప్రక్రియా పరంగాను, వస్తు పరంగాను, కాలానుగుణంగా విస్తృతమవుతూవుంది. అభివృద్ధి చెందుచున్న సాంకేతిక పరిజ్ఞానం కూడా సాహిత్యానికి తన తోడ్పాటును అందిస్తూనే ఉంది. ఆదిమకాలంలో రాతిగోడల మీద, చర్మపు చుట్టల మీద, తాలపత్రాల మీద వ్రాయబడిన చరిత్ర, సంస్కృతి, సాహిత్యం కాగితంపై అచ్చు అక్షరాలలో ఒదిగిపోయింది. సాహిత్యరంగంలో కంప్యూటర్లు పెను విప్లవాన్నే తీసుకొచ్చాయని చెప్పక తప్పదు. తెలుగు ఫాంట్ల ఆవిర్భావంతో అచ్చు పుస్తకాల రూపం, అందమైన పోకడలు పోయింది. ఆ తర్వాత దశలో ఇంటర్నెట్ బాగా వ్యాప్తి చెంది బ్లాగులు యూనికోడ్ ఆవిర్భావంతో తెలుగుసాహిత్యం వెబ్‌లో తన స్థానాన్ని నిలుపుకునే దిశలో ప్రయాణిస్తుంది.

నేటి యువత కంప్యూటర్ల ముందు చేసే ఉద్యోగాలనే చేయటం వల్ల వారికి పుస్తకాలు చదివే అవకాశం తగ్గింది. దానికి బదులుగా అంతర్జాలంలోని తెలుగు నేటి యువతను బాగా ఆకర్షిస్తూవుంది. విదేశాలలో వుంటున్న తెలుగువారు కూడా మాతృభాషలో సాహిత్యాన్ని చదవడం, క్రొత్త పుస్తకాల గురించి, కవుల గురించి తెలుసుకోవడం, ఈ అంతర్జాలం వలననే సాధ్యమైనది. అంతర్జాలంలో సాహిత్యం ప్రచురించబడటం వల్ల ఆ సమాచారాన్ని వర్డ్ ఫైల్స్‌లోను, పి.డి.ఎఫ్.లోను బధ్రం చేయడం, ఇతరులకు పంపటం ఎక్కువగా జరుగుతూ వుండటం వల్ల "ఇ-బుక్"లకు ఆదరణ పెరిగింది. అంతర్జాలం తన సాహిత్య పరిధిని పెంచుకుంటూ విస్తృతం అవుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సాహిత్యానికి ఒక గుర్తింపును ఒక స్థాయిని తీసుకొచ్చిందనటంలో సందేహం లేదు.

ఇంటర్నెట్ (అంతర్జాలం)లోని వికీ పీడియా, డిక్షనరీ అనేవి తెలుగు భాసాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. వికీ పీడియా అనేది ఎన్‌సైక్లోపీడియా వంటిది అంటే సమగ్ర విజ్ఞాన సర్వస్వం తెలుగుకు సంబంధించిన సమస్త వివరాలు విషయాలు వికీపీడియాసైట్లో చూడవచ్చు. ప్రవాసాంధ్రులు కొందరు తెలుగు భాషపై అభిమానంతో సాహితి వెబ్ సైట్లను నిర్వహిస్తున్నారు. తెలుగు సాహితి ప్రియుల కోసం అంతర్జాలం ద్వారా వెలువడుతున్న పత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలు, పక్ష పత్రికలు, దిన పత్రికలు.

**1 విహంగ :**

విహంగ మహిళాసాహిత్య పత్రిక అంతర్జాలంలో మహి

ళల కోసం ఏర్పాటు చేయబడిన తొలి తెలుగు మహిళావెబ్ పత్రిక జనవరి 2011న ఈ పత్రికను మనోజ్ఞ సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో స్త్రీల మనోభావాలకు వేదికగా విహంగ తెలుగు మహిళా వెబ్ మాస పత్రికను ప్రారంభిం చారు. ఈ పత్రికకు పుట్ల హేమలతగారు సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ పత్రికలో, కవితలు, కథలు, గేయాలు, వ్యాసం, జోక్స్, కార్టూన్‌లు, ఫజిల్స్, జి.కె. వంటి అంశాలు ప్రచురిస్తారు.

**ఈ మాట మాసపత్రిక** : ఈ పత్రిక మొదటి సంచిక 1998న విడుదలైనది. ఈ పత్రికలో పద్యసాహిత్యం కవితలు, కథలు, వ్యాసాలు మొదలగు శీర్షికల్లో సాహిత్యాన్ని ప్రచురిస్తుంది.

**కౌముది ఇంటర్నెట్ మాసపత్రిక** : ఈ పత్రిక జనవరి 2007 నుండి వెలువడుతున్న వెబ్ పత్రిక. ఇది అమెరికాలోని కాలిఫోర్నియా నుండి వెలువడుతున్నది. ఈ పత్రికలో కథలు, విమర్శనా వ్యాసాలు, కవితలు వంటి అంశాలు కన్పిస్తాయి. దీని సంపాదకులుగా కిరణ్ ప్రభ వ్యవహరిస్తున్నారు.

జాబిల్లి, ఇన్‌లో కథలు, వ్యాసాలు బాలశిక్షణ, పాటలు ఆటలు, జాబిల్లి రచయిత వంటి శీర్షికలు కనిపిస్తాయి. ఇంకా తెలుగు వెలుగు మాసపత్రికలు కూడ మనం చూడవచ్చు. దినపత్రికలు - ఆంధ్రజ్యోతి, ఈనాడు, సాక్షి, మొదలుగు పత్రికలలోని సాహిత్యాన్ని అంతర్జాలం ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా, చూసి విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చు. అంతర్జాలంలో ఉన్న తెలుగు పత్రికలన్నింటిని సాహితీ పత్రికలు, హాస్య పత్రికలు, స్త్రీవాద పత్రికలు, బాలల పత్రికలు, విజ్ఞాన పత్రికలు, ఆధ్యాత్మిక పత్రికలు వివిధ భాషల్లో వెబ్ తెలుగు సాహిత్యం, అను వర్గాలుగా విభజించడం జరిగినది. అంతర్జాలం ఒక మహా సముద్రం వంటింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఏదో ఒక సమయంలో అంతర్జాలం ద్వారా సాహిత్యాన్ని చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఈ అంతర్జాలం ఎంతో ఉపయోగపడుతుంది.

తెలుగు సాహిత్యాంశాలు నిఘంటువుల దగ్గర నుండి ముఖ్యమైన ప్రాచీన గ్రంథాలన్నింటిని అంతర్జాలంలో భద్రపర్చడం జరిగింది. తెలుగు సాహిత్యాంశాలు బ్లాగుల్లో వికీపీడియాలో, జాల పత్రికల్లోను చూసి ఆనందించడంతో పాటు అంతర్జాలంలో మనము తెలుగు ఉపయోగించడంతోపాటు తెలుగు భాషా ఉనికిని కాపాడిన వారమవుతాము అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

**కంప్యూటర్ తెలుగు** : అభివృద్ధి చెందిన ఆధునిక కాలంలో బహుళ ప్రాచుర్యం పొందినవి కంప్యూటర్లు. ఇంటర్నెట్ అంతర్జాలం. కంప్యూటర్ యుగం ఆరంభమైన తరువాత కంప్యూటర్ వాడకం దారులు కంప్యూటర్ స్క్రీన్ మీద కేవలం ఆంగ్ల పదాలనే చూడటానికి రాయటానికి అలవాటు పడ్డారు. సాంకేతిక నైపుణ్యం పెరుగుతున్న కొద్ది తమతమ మాతృ భాషల్ని కంప్యూటర్ తెర మీద చూసుకోవలన్న తపన మొదలైనది. తెలుగు కంప్యూటర్‌లో ప్రవేశించటమే కాదు, అంతర్జాలాన్ని సహితం ఉప్పెనలా ఆవరించింది.

**ఇంటర్నెట్** : కొన్ని కంప్యూటర్లని ఒక దానితో మరియొక దాన్ని కలపటాన్ని నెట్‌వర్క్ అంటారు. ప్రపంచ వ్యాప్తంగా వున్న నెట్‌వర్క్స్‌లను అనుసందానించి తద్వారా సమాచారాన్ని పంపి తిరిగిపొందే వ్యవస్థనే ఇంటర్‌నెట్ అంటారు. దీనినే తెలుగులో అంతర్జాలం అంటున్నాము.

**ఇంటర్నెట్ చరిత్ర** : అంతర్జాలాన్ని (ఇంటర్నెట్) మొట్టమొదటిగా ఉపయోగించింది. అమెరికా సైన్యం 1960 ప్రాంతంలో అమెరికా రష్యాలమధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో సమాచారాన్ని రహస్యంగా అతి వేగంగా పంపుకునే విషయంపై అమెరికా సైన్యం ఆలోచనల నుండి పుట్టిందే ఈ ఇంటర్నెట్ వ్యవస్థ డా॥ రేమెళ్ళ అవధానులు గారు తెలుగు అక్షరాలను కంప్యూటర్ తెర పైకి తేవటానికి గల నేపద్యాన్ని పరిశీలిస్తే 'ఇ.సి.ఐ.ఎల్.'లో ఉద్యోగం చేసేటప్పుడు తెలుగును కంప్యూటరీకరించాలన్న ఆలోచన రావడంతో 'ఇ.సి.ఐ.ఎల్'లోని కంప్యూటర్ విభాగంలోని బృందంతో కలిసి నిర్విరామమైన

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

పరిశ్రమ చేశారు. ఆరు నెలల కృషి అనంతరం తెలుగు భాషకి ప్రత్యేకమైన కోడ్‌ను రూపొందించి తెలుగు అక్షరాలను ధారాణాయంత్రం (కంప్యూటర్)లోనికి ప్రవేశపెట్టగలిగారు. ఒక మ్యాట్రిక్స్ ప్రింటర్‌ను తెలుగు అక్షరాలు ముద్రించే రీతిగా ఎలక్ట్రానిక్స్ పద్ధతిలో రూపొందించి ఈ కృషిలో మొదటిసారిగా విజయవంతకాగలిగారు. అలా మన దేశంలో కంప్యూటర్‌లో ప్రవేశించిన తొలి భారతీయ భాష తెలుగు. మన దేశంలో మొదటి కంప్యూటర్ తయారు చేసింది కూడా 'ఇ.సి.ఐ.ఎల్' కంపెనీయె. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువకులు కంప్యూటర్‌లోకి తెలుగు ప్రవేశపెట్టగలిగారనే వార్తను ది.03-08-1976న ఆంధ్రపత్రికతో పాటు దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన పత్రికలలో ప్రచురించారు. 1984 ప్రాంతంలో కంప్యూటర్లలోకి తెలుగు ఫాంటు వచ్చాయని రచయిత ప్రచురణ కర్త శ్రీ రమణజీవి గారు చెప్పారు. 1990 ప్రాంతంలో అనూపాంట్లు వచ్చాక కంప్యూటర్లలో ప్రింటింగ్ రంగంలో తెలుగు రూపమే మారిపోయింది. చాలా రకాల బాణీలలో అనూ అక్షరాలు తెలుగువారి మనసుల్ని దోచుకున్నాయి. కంప్యూటర్ నందు తీసుకోవలసిన విషయాలు భారతదేశంలో కంప్యూటర్లు భారతీయ భాషలకి ఉపయుక్తంగా ఉండాలి. తెలుగు భాషను పరిపుష్టం చేసి దృశ్య ప్రాతినిద్యానికి అంతర్జాలం మీద పట్టుకి కావలసిన సాంకేతిక అవసరాలను చేరుకోవడానికి ఇందులో భాగంగా తెలుగు కోడీకరణము, ప్రామాణీకరణము, నిరవధికంగా సాగాలి. సమస్త విషయాలను ఎలక్ట్రానిక్ మాధ్యమంతో అంతర్జాతీయ భాషలలో సమాంతరంగా సృష్టించాలి. ఖచ్చితంగా సమాచార సాంకేతిక సేవికలు (సర్వర్లు) తెలుగు భాషలో ఉన్నప్పుడు సమాచార లభ్యతవలన ప్రజలకు తమ భాషపట్ల అభిమానం పెరిగి అవసరాలకు తెలుగును వాడుకునే ప్రయత్నం చేస్తారు. పాఠశాలకు ప్రస్తుతం అందించిన కంప్యూటర్లలో తెలుగు ఉండేల చూసి విద్యార్థులకు కంప్యూటర్లలో తెలుగు నేర్పించాలి. ఆంగ్ల మాధ్యమంలో చదివే విద్యార్థులకు తప్పనిసరిగా 10వ తరగతి వరకు తెలుగును నేర్పిస్తే మన ప్రభుత్వ కృషి కొంత వరకైన ఫలిస్తుందని నా అభిప్రాయం.

గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు, కంప్యూటర్లలో తెలుగు వాడకం పై అవగాహన సదస్సులు నిర్వహించడం వంటివి చేయాలి. ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగ సమస్థలు జాల గూళ్ళన్ని తెలుగులో కూడ అందుబాటులోకి తేవాలి. సాంకేతిక విద్యను అందించే విశ్వవిద్యాలయాలు తమ విద్యార్థులు వారి విద్యా కాలంలో ప్రతి డిగ్రి, పి.జి. ప్రత్యేక తెలుగు తీసుకొనిన విద్యార్థులు కనీసం ఒక్క ప్రాజెక్టు చొప్పున చేసేల చర్యలు తీసుకోవాలి. తెలుగు సాహిత్యంలో కృషి చేసే వ్యక్తులకు, స్వచ్ఛంద, వ్యాపార సంస్థలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను ప్రకటించాలి. భారత ప్రభుత్వ మానవ వనరుల శాఖ మరియు యు.జి.సి. సమన్వయంతో పదో తరగతి నుండి ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులందరికి సబ్జెక్టు పరంగా అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు స్వయం అనే వెబ్ సైట్‌ను ప్రారంభించారు. దానిలో తెలుగు సాహిత్యానికి ప్రాముఖ్యతనివ్వాలని నా అభిప్రాయం.

అంతర్జాలంలో చదవడం వల్ల లాభాలు పిల్లలకు పెద్దలకు నచ్చిన సాహిత్యం చదవాలి అనుకునే సాహిత్యం ఉంటుంది. ఎక్కడైన వినడం వల్ల, స్కూల్లో, కళాశాలలో అధ్యాపకులు చెప్పడం వల్ల వాళ్ళకు ఆ సాహిత్యం చదవాలనిపిస్తుంది. కాని కొన్ని పుస్తకాలు దొరక్కపోవచ్చు. అలాంటి పుస్తకాలను మనం అంతర్జాలంలో పెడితే అందరూ చదవగలరు. అందుకే ప్రభుత్వం స్వచ్ఛంధ సమస్థలు సాహిత్య అకాడమీలు ఈ పనికోసం కావలసిన డబ్బును కేటాయించాలి అంతర్జాలంలోని పుస్తకాలు డౌన్లోడ్ చేసుకోనవసరం లేకుండా అంతర్జాలంలోనే చదివే అవకాశం వుండాలి. ఉండే విధంగా విద్యార్థులకు సౌకర్యం కల్పించాలి.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# దళిత సాహిత్య పూర్వ వేదిక

డా॥ టి. మాల కొండయ్య
హెచ్.ఓ.డి., రీడర్. ఇన్. తెలుగు, ఎన్.బి.కె.ఆర్.
సైన్సు. ఆర్ట్స్ కళాశాల, విద్యానగర్, నెల్లూరు జిల్లా.

దళిత సాహిత్యం ఆంధ్ర రాజ్యంలోనూ, అటూ దేశ మంతటా విస్తరించింది. దళితులు రాసుకొన్న వారి జీవితాల గురించి చిత్రించిన సాహిత్యం దళిత సాహిత్యం. దళితులు వారి ఉనికి కోసం, అస్తిత్వం కోసం, మానవీయ జీవనం కోసం, మనిషిగా అందరితో కలిసి మెలసి వారు పొందె గౌరవం కోసం దళిత సాహిత్యం వచ్చింది. ఇది వారు తమకు తాము రాసుకొన్న సాహిత్య మేకాదు. సాహిత్యం మొదలయినప్పటి నుండే సాంఘిక సంస్కర్తలూ, ఆలోచనా పరులూ, చేతనా మనస్సు కల్గిన వారూ దళితులకోసం పోరాటం చేసిన విధానం మరపురాందే. ముందుగా పై కులాల వాళ్లు దళితుల గురించి వాళ్ల సాంఘిక అవసరాల గురించి సాహిత్యాన్ని మలుపు తిప్పింది. పై కులాల వాళ్లని స్పష్టంగా మనకు తెలుస్తోంది. అయితే ప్రపంచ సాహిత్య గమనం మారిన కొద్ది లోకం అంతటా పెను మార్పులు చోటు చేసుకొన్న తరుణంలో తెలుగు సాహిత్యంలోనూ దళిత వాద సాహిత్య పక్రియ వచ్చింది. విరాజిల్లుతొంది. ఈ దళిత వాద ధోరణిలో రాజ్యాధికారం చేపట్టాలన్నదే ధ్యేయంగా వివరించడం జరుగుతొంది. అంటే దళితులు రాజ్యాంగ రాజరికాన్ని అనుభవించాలన్న ధ్యేయంతో అడుగులు వేస్తున్నారు. అంటరాని తనం అనే భూతం కోరల నుంచి దళితులు బయటకు వచ్చి తమని తాము ఉద్ధరించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే దళితవాదల అభిప్రాయంగా మనకు తెలుస్తోంది. నేడు దళిత వాదం రాజకీయ పోరాటంపై కేంద్రీకరించింది. సాంఘిక అణిచివేతకు గురైన వీళ్లు బాబాసాహెబ్ బాటలో నడుస్తూ, తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటూ అడుగులు వేస్తున్నారు. ఈ మధ్యలో దళితులకు కొంత ఊరటగా ఊతగా మార్క్స్ మార్గం, లెనిన్ మార్గం లభించింది. ఆర్థికంగా లేవడి బ్రతుకులు దళితులు గడవడం మాత్రమే వీళ్ల జీవితాలకు సాంఘిక బహిష్కరణ ఏర్పడడానికి కారణంగా చెప్పబడింది. దళితులు తమని తాము లోకానికి తెలుపుకోవడానికి ముఖ్యంగా సాహిత్యాన్నివాడు కొంటున్నారు. తమను గురించి, వ్యక్తీకరించే, అభివ్యక్తీకరించే ఏకైక సాధనం సాహిత్యం. ఈ రంగం వారికి దూరంగా ఉన్న దాంట్లోకి దళిత కవులు రచయితలు ప్రవేశించి దళిత వాదాన్ని వేదిక చేశారు. సాహిత్యంలో నేడు దళితవాదం దశ దిశలుగా విస్తరిస్తోంది.

విలోమ, అనులోమ, ప్రతిలోమ వివాహాల ఫలితంగా కల్గిన సంతానం అంటరాని జాతినీ పంచమ జాతినీ సృష్టించింది. ఈ కారణంగా బ్రాహ్మణులు వాళ్ల జాతికి చెందిన అమ్మాయి సంతానాన్ని సాంఘిక బహిష్కరణం చేశారు. దాంతో అంటరాని పంచమ కులం ఏర్పడింది. దుర్భర జీవితాలు గడిపే పేదలూ, దీనులూ, బానిసలూ, దాసీలూ, కట్టు బానిసలు, కార్మికులూ, కర్షక కూలీలూ, దోపిడీ వర్గాలుగా, దళితులు జీవిస్తూ నవ సమాజంలో సమ సమాజ నిర్మాణం కోసం ఏకత్వ సాంఘిక జీవితం కోసం నిరంతరపోరాటం సాగిస్తూ అడుగులు వేస్తున్నారు. అలాంటి పోరాట పోరు మార్గం, సాంఘిక సమానతా మార్గం, రాజ్యాంగ అధికార మార్గం ఈ దళితవాదంలో కన్పిస్తోంది.

దళితుల అభిప్రాయ వేదిక దళిత సాహిత్యంతో అంబేద్కర్ బుద్ధ మతంలో ఉన్న బుద్ధమ్, (ఎడ్యుకేట్) సంఘం (ఆర్గనైజ్) ధమ్మామ్ (ఎజిటేట్) పదాల్ని దళిత సాహిత్యానికి పరిచయం చేస్తూ దళితవాదాన్ని పునాదిగా జనింపచేశారు. మొదట మహారాష్ట్రలో దళిత సభలో దళిత పత్రిక ' ప్రబుద్ధ భారత్ ' పత్రికను స్థాపించింది. ఈ పత్రికలో దళితుల అస్తిత్వం కోసం ఇలా రాయబడింది.

"ఇక్కడి విచిత్రమయిన సామాజిక వ్యవస్థకు విరుద్ధంగా దళితులు నిరంతరం తిరుగుబాటు చేయవలసి ఉంది. ఈ తిరుగుబాటు చరిత్రయే దళిత సాహిత్యం" అని దళిత కథలు గ్రంథంలో వివరించబడింది. దళితుల అభివ్యక్తి భావాల కోసం "అస్మిత" అనే త్రై మాసిక పత్రిక ఔరంగబాదు "మిళింద సాహిత్య పరిషత్తు" వారు మొదలు పెట్టారు. 1967 తరువాత దీని పేర్ను "అస్మితా ధర్మ" అని మార్చారు. మనోహర్ వాంకేడ్, గంగాధర పానతా వణే, రా-గ-జాదమ్, లి.వ రాయమాన్, వామన్ నివానేకర్ సుఖరామ్ హివరాలే, గంగాధర పానతా వణే ఈ సంపాదక రంగంలో కృషి చేశారు. దళిత సాహిత్యాన్ని వెలిగించారు. 1969 తరువాత దళిత సాహిత్యం అనే పదం రూఢి అయింది. దళిత సాహిత్యంలో ఈ అంశాల్ని నిగ్గు తేల్చినట్లు ఈ క్రింది విషయాల వల్ల మనకు తెలుస్తోంది. ఆ విషయాలు వరుసగా

1. ఈ సాహిత్యం తిరుగుబాటు సమాజం యొక్క విస్పష్టతకు సౌకర్యాలు కలుగజేస్తుంది. ఆత్మ విష్కారముతో పాటు, తిరుగుబాటు సమాజం యొక్క ఆత్మ పరివర్తానను ప్రోత్సహిస్తోంది. దీని సృజన రెండు వర్గాల కోసం జరిగేదే.
2. విప్లవోన్ముకమైనదిగా సమ్యకే పరివర్తనను కోరేది దళిత సాహిత్యం.
3. మానవ స్వేచ్ఛకు సంబంధించిన సమస్యనే దళితుల సమస్య వీళ్ళ సమస్యలనే అనుభవ రీత్యా తెలుసుకోకుండా మానవ స్వేచ్ఛకు సంబంధించిన సమస్యలను అర్థం చేసుకోలేము. ఇలాంటి విసృతమైన అనుభవం ఏ సాహిత్య మూలంలో ఉన్నదో అదే దళిత సాహిత్యం. ఈ సాహిత్యం దళితులకు ఎంత వరకు చెందిందో అంతే సమగ్ర మానవత్వానికి చెందినది కూడ.
4. దళిత సంవేదనతో కూడుకున్నదే దళిత సాహిత్యం. మనిషి స్వేచ్ఛ ఈ సంవేదనకు మూల ప్రేరణ. దళితుల దృక్కోణం. ఆ దృక్కోణం పట్ల తీవ్రమయిన నమ్మకం - ఇదే దళిత సంవేదన అని చెప్పబడింది.

దళితులకోసం దళితుల ద్వారా రాయబడే సాహిత్యమే దళిత సాహిత్యమని సమీక్షుల అభిప్రాయం. దీంట్లో ప్రగాఢం అయిన ఆవేదన, తిరుగుబాటు, మార్పు-పోరాటం, అవే వేదన, ఆవేదన, ఆవేశం ఉంటే అదే దళిత సాహిత్యం. చతువర్ణ వ్యవస్థలో అణగారిన ప్రజలు దళితులు కాబట్టి, వాల్లు తమ భావాల్ని తిరుగుబాటు పథంలో రాస్తారు. అయితే సవర్ణులు చేసిన సాహిత్యం దళిత సాహిత్యం అనిపించుకోదు. కారణంలో వారు అనుభవించలేరు గదా.

1960 వరకు ఈ సాహిత్యం విస్తర్ణ దోరణిలో ఉంది. ఇది కేవలం ప్రచారాత్మక ధోరణిలో ఉంది. 1960 తరువాత ఇది ప్రతీకాత్మంగా మారింది. దళిత మేధావి వర్గానికి చెందిన అంబేద్కరు ఈ సాహిత్య పోరాటం జరిపించారు. దళిత స్త్రీల ధైయనీయ జీవితాలు, వారి పేదరికం గురించి, పై కులాల వాళ్లు దళితుల పట్ల అనుసరించే భావాలు, శ్రమ దోపిడీ, దళిత స్త్రీల్ని పై వర్గాల వాళ్లు అనుభవించే హృదయ విదారకం అయిన విషయాలు ఈ రచన్నల్లో చోటు చేసుకొన్నాయి. దళిత సాహిత్యం చాలా వరకు నిజాయితిగా ఉంటాయి. వేదనాభరతంగా ఉంటాయి. దళితుల కోసం ఎవరు రాసినా అది దళిత సాహిత్యంగా భావించడంలో ఏమాత్రం పొరపాటులేదు. వాళ్లు దళితుల కోసం వారి చేతన తను వ్యక్తం చేసినట్లు భావించక తప్పదు. అందులో ఏ మాత్రం తప్పు లేదు.

మన దేశంలో దళితులకు ఒక చరిత్ర ఉంది. కృత యుగంలోనే విశ్వామిత్రుడి సంతానం దళితులు. అరుంధతీ సంతానం దళితులు వామనావతార కాలంలో జరిగిన కథలో అంశాన్ని శ్రీ కృష్ణ దేవరాయలు ఆముక్త మాల్యదలో చెప్పిన "మాలదాసరి కథను" దళిత కథగా చెప్పాలి. కృష్ణ అనే వాడు స్థాపించిన రాజ్యం దేవతలకు వ్యతిరేకం అయిన దళిత రాజ్యం. తిరుప్పావ్ ఆళ్వారు, నందుడు, పురందర దాసు, వెంకటదాసు, రమణదాసు,

మొదలయిన వాళ్లు దళితులే. కన్నమ దాసు, మాలిక్ కాఫర్ దళిత సేనా పతులు. దళిత కులానికి చెందిన 'మహా తలైవర' 'మహ సేనాపతి' (తలారి) దళిత కులానికి చెందిన వాళ్లు. బ్రహ్మం గారి వల్ల ముక్తిని పొందిన 'కక్కయ్య' దళిత కులానికి చెందిన వాళ్లే. దళిత శబ్దానికి కొంచం లోతుకు, విస్తరిస్తే, శబరీ, గుహుడు, ఏకలవ్యుడు, భక్త కన్నప్ప, దళిత కులానికి చెందిన వాళ్లుగా పరిగణించ వచ్చు. దలిత సాహిత్యం, మహర్, మా తంగ్, చమార్, ఢోర్, నందే బైల్ వాలే, కైకాడే, పోత్‌రాజ్, చక్కిలియా, పరియా వంటి మాల మాదిగ, దళిత కులాలకు చెందిన వారి జీవితాలు, జీవనాల్ని వివరించబడింది.

అంటరాని తనం, దోపిడీ, వెలివేత, బానిసత్వం, దాడులు, దేవవాలయాల్లోకి రానియ్యక పోవడం, మను షులుగా గౌరవించక పోవడం, సమాన హక్కులు లోపిం చడం వంటివి మనకు కన్పిస్తాయి. ఇది సమాజిక ఎదు గుదలకూ, అభ్యుదయానికీ గొడ్డలి పెట్టు, నేటికీ గ్రామాల్లో అంటరాని తనం వెంటాడుతూనే ఉంది.

మతపరంగా దళితులు అణిచి వేయబడ్డారు. వారికి దేవాలయ ప్రవేశం లేదు. దేవాలయ ప్రవేశం కోరినందుకు పల్నాట యుద్ధమే జరిగింది. శైవులు దళితుల్ని అంగీ కరించారు. వైష్ణవులూ అంగీకరించారు, జైనులూ, బౌద్ధులూ అంగీకరించారు, సూఫీలూ అంగీకరించారు. అయితే వారేవరూ దళితుల్ని అక్కున చేర్చుకోలేక పోయారు. దానికొక సాంఘీక సంస్కరణ కూడా జరిగింది. ఆది శంకరుడు మొదలు పెట్టిన సంస్కరణ రామా నుజుడితో ప్రక్షాణన దిశకు చేరింది. దళిత కులంలో మాలలంతా రామానుజ మతం అంటూ, చెన్నకేశవ మతం అంటూ పల్నాటి కాలంలో మతపరంగా ఎదిగారు. అయితే బ్రిటిషు రాకతో దళితులు విరివిగా క్రైస్తవ మతంలోనికి వెళ్లి సేద తీరారు. అయితే క్రైస్తవులుగా మారిన దళితులు హిందు కులంలో ఉన్న దళితుల్ని దళితులుగా పరిగణించారు. పరిగణిస్తూనే ఉన్నారు. ఇది హృదయ విదారకం అయిన విషయం. దీన్ని గురించి దళిత రచయితలు ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఋగ్వేదం పదో మండలం తొంభైయోవా రుక్కు పురుష సూక్తం ప్రకారం భారతదేశంలో చతుర్వర్ణ వ్యవస్థ ఏర్ప డింది. దాంట్లో నాలుగు వర్ణాలు ఏర్పడ్డాయి. ఐదో వర్గం వాళ్ళ వల్ల వచ్చింది. అదే అంటరాని కులం, పం చమ వర్గం అంటే ఆది ఆధ్రకులం, హరిజన కులం, షెడ్యూల్డు కులాలు.

**"బ్రాహ్మణ స్యముఖ మాసీద్ - బహు రాజన్యకృతః**
**ఊరూత దస్యయద్ వైశ్యః పద్ బ్యాశూద్రో అజాయత"**

నాలుగు వర్ణాల గురించి హిందూ ధర్మాన్ని, అప్పుడు జరిగిన స్థితిని ఇలా తెలిపారు.

అంటూ కులాలు నాల్గు వర్ణాలుంటే అయిదో వర్గం ప్రజల సృష్టి, ఆర్య సంస్కృతి నుంచి అవతరించిన అంట రాని కులం పంచమ శ్రీ నాథుడూ తన సాహిత్యంలో పంచజనుల ప్రస్తావన చేశారు. వర్గం ఈ సందర్భంలో జాషువ తెలిపిన దళిత భావం ఈ క్రింది చూపించబడు తుంది. ఇది మానవ సమాజాన్ని మేలుకొల్పే, రేకత్తి ఆలోచన పద్యం ఇది.

**"ముసలి వాడైన బ్రహ్మకు పుట్టినారు - నలువురు**
**కుమారులనుట విన్నాము గాని**
**పసరము కన్న హీనుడ భాగ్యుడైన - యైదవ**
**కులస్థుడె వరమ్మా సవిత్రి"**

అగ్రవర్ణాల ఆదిపత్యాన్ని ఈయన తెలిపారు. దళితుడి స్థితిని గురించి జాషువ ఈ విధంగా వివరించారు.

**"ఆ అభాగ్యుని రక్తంబు నా హరించి, యినుప గజ్జెల**
**తల్లి జీవనము సేయు.**
**గసరి బుగుకొట్టు నాతని గాలి సోక, నాల్గు పడవల**
**హైందవ నాగరాజు"**

అంటూ దళితులు నడిచిన మార్గం మైల, అయిందని మనిషి చూస్తు తోటి మనిషి ఎగిరిపడి ఇంటికి పోయి వంటిన నీళ్లు పోసుకొని మయిల పాగొట్టె అగ్ర వర్ణాల బావాల్ని వివరించారు. భట్టుమూర్తి, వేమన, బ్రహ్మం గారు అన్నమయ్య బలిజె పల్లి భట్టుమూర్తి, ఉన్నం గురజాడ

మరి ఎందరో - గాంధీ హరిజనార్థం దళిత, ఏకతా భావాల్ని తెలిపినట్లు తెలియాలి. హరిశ్చంద్ర రాసిన మనిషి తన చుట్టూ ఉన్న సమాజంతో పాలు నీళ్లు లాగా కలిసి మెలసి జీవించాలి అదే నవ సమాజం సమాజం దాని కోసం ప్రాకులాటయే ఈ దళిత ఉద్యమం, ఉద్యమకార్ల, ఉద్దేశం సమాజం దాని చైతన్యం, నడత, గమనం, అర్థం, పరమార్థం, నవీనత, ఏకత, మొదలయిన విషయాలు సాధించడమే దళిత సాహిత్య అంతరార్థం.

1985 తర్వాత దళిత చైతన్య కల్గింది. దళిత సాహిత్యం వేదిక అయింది. కుల నిర్మూలనం అంబేద్కరు వాదం దళితులకు మార్గం అయింది. నేటి దళితుల ఉద్దేశం రాజ్యాధికారాన్ని పొందాలన్నది. ఇదొక స్వప్నం, సౌకారకల, పోరాటబాట ఆ మేరకు రాష్ట్రపతి పీఠం అధిష్టించిన చరిత్ర మనకు కన్పిస్తోంది.

మొదటి బ్రాహ్మణ క్షేత్రియులు, తరువాత వైశ్యులూ ఉన్నారు. "నాస్తి చతుః వర్ణా' అని చెప్పినా నాల్గో, ఐదో వర్గం సమాజంలో స్థిర పడ్డాయి. పూర్వం అంటే భారత రచనలోనే సాంఘిక చైతన్యంతో కూడిన దళిత వాదం విచారణలోకి వచ్చింది. భారతంలో ఈ విధంగా చెప్పారు.

**శ్లో॥ నజాతి దృశ్యతే రాజన్ గుణాః కళ్యాణ కారకః"**
**జీవితం యస్య ధర్మార్థం, జీవితం యస్య పరార్థమ్"**

మనిషి జీవితం ఇతరులకు ఉపకరించాలని తెలిపింది. దళితులు పై వర్గాల వారికి ఎన్నో రకాలుగా ఉపయోగపడ్డారు. వాళ్ల గుణాన్ని బట్టి గౌరం దక్కలేదన్నదే ఈ శ్లోకం.

**శ్లో॥ నకులేన నా జీత్యవా బ్రాహ్మణో భవేత్ భారత**
**చండాలపి యుద్ధస్త్వో బ్రాహ్మణాస్పథః"**

అంతే కాదు గుణం మనిషికి ముఖ్యం అయింది కులం కాదు అంటూ వైశం పాయనుడు ఈ శ్లోకాన్ని వివరించారు.

**ఆధార గ్రంథాలు :**

దళిత కథలు, ఋగ్వేదం, భారతం - వ్యాసుడు.

**శ్లో॥ గుణకర్మ క్రయా విహీనా బ్రాహ్మణోభవేత్ చండాలపి**
**గుణకర్మ విశేషః చండాలపి బ్రాహ్మణో భవేత్"**

అంటూ బ్రాహ్మణం గుణకర్మలకి చెందింది. కులానికి చెందింది కాదు. "తపసో బ్రాహ్మణా స్మృతః అనే, విషయాన్ని తెలపబడింది.

**శ్లో॥ జన్మనే జాయతే శూద్రా, కర్మణే జాయతే ద్విజాః**
**వేద పాఠంతూ విప్రా : "**

అంటే జ్ఞానం పొందిన వాడు విప్రుడే అని మనకి తెలుస్తోంది. కులం దానికి అడ్డురాదు గీతలో కూడా గుణకర్మల బట్టి కులం నిర్మించబడింది అని తెలుస్తోంది. శ్లో॥ చాతుర్వర్ణ్యం మాయా సృష్టం గుణకర్మ విభాగశః" అయితే ఇది రానురాను కుల వ్యవస్థగా స్థిరపడింది. ఈ జాతులు, వర్ణాలు, కులాలుగా స్థిర పడ్డాయి. పంచమ వర్గం స్థిరపడింది. హిందూ మతం గానీ కుల వ్యవస్థగానీ ముక్కలయింది. మనుషులంతా మనం అన్నది. పూర్వ దళిత సాహిత్య వేదిక పరిశోధన పత్రం ఉద్దేశం. వైశంపాయనుడు భారతంలో

**"ఇతః పూర్వం విశ్వమాసి యుదిష్టరాః**
**గుణకర్మ విభాగః చతుర్ణ్యమ్ ప్రతిష్టితమ్"**

అంటూ సమాన భావాల్ని వివరించా ఏకత్వం, సమానం, పూర్వ సాహిత్యంలో ఉంది. ఋగ్వేదంలో సమానత గురించి ఈ శ్లోకంలో చెప్పారు.

**శ్లో॥ సమానవ ఆకూలికి సమానా హృదయానివ"**
**సమాన మస్తునోమనో యథావః సుసవోపతి"**

-

అది ఆశతో, ఆలోచన్లూ, ఒకేరకం, విభేదాలు లేని సమాజం అవసరం అయిందని తెలుస్తోంది ఇది సమాజం.

❊ ❊ ❊

# తెలుగున నవ్య కవితోదయం

- పూషడపు సుబ్బారావు
తెలుగు అధ్యాపకుడు
ప్రభుత్వ జూనియర్ కళాశాల, అవనిగడ్డ, కృష్ణా జిల్లా.

మన తెలుగుతల్లి మెడలో గుబాళించే మల్లెపూలలో కొన్ని ఆమె పుట్టినింటి నుండి ఇష్టంగా తెచ్చుకున్నవి. కొన్ని సంస్కృత, ప్రాకృత వనాలలో అంటుకట్టిన మొక్కల నుండి వచ్చినవి. మరి కొన్నింటికి "మోవి" స్వదేశమైనా "తావి" విదేశాలది. జీవద్భాష అయిన తెలుగు వివిధ పరిణామ దశలు దాటి తన తోడబుట్టిన భాషలన్నింటి నుండి ఆదానాలు స్వీకరిస్తూ, ప్రదానాలు చేస్తూ నిరంతరం పరిపుష్టమౌతూనే ఉంది. ఛందస్సు, అలంకారాలు, రీతులు, ప్రక్రియలు ఇలా ఎన్నో జిలుగులతో ఆంధ్ర సరస్వతి "పూచిన తంగేడు"గా భాసిల్లింది. కాలం గడుస్తున్న కొద్దీ సృజ నాత్మకత నశించిన కవి, పండితులు కైగట్టి తెస్తున్న పిచ్చిపూల దండల భారాన్ని మోయలేని దశకు ఆమె చేరింది. మస్తకానికి మించిన మకుటాలు, ఆకారాన్ని కనిపించనీయని అలంకారాలతో జీవం కోల్పోతున్న తరుణంలో, పాశ్చాత్యదేశాల నుండి తెచ్చి నాటిన నవపరిమళవనాలలో తిరిగి వచ్చిన తెలుగు కవులనే మాలాకారులు ఆమెకు నవనవోన్మేషమైన అలంకారం చేసి, మరలా జవసత్త్వాల నందించారు.

## నేపథ్యం :

ప్రకృతి సనాతనమైనదైనా ప్రతి వసంతానికి నూతన సోయగం అద్దుకుంటున్నట్లుగానే కవిత్వం కూడా నవ్య పథాలు తొక్కితేనే రాణిస్తుంది. "కవిత్వంలో ఆధునికత్వం అంటే స్వభావాన్ని బట్టి గణించాలి గానీ కాలాన్ని బట్టి కాదు" అని రవీంద్రగురుదేవులు స్పష్టం చేశారు. పూర్వం "కైటభాసురవైరికోడలు" పోతనగారి వద్ద ఏడ్చిన కారణం తనను కీచకులకు అమ్మవద్దని మాత్రమే. కాలాంతరంలో తన అస్తిత్వానికే ముప్పు ఏర్పడడంతో కందుకూరి వారికి వినబడేటట్లుగా "నారదుని వద్ద శారద విలపించింది" - నన్నెచోడుడు, నన్నయల నుండే తెలుగులో నవ్యత్వం ఉన్ననూ పురా విలువలను ప్రశ్నించే ఆలోచన వారికి లేదు. వర్ణాశ్రమధర్మ పునఃప్రతిష్ఠ అప్పటికి అత్యవసరమైనది. కురువీరుల శంఖ, కాహళధ్వనుల మధ్య బౌద్ధ ధర్మ భేరి వినిపించకుండా చేయడమే నాటి పాలకులకు అవసరం కాబట్టి కవులందుకు కావాల్సిన సంభారాలు సమకూర్చారు. "సత్యం మీరుగా తెలుసుకోనవసరం లేదు - ఇక నుంచి మేము చెప్పినదే సత్యమని నమ్మండి" అని చెప్పిన "నిత్య సత్యవచనుల" బాణీలోనే తరువాత వారంతా నడిచారు. దేవభాష దరువులకు తల ఊపక సోమన బసవపురాణం వ్రాసినా అది స్వీయమత ప్రతిష్ఠకు తప్ప "మిండజంగాల" మితిమీరిన చేష్టలడ్డ గించడానికి కాదు. మధ్యలో మహాకవి తిక్కనొక్కడు "పాతకుండలోనే ఇంకె న్నాళ్ళు నీళ్ళు త్రాగుతారని ప్రశ్నించాడు". నాచన సోమన నవీన గుణాలు" నట్టింట ఆడేవేగానీ నడివీధిలోకి అక్కర కొచ్చేవికావు". శ్రీనాథుడు, ప్రబంధకవులు సమాజగతిని మార్చగల శక్తివంతులైనా తమ "కావ్య కన్యకలు కనకపు టందలం మీద తిరిగితే చాలనుకున్నారు". నాటి దేశకాలమాన పరిస్థితులే వీరందరినీ అలా ప్రోత్సహించాయి. అపార ప్రజ్ఞాధురీణులైన మన ప్రాచీన కవులు పరిమితులకు లోబడే కవిత్వం వ్రాశారు. అంతలోనే రసరాజమైన శృంగారం, సాహిత్యదేవి సర్వాంగాలను వశం చేసుకొని, జనాన్ని కైపెక్కించి, ఆడించి, చిత్ర, విచిత్ర విన్యాసాలు చేయించడంతో "కవిత్వమొక దొమ్మరాటయ్యింది". ఒక్క వేమన పద్యమనే పాత కఱ్ఱతోనే పాషండులను పట్టితన్నాడు. ఇంతలో చాపక్రింద నీరులా దేశం పారతంత్ర్యంలోనికి నెట్టబడింది. అప్పటిదాకా తెలియని దేశాలు, భావాలు, మతాలు, మత లబులు మనకు తెలిశాయి. "సాంస్కృతిక పునరుజ్జీవనంతో నవయౌవ్వన దేహంతో బయలుదేరిన పాశ్చాత్య ప్రపంచం - ఒంటినిండా సొమ్ములతో జీవచ్ఛవమై ఉన్న ముదిమి పూర్వార్ధ గోళాన్ని ఎలా గుప్పిటపట్టి నలిపేస్తున్నదో ఇక్కడి క్రాంతదర్శులకు అర్థమయ్యింది".

**ముద్రణాయంత్రం :**

పారిశ్రామిక విప్లవం మానవాళికి అందించిన కానుకలలో ఇది ఒకటి. "తాటి నిచ్చెనలెక్కి వెళితే తలాతలం నుండి తపోలోకం చేరవచ్చునేమోగానీ - తాళపత్రాలలో ఉన్న అక్షరాలు చదవడానికి మాత్రం మన దేశంలో మనుష్యులందరికీ అవకాశం లేదు". ఈ నేపథ్యంలో "బెంజమన్ షుల్జ్" జర్మనీలోని తన ప్రింటింగ్ ప్రెస్‌లో 1747లో తొలిగా తెలుగక్షరాలకు అచ్చులు తయారుచేశాడు. ఎల్లదేశాలకు సువార్త ప్రకటించాలన్న కుతూహలమే దీనికి ప్రోత్సాహం. అలా పురుడుపోసుకున్న తొలి తెలుగు పుస్తకాలు 1. మోక్షానికి కొంచుపోయె దొవ్వ/దోవ, 2. నూఱు జ్ఞానవచనాలు. అది మొదలు ఎన్నో ఆంగ్ల, ఆంధ్ర గ్రంధాలు చదువరులందరికీ సులభంగా లభించసాగాయి. "మనం మన పిల్లలకు బంగారు చంచాలతో మొరమొరాలు తినిపిస్తున్నామని, సముద్రాల్ని జయించిన మనం, సముద్రయానం చేస్తే ప్రాయశ్చిత్తాలు చేసుకునే స్థితికి చేరిననాడు - నిరంతరం సముద్రంలో ఈదేవారి పట్ల అప్రమత్తులుగా లేకపోవడం వలనే ఈ దుస్థితికి చేరామని, చరిత్ర అనే తడిమట్టి ముద్దను - విజేతలు తమకనుకూలమైన బొమ్మలుగా తయారు చేసి చూపిస్తున్నారని - కొందరి కన్నా మెల్లగా తెలిసి వచ్చింది.

**బ్రహ్మ సమాజం :**

"బ్రహ్మజ్ఞానం వంశపారంపర్యంగా వచ్చే వస్తువు కాదని" "వసుధైక కుటుంబకమ్" భావనను ప్రోదిచేసిన వేద వాఙ్మయంలోనికి విరాట్ పురుషుని పాదాలు తొంగి చూడడం మొదలుపెట్టగానే అందరికీ తెలిసివచ్చింది. రామ్ మోహన్‌రాయ్ "సంవాద కౌముది" మొదలు వీరేశలింగంగారి వివేకవర్ధిని వరకు బ్రహ్మసమాజ ప్రేరేపిత పత్రికలు "నీరెక్కిన భారతీయ పంచెవన్నెల రాళ్ళకు సానబెట్టాయి. కానీ ఆంగ్లేయులు దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళాలన్న విషయంలో వారి అభిప్రాయాలు వారికున్నాయి.

దేవభాష స్థానంలో దేశాన్ని ఏలేవారి భాష నేర్చిన రాజేంద్రలాల్ మిత్ర, హరిశ్చంద్ర ముఖర్జీ, ప్రసన్నకుమార ఠాగూర్ వంటి మేధావులు 1851లో "బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్" అనే ప్రజాహిత సంస్థను కలకత్తాలో స్థాపించారు. అదే సమయంలో జగన్నాథ్ శంకరసేఠ్ లాంటి ప్రముఖులు ముంబాయిలో మరో సంస్థ స్థాపించారు. మంగళ్‌దాస్ నాథూభాయి, దాదాభాయ్‌నౌరోజి ఈ సంఘ సభ్యులే. 1833లోనే ఏనుగుల వీరాస్వామయ్య, శ్రీనివాస పిళ్ళై, వెంబాకం రాఘవాచార్యులు మద్రాసులో "హిందూ లిటరరీ సొసైటీని" స్థాపించారు. వీరికి నాటి మద్రాసు సర్వోన్నత న్యాయస్థానంలో అడ్వకేట్ జనరల్‌గా ఉన్న జార్జి నార్టన్‌గారు సహకరించారు. గొప్ప సంస్కరణవాదులచే ఈ సంస్థ విరివిగా ఉపన్యాసాలిప్పించేది. 1838లో ఈ సంస్థ 70 వేలమంది సంతకాలతో ఇంగ్లీషు కళాశాల స్థాపన ఆవశ్యకత పై ప్రభుత్వానికి మహజరు సమర్పించగా 1841లో మద్రాసు విశ్వవిద్యాలయం స్థాపించబడింది. స్వామి దయానంద సరస్వతి గారి ఆర్య సమాజం భ్రమల విహంగాల పై తిరుగుతున్న భావిభారత పుత్రులను భూమికి దింపింది. మరో ప్రక్క తెలుగులో బైబిలు ముద్రించడం కోసం కాంప్‌బెల్ పండితుని ఆధ్వర్యంలో అక్షర క్రమంలో కూర్చిన తొలి తెలుగు నిఘంటువు తయారయ్యింది. 1833నాటికి బ్రౌను మహాశయుడు తెలుగున మరో రెండు సమగ్రమైన నిఘంటువులు కూర్చాడు. గాలిలో వినబడుతున్న వేమన పద్యాలను పుస్తకంగా నిలబెట్టాడు. భాగవత, భారతాలు తాటాకు బూజులలో నుంచి అంగ్రేజు అచ్చు యంత్రాల ద్వారా బయటపడ్డాయి. వ్రాత విధానంలో మార్పులు, సులభ వ్యాకరణం, విరామ చిహ్నాలు వచ్చాయి. వేకువనే రాజ శయనాగారాల ముందు, దేవోత్స వాలలోనూ మ్రోగే కంచు తాళాలు "నిద్రాణమైన జాతిని మేల్కొల్పడానికి కందుకూరి, గురజాడల చేతికి వచ్చాయి." వచన ప్రబంధాలు, ప్రహసనాలు, స్త్రీల కొరకు ప్రత్యేక పుస్తకాలు, నాటకాలు, కథలు, కథానికలు, ఆంగ్లానువాదాలు పుంఖాను పుంఖాలుగా పుట్టుకొచ్చాయి. అందులోనూ స్వార్థాలు, స్వప్రయోజనాలు క్రీనీడలూ ఉన్నాయి. అప్పటి పాలక వర్గాల ఆశీస్సులు, ఆజ్ఞలూ దాగున్నాయి.

**క్రొత్త కాంతి :**

నన్నయకు పుర్వపు శాసనాలలో, కన్నడనాట బసవ శంకర వచనాలుగా వచనం వెలిగింది. నన్నయ భారతాం ధ్రీకరణంలోనూ 1431 సార్లు కనిపించింది. అప్పటి నుండి అవిచ్ఛిన్నంగా ఇది సాగుతూ వచ్చినా 1890 తరు వాత వచ్చిన తెలుగు రచనల్లో ఆంగ్ల ప్రభావానికి గురై య్యింది. పద్యం, వచనం జోడు గుఱ్ఱాలై సవాళ్ళు విసురు తున్న రోజుల్లో తిరుపతి వేంకట కవులు బయలుదేరి శ్రీనాథుని వలే నానా రాజాశ్రయ దర్శనం చేసి - "మును పటి కట్టు బాట్ల నుండి కవులను, కవిత్వాన్ని విడిపిం చారు." మరో ప్రక్క గ్రాంధిక - వ్యవహారిక భాషా యుద్ధాలు హోరాహోరీగా జరిగేవి. కట్టమంచి రాయ ప్రోలు, గురజాడ వంటి వారికి "ఆంధ్ర భారతి" పత్రిక రంగస్థలాన్ని సిద్ధం చేసింది. ఈ పత్రిక లో 1909లో వచ్చిన "మేలుకొలుపు" అనే అజ్ఞాత కర్తృత్వ గేయం 1910నాటి గురజాడ ముత్యాల సరాలకు ప్రేరణయ్యింది. సర్వస్వతంత్రులైన శివకవులనాడే వృషభగతిలో మాత్రా ఛందస్సులున్నా వాటికి ముక్కు తాళ్ళున్నాయి. గురజాడ వాటిని ఊడదీశాడు. మరోప్రక్క గిడుగు "తెలుగు" పిడుగై గ్రాంధికాటవీ సమూహాన్ని కాల్చి వేశాడు. "మా దృష్టిలో దేశభక్తి అంటే మాతృభాషాభిమానమేనని" ప్రక టించిన రామమూర్తిగారు వ్యవహారిక భాషను పోరి మరీ పల్లకీ నెక్కించారు. పండితులు ప్రామాణికమని వ్రాస్తున్న వాటిల్లో ఎన్నో కృతక ప్రయోగాలను ఎత్తి చూపారు. ఈ సంధి కాలంలోనే స్థానబలాన్ని ఉపయోగించుకొని చిన్నయసూరి తెలుగు భాషను, వ్యాకరణ పాకాన్ని ఘనీ భవింపచేసేశాడు.

పాశ్చాత్య ప్రభావంతో తెలుగు కవిత్వం భావ, ప్రణయ, స్మృతి దేశభక్తి శాఖలుగా విస్తరించింది. మానవ తావాదం, అమలిన శృంగారాలను అక్కునచేర్చుకున్నది. పగిలిన అద్దం ముక్కల్లో ముఖాన్ని చూచుకునే భరత మాత స్వాతంత్ర్యోద్యమ ఫలితంగా నిలువెత్తు దర్పణం ముందు తనను ఆసాంతం చూసుకోగలిగింది. దేశభక్తికి స్పష్టమైన రూపం, వస్తువు దొరకడంతో తెలుగునాట అది కవితారూపమై కదంతొక్కింది. వేదంతోపాటు పుట్టి గౌతమ సిద్ధార్థుని, జాబాలి మాటలతో స్థిరపడిన హేతు వాదం మరలా జూలువిదిల్చి త్రిపురనేని చేతి గిన్నెలో వీర గంధంగా వచ్చి మన గళసీమల నలంకరించింది. దేవుల పల్లి వారి పిల్లగా ఎదిగిన భావకవిత్వం తెలుగులో తరు వాత పుట్టిన పంథాలకు తల్లికాగలిగింది.

మూసపోసిన వర్ణనలు, పదబంధాల అగడ్తలు దాటి వచ్చిన సాహిత్యం విశ్వమానవ ప్రేమను, సంస్కరణ వాదాన్ని, ప్రబోధాన్ని తలకెత్తుకున్నది. స్త్రీ-రసాధి దేవతగా గాక దేవతామూర్తిగా మారింది. "నిఘంటువులనే రోకళ్ళ దెబ్బలకు చిక్కకుండా వ్యాకరణం రోటి నుండి ఎగిరిపడ్డ ఎన్నో అలతిపదాలు ఆంధ్రపాఠకుల హృదయ సింహా సనాలపై కొలువుతీరాయి". నాయని, వేదుల, దేవులపల్లి, ప్రకృతి కాంతకు క్రొత్త కోక కట్టించారు. రాయప్రోలుతో పొంగి వచ్చిన దేశభక్తి ఝురి బసవరాజు, గరిమెళ్ళ, బలిజే పల్లి, కరుణశ్రీ కలాల నుండి కరవాలాలు ఝుళిపింప చేసింది. గడియారం వారి శివభారతమై రక్తం మరిగిం చింది. విశ్వనాధ, జాషువా, కొడాలి, తుమ్మల వారి నోట తెలుగునేల అణువణువు స్తుతించబడింది.

**ముగింపు :**

ఇతిహాసానువాదాల నుండి ఇంటర్‌నెట్ వరకు, కావ్యపాఠాల నుండి, కాల్పనిక సాహిత్యం వరకు ఎన్నో ప్రక్రియల ద్వారా మన నరాలలో పునరుత్తేజం నింపిన తెలుగు సాహిత్యం అజరామరమైనది. రసపోషణతో పాటు, జగద్ధితంగా, ఆంధ్రావళీ మోదంగా సాగి వచ్చిన ప్రాచీన సాహిత్యంలో లోపించిన వాటిని కాలానికి తగ్గట్టుగా ఆధునిక సాహిత్యం పూరించింది. మన బాధ్యత లను గుర్తెరిగింపచేసింది. బాలవితంతువులకు తిరిగి బొట్టు పెట్టించింది. స్త్రీ అంటే భర్త లేదా తండ్రి అమ్ము కునే అంగడి సరుకు కాదని ఒట్టుపెట్టించింది. గురజాడ గురుత్వాకర్షణ బలం ధాటికి విధవల తలపై వెంట్రుక లను ఛాందసుల కత్తెరలు గొరగలేకపోయాయి. విషయం పట గ్రామ సింహాలు మొరగ లేకపోయాయి. (కానీ ఈ

జటిల సమస్యలు ఆనాడు సమాజంలోని ఒక ప్రధాన వర్గానికి చెందినవే గానీ అందరివీ కావని గమనించాలి). అభ్యుదయ విప్లవ మార్గాలలో పయనించిన ఆధునికాంధ్ర కవిత్వం నేడు వామన రూపాన్ని కూడా సంతరించుకొని అణువులో అగ్నిపర్వతాన్ని ప్రదర్శించగలిగే స్థితిలో ఉంది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయాలు - ప్రయోగాలు - ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి
2. ఆంధ్ర సాహిత్య విమర్శ - ఆంగ్ల ప్రభావం - ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం
3. నా స్వీయ పరిశీలనలు

❁ ❁ ❁

# మినీ కవిత్వం – రావి రంగారావు

- బి.ఎస్.ఎల్. పద్మశ్రీ
ఆచార్యులు, శాఖాధిపతి,తెలుగు విభాగం,
ఎస్.పి.యం.హెచ్. డిగ్రీ కళాశాల, మచిలీపట్టణం, కృష్ణా జిల్లా.

## కవి పరిచయం :

ఆధునిక కవిత్వంలో "మినీకవిత" ఓ ప్రక్రియ. దీనిని అనేక మంది కవులు ఒక ఉద్యమంగా నడిపించారు. వారిలో రంగారావుగారు సముచిత స్థానాన్ని సంపాదించారు. ఇర్వై ఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి శ్రోతలకు, పత్రికా పాఠకులకు కవిగా విమర్శకునిగా తెలుసు. సాహితీలోకానికి పరిచయం వున్న వ్యక్తి రావిరంగారావు గారు. పద్యకవిత, వచన కవితలలో ప్రవేశమున్ననూ రంగారావుగారికి మినీకవిత్వమన్న కాస్త మక్కువ ఎక్కువ అని చెప్పడానికి నిదర్శనం, ఆయన మినీకవితలు. మినీకవిత్వంపై రాసిన వ్యాసాలు కారణంగా భావించవచ్చు. రంగా రావుగారికి మినీకవిత్వంతో వున్న అనుబంధం పటిష్టమైనదిఅని తెలుస్తుంది. అందుకే ఆయనను "మినీపోయెం ట్రెండ్ సెట్టర్" అని వేమూరి రాధాకృష్ణ మూర్తిగారన్నారు.

**మినీకవిత పుటుక :**

**"నిన్నటి మహాకావ్యం పద్దెనిమిది**
**పర్వాలైతే**
**నేటి మహాకావ్యం పద్దెనిమిది**
**పేజీలే"** అని శ్రీశ్రీ అన్నారు.

పద్దెనిమిది పర్వాలు పద్దెనిమిది పేజీలు అవ్వడం నాటికి నేటికి వున్న తేడాను గమనించాలి. సాహిత్య చరిత్రలో మార్పులుగా భావించాలి. సాహిత్యంలో కాలానుగుణమైన మార్పులు సహజం.

సాహిత్యంలో క్రమపరిణామంలో వచ్చే మార్పులే మినీకవిత పుట్టుకకు కారణాలుగా సాహితీవేత్తలు భావించారు. అందుకే పాల్కురికి సోమనాథుడు

**'అల్పాక్షరముల అనల్పార్ధ రచన**
**కల్పించుటయె కాదె కవి వివేకంబు"**

అన్నారు. ఆధునిక విమర్శకులు Economy of words అంటున్నారు.

"మినీకవిత" అనగానే చిన్న కవిత అనే భావన కలుగుతుంది. ఆకారం చిన్నది అయినా అర్థం మాత్రం అనంతమైనది.

అందుకే డా॥ సి.నారాయణరెడ్డిగారు రంగారావు గారి "గుడ్‌మార్నింగ్" చదివి "మినీకవితల్లో చెప్పదలచుకున్నది చెప్పింది ముగిసింతర్వాత పాఠకుని ఆలోచనల్లో వలయాలను సృష్టించేది - ఒకదాని కంటె ఒకటి పొడుచు కొస్తున్నాయి". అని మినీకవిత తత్వాన్ని చెప్పారు.

కాలంతోపాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా కవిత్వంలో కూడా మార్పులు రావడం సహజం. జన జీవనం యాంత్రికంగా తయారైంది. పెద్ద పెద్ద కావ్యాలు చదవడానికి తీరికలేదు. ఇలా చూసిన మినీకవిత అవసరం ఎంతో వుందనిపిస్తుంది. సాధారణంగా కవిత్వం ప్రారంభదశ మినీకవిత్వం నుండే అలవాటు అవుతుందని కథా కావ్యానికి పటిష్టమైన భావాలు రావడానికి మినీకవిత దోహదం చేస్తుంది.

ఏది మినీకవిత? అనే వ్యాసంలో రంగారావు గారు ఇలా అన్నారు. "వచన కవితలోని అయోమయ భావాల వలన, సమాసాడంబరం వలన పునరుక్తుల వలన నినాదాల వలన, వ్యక్తీకరణలోని పులుముడు వలన కృతకమైన అంత్యప్రాసాది నియమాల వలన ప్రజలు ఆధునిక కవిత్వం అంటే పారిపోయే స్థితికి వచ్చారు. ఇటీవలి కాలంలో ప్రజల్ని మళ్ళీ కవిత్వం వైపు మొగ్గు చూపేటట్లు చేయగలుగుతున్నది."మినీకవిత మాత్రమే"అని రంగా రావు గారు మినీ కవిత పుట్టుకకు కారణం వచన కవిత్వంలో వున్న అస్పష్టత అందులోని వస్తువు సామాన్య పాఠకునికి అందకపోవడం ఒక కారణంగా భావించారు.

"మినీ కవిత ఆవిర్భావానికి కారణమేమి?

దీనికి నికార్సైన సమాధానం వుంది. దిన, వార పత్రికలు కవిత్వానికి కేటాయించిన స్థలా భావం మినీకవిత జన్మించడానికి కారణమైంది అని టి.ఎల్. కాంతారావుగారు అన్నారు దీనిని చంద్రిక ఖండించారు.

"మినీ కవిత ఆవిర్భావానికి పత్రికలే కారణమైతే మినీ కవిత సాహిత్య ధర్మాన్ని కోల్పోవలసి వస్తుంది. పురిటిలోనే ప్రాణం విడిచి వుండేది. పత్రికలు కవిత్వావిర్భావా నికి ఎప్పుడు కారణం కావు. కవితా వికాసానికి మాత్రమే దోహద పడతాయి. అయినా పత్రికలలో వచ్చే కవితలను పరిశీలిస్తే కథాంతంలో స్థలం మిగిలిపోతుందని వేసినట్లుగా కనపడదు. కథను మధ్యలో ఆపి కవితలు వేయటం జరుగుతోంది అంటే కథతో పాటు పాఠకులు ఒక "రవ్వ" లాగా ఆనందం కలిగించడానికి కవితలను వేస్తున్నారన వచ్చును. ఏది ఏమైనా మినీ కవితను పత్రికలు ఆదరించాయని చెప్పటం ఉచితం కాని పత్రికల వల్లే మినీకవిత పుట్టిందనటం సమంజసం కాదు అని చంద్రిక అన్నారు.

ఒక్కొక్కరు చెప్పిన అభిప్రాయాన్ని బట్టి 'మినీ కవిత' పుట్టుక గూర్చి భిన్నాభిప్రాయాలున్నాయని అర్థమవుతుంది.

'మినీ కవిత' 1970లో పుట్టినా 1975 నుండి మినీ కవితలు విస్తృతంగా వచ్చాయి. ఆధునిక కవితా ప్రక్రియలలో వచన కవిత్వం నుండి కొత్త రూపంతో వచ్చింది. మినీ కవిత తెలుగు కవితా రంగంలో దశాబ్దకాలం పాటు మినీ కవితా యుగంగా పరిగణించవచ్చు. సాహిత్యంలో తనదంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. 'మినీ కవిత' నూతన ప్రక్రియగా ఆదరణ పొందింది.

**"శాలివాహన సప్తసతి సంస్కృత ఆంధ్రాల్లోని అనేక చాటువులు, శతకాలు, ఇత్యాదులన్నీ యిందుకు నిదర్శనంగా ఉంటై అంతే కాదు నాటకాల్లోనూ కావ్యాల్లోనూ, మధ్యలో కొన్ని భావాల్ని చెప్పేతీరు ఒక మినీ కవితగా బయటికి తియ్యవచ్చు."** అని అద్దేపల్లి రామమోహనరావు గారన్నారు.

అంతేగాక 'మృచ్ఛ కటికం'లో ఒక పద్యం ఉదాహరణగా చూపించారు.

**"చావులో, దరిద్రంలో**
**చావే నయం, దరిద్రం కంటె**
**ఆ సమయంలో మాత్రమే దు:ఖమిస్తుంది చావు**
**చచ్చే దాకా దు:ఖమిస్తుంది దరిద్రం"**[8]

'ఉమర్‌ఖయ్యాం రుబాయిలు, గాలీబ్ గీతాల్లాంటి ఉర్దూ కవితలు మినీ కవితలే. గురజాడ నుండి వచ్చిన ఆధునికి కవిత్వంలో కూడా అనేక మినీ కవితల్ని గుర్తించ వచ్చు'. అని అద్దేపల్లి వారన్నారు. ఉదాహరణకి గురజాడ

**"మనిషి చేసిన రాయి రప్పకి**
**మహిమ కలదని సాగి మొక్కుడు**
**మనుషులకంటే రాయిరప్పలకన్న**
**కనిష్టంగా చూస్తావేల బేల?"**

ఈ ఆధునిక పద్యాన్ని మినీకవిత అని అద్దేపల్లి రామమోహనరావు భావించారు.

ఇప్పటి వరకు అద్దేపల్లివారు పేర్కొన్న అంశాలలో మినీకవిత వుందన్నారు. కాని రంగారావుగారు ఈ అభిప్రాయాల్ని ఖండించారు.

"మినీకవిత" అనగానే సాధారణ పాఠకులకు గుర్తుకు వచ్చే లక్షణాలు రెండు.

1. సాధారణంగా పదిపన్నెండు లైన్లలోపు వుండటం
2. చమత్కారం ఈ రెండూ మాత్రమే మినీకవితకు ముఖ్యలక్షణాలుగా సాధారణ పాఠకులే కాదు కొందరు ఆరితేరిన విమర్శకులు కూడా బావించి పప్పులో కాలు వేస్తున్నారు. ఈ రెండు లక్షణాలు మినీకవితకు అతి సాధారణమైనవి మాత్రమే. ఈ రెండింటినే దృష్టిలో పెట్టుకుని శతక పద్యాలను, పాటలను, చాటువులను ముక్తకాలను, టుమ్రీలను మినీకవితలుగా కొందరు అపోహపడుతున్నారు". అని రంగారావుగారు భావిస్తూ అద్దేపల్లి వారి అభిప్రాయాలను వ్యతిరేకించారు.

"1935వ సంవత్సరములోనే శ్రీశ్రీ "ఆః" అనే తొలి మినీకవితను రాయగలిగాడు. దాదాపు అర్ధ శతాబ్దం ముందు కాలాన్ని దర్శించగలిగాడు శ్రీశ్రీ. సంక్షిప్తతలోనూ, "నవ్యబందురశైలి" లోనూ నూతన శీర్షిక నిర్ణయ విధానం లోనూ ఇంకా ఏ ఇతర లక్షణాలను బట్టి చూసినా ఆ కవితను మనం ఉత్తమమైన మినీ కవితగానే బావించ వచ్చు." అని రంగారావుగారు అన్నారు ఉదాహరణకు "ఆః" అనే మినీకవిత

**"నిప్పులు చిమ్ముకుంటూ**
**నింగికి నేనెగిరిపోతే**
**నిబిడాశ్చర్యంలో నీరు**
**నెత్తురు కక్కుకుంటూ**
**నేలకు నేరాలిపోతే**
**నిర్దాక్షిణ్యంగా నీరే"**

ఈ మినీకవిత రాసేటప్పటికి "మినీకవిత" అనే ప్రక్రియ సాహిత్యంలో ప్రవేశించలేదు. కాని కవిత మాత్రం రాయబడింది, మినీకవితా లక్షణాలను ఆపాదించు కున్నది కావున మినీకవిత అంటున్నారు. మినీకవిత ప్రారంభదశను బట్టి చూస్తే ఇది తొలి మినీకవితగా భావించకూడదు.

రంగారావుగారు 1980 ఏప్రిల్‌లో రాసిన తొలి వ్యాసం లోనే మినీకవితా లక్షణాలను వివరించారు. ఈ వ్యాసం సాహిత్య ప్రపంచంలో సంచలనం సృష్టించింది అని స్పందన సాహితీ సమాఖ్యవారన్నారు. అవి మూడు వున్నాయి.

1. "సంక్షిప్తత" అవసరం లేని పదాలుగాని, భాషాడం బరంగాని వుండకపోవటం.
2. "నవ్యబందురశైలి" ఒక మినీకవితలో కవివాడిన ఏ పద్యాన్నయినా తీసేసి మరింకో పదంతో మనం పూరింప లేనిది. ఒక వేళ అలాచేస్తే కవితలో అర్థం సహజంగా తగ్గిపోవడంగానీ ఒక్కోసారి పూర్తిగా సారహీనం కావడం గానీ జరగగలదన్న మాట. అంటే అంత ఖచ్చితమైన పదనిర్మాణం సమగ్ర మైన మినీకవిత కలిగి వుంటుందన్న మాట. దీనినే నవ్యబంధురశైలి అంటున్నారు.
3. "చమత్కారం" చమత్కారమంటే అది ఏదో హాస్యానికి సంబంధించింది మాత్రమే అని అను కోకూడదు. అలా అనుకుంటే చమత్కారం యొక్క అర్థాన్ని చాలా సంకుచితంగా ఆలోచించినట్లవు తుంది. చమత్కార మంటే హృదయానికి సంబం దించిన అనుభూతిని కలిగించే లక్షణం" అని రంగారావు గారు మినీకవితా లక్షణాలను నిర్దేశిం చారు.

సంక్షిప్తతకు నిదర్శనం - చంద్రసేన్ "కంటితెలివి"

**"కన్ను తెరిస్తే జననం**
**కన్ను మూస్తే మరణం**
**రెప్పపాటే కదా ఈ ప్రయాణం"**

ఈ కవితలో వున్న పాదాలు మూడు. ఇందులో కవి మనిషి జీవితాన్ని నిక్షిప్తం చేశారు. కన్ను తెరిచాడంటే జన్మించాడని, కన్ను మూసాడంటే మరణం అని రెప్పపాటే ప్రయాణం అన్నారు. జీవితం క్షణికమైనదని అర్థం. కన్ను మూయడానికి, తెరవడానికి మధ్య రెప్పపాటు కాలమే అని జీవితం విలువని తెలియచేశారు. పుట్టుకకు, చావుకు మధ్య సామ్యం క్షణం పాటేనని అన్నారు.

ఇందులో జననం ఆనందాన్ని కలిగిస్తుంది. రెప్పపాటు కాలంలో జీవిత ప్రయాణం వుందన్నారు. 'కంటితెలివి' అని పేరు పెట్టడంలో కొత్తదనం వుంది. తెలివిగల కన్ను అంటే జ్ఞాననేత్రంగా భావించాలి.

మూడు పాదాల మినీకవితయైన ఇందులో నూరేళ్ళ జీవితం చూడవచ్చు. ఈ కవిత "సంక్షిప్తత"కు ప్రాణం పోసింది.

2. "నవ్యబంధురశైలి" రంగారావు రావి 'పద్మవ్యూహం'

**"షేర్‌మార్కెట్లో**
**సవ్యసాచివైతే**
**దూకు!**
**అభిమన్యుడివైతే**

**అటుపోకు"**

ఇందులో భావానికి తగ్గ పదాలే వున్నాయి. ఈ పదాలకు ఇతర పర్యాయ పదాలు పనికిరావు. ఈ మినీ కవితలో ఏ పదాన్ని తీసివేయడానికి వీలులేదు. మరోపదం అదనంగా పెట్టాల్సిన అవసరం లేదు. "పద్మవ్యూహం" అనే పేరు పెట్టడంలో ఛేదించడానికి వీలులేని పద బంధం వుందని ధ్వని.

3. "చమత్కారం" : రంగారావు రావి

**"ఆశ్చర్యం ఎంటో తెలుసా!**
**ఆ అందాల చుక్క**
**ఆ సన్నని యువకుడు**
**అలాగే చూచుకుంటున్నారు తప్ప**
**ఒకటి కావటం లేదు"**

ఈ కవిత వర్షం చినుకు ఆధారంగా సాగింది. కవిత లోనే ఆశ్యర్యం వుంది. వర్షం చినుకు పడుతూనే వుంటుంది కాని అది రెండుగా విడిపోతుంది. ఒకదాని నొకటి చూస్తున్నట్లుగానే అనిపిస్తుంది కాని ఒకటికావటం లేదు అనడంలో ఆశ్యర్యం వుంది. హృదయానికి సంబంధించిన భావం వుంది.

## మినీ కవిత్వం - రావిరంగారావు కృషి :

రావి రంగారావుగారు మినీకవితను "మైత్రీకవిత" "MICRO POETRY" అన్నారు.

శ్రీ కొల్లూరి సంపాదకత్వాన 1980వ సంవత్సరంలో "మినీకవితా విప్లవం" అనే పేరుతో రెండు వందల మంది కవుల మినీకవితలతో ఒక సంపుటి వెలువడింది. ఈ సంపుటిలో వచ్చిన మినీకవితలు దాదాపుగా యువకులు రాసినవి. ఇందులో రంగారావుగారి "బీరువా" అనే కవిత ప్రచురించారు.

రావి రంగారావుగారు ఇతర విమర్శకుల కన్నా ముందే 1980 ఏప్రిల్ భారతిలో చాలా స్పష్టమైన అవగాహనతో "మినీకవిత" అనే వ్యాసం రాశారు. ఆ తరువాత "గుడ్ మార్నింగ్" మినీకవితా సంపుటిని మే, 1981వ సంవత్సరంలో ప్రచురించారు. ఇందులో నలభై నాలుగు మినీ కవితలు వున్నాయి.

"అగ్గిపెట్టె" ఇది రజతోత్సవ సంచికలోని భాగం. 1995వ సంవత్సరంలో వచ్చింది. దీనిలో అరవై ఐదు మినీ కవితలున్నాయి.

మొత్తం రంగారావుగారు రాసిన మినీకవితలు నూట తొమ్మిది వున్నాయి.

రంగారావుగారు రాసిన వ్యాసాలు పదమూడు వున్నాయి. అవి కూడా మార్చి 1999లో మినీకవిత శిల్ప సమీక్ష" అనే వ్యాస సంపుటిని వెలువరించారు. అందులో రంగారావుగారు మినీకవితా లక్షణాలను, వికాసాన్ని, ఆ ప్రక్రియ ప్రారంభదశ నుండి ఈనాటికీ వస్తున్న మార్పులను వ్యాస సంపుటిలో సమగ్రమైన విషయాలు స్పష్టంగా వివరించారు.

మినీకవితలపై పాఠకుల విశేష ఆదరణ చూపుతున్న తరుణంలో మినీకవిత ప్రదర్శనలను విస్తృతం చేసే పథకాల్ని పలు సాహిత్య సంస్థలు ప్రారంభించాయి. ఆంధ్ర సాహిత్య చరిత్రలోనే ముందుగ విజయవాడలో "విజయ సాహితీ" అనే సంస్థ నిర్వహించింది. ఆగష్టు 17, 18 తేదీలలో 1980లో మినీకవితా ప్రదర్శనను ప్రయోగ పూర్వకంగా "విజయసాహితి" విజయం సాధించింది.

రెండవసారి ఫిబ్రవరి, 8వ తేదిన 1981 బందరు శ్రీ ముట్నూరు కృష్ణరాయపుర మందిరంలోనే ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో మినీకవితా ప్రదర్శన "స్పందన" సాహితీ సమాఖ్య ఏర్పాటు చేసింది, విజయ వాడలో, బందరులో నిర్వహించిన ప్రదర్శనలు పాఠక లోకాన్ని విశేషంగా ఆకర్షించగలవనటంలో ఏవిధమైన సందేహం లేదని మరోసారి తెలిసింది. తరువాత అవని గడ్డ, నాగాయలంక, కడప, తిరుపతి, విజయనగరం మొదలైన ప్రదేశాలలో ఈ ప్రదర్శనలు జరిగాయి. ఈ ప్రదర్శనలలో రంగారావుగారు పాల్గొన్నారు. మినీకవిత ఉన్నతికై

రంగారావుగారు విశేషకృషి చేసినారు. ఈనాటికీ చేస్తునే వున్నారు.

## మినీకవిత - రంగారావుగారి ప్రయోగాలు :

రంగారావుగారు వ్యాసాలలో మినీకవితల్ని కొన్ని ప్రయోగ పూర్వకంగా చూపించారు. "గుడ్‌మార్నింగ్" లోని టైటిల్ కవిత బహుళార్థ సాధక కవిత దీనిని ముగ్గురు కవులు మూడు విధాలుగా వివరించారని కవి చెప్పుకున్నారు.

**"ఆకాశం ఇచ్చింది - ఆకుల్ని :**
**చీకటి తెచ్చింది - వక్కల్ని :**
**వెన్నెల కలిపింది - సున్నం :**
**తాంబూలం వేసుకొంది - సముద్రం -**
**పొద్దున్నే పలకరించాడు - భానుడు నవ్వుతో,**
**సముద్రమూ నవ్వింది - పండిన నోటితో."**

1. కవితలో ప్రకృతి వర్ణన ఉండి. చీకటి తరువాత ఉదయం వేళను గురించి కవి చెప్పాడు. చాల అందమైన భావకవిత్వం ఇది ఉదయ సూర్యుని నుండి వచ్చిన అరుణకాంతులు సముద్రం మీద పడి ప్రతిఫలించిన సన్నివేశం. సూర్యుడు, సముద్రం పరస్పరం నవ్వుకుంటూ "గుడ్ మార్నింగ్" చెప్పుకుంటున్నట్లు ఇందులో వర్ణింప బడింది. తాంబూలం లోని ఆకు, వక్క, సున్నం లాగా ఆకాశం, చీకటి, వెన్నెల సముద్రం నోటిలో ప్రతిబింబ రూపంలో కలిశాయి. తాంబూలం వల్ల కలిగిన అరుణిమగా సముద్రంలో పడిన ఉదయ కాంతి భావింపబడింది.

2. ఉదయం అభ్యుదయానికి గుర్తు. ఆకులంటే సుకుమార హృదయం కలవాళ్ళు. వక్కలంటే ధైర్యం గల గట్టి గుండెకలవాళ్ళు. సున్నమంటే అన్యాయాన్ని సహించలేని ఉద్రిక్త మనస్తత్వం కల వాళ్ళు. ఈ మూడు రకాల వాళ్ళూ సజ్జనులే. తాంబూలంలోని ఆకు, వక్క, సున్నం లాగ వీరంతా ఒక్కటిగా కలిసిననాడు దేశంలో అభ్యుదయం సాధింపబడుతుంది. ఇలా ఇందులో ప్రగతి శక్తుల ఐకమత్య అవసరం గూర్చి చెప్ప బడింది. ఈ కవితలో సామాజిక స్పృహ ఉంది.

3. సముద్రం ప్రజలకు గుర్తు జన సముద్రం అని సహజంగా అంటూ వుంటాము. సూర్యుడు విప్లవానికి గుర్తు. విప్లవం వల్ల జనం హర్షించడం జరుగుతుంది. నోరు ఎర్రబడాలంటే ఆకులు, వక్కలు, సున్నం బలికాక తప్పదు. అలాగే విప్లవం రావాలంటే రకరకాల వ్యక్తులు తమ జీవితాలను త్యాగం చేయక తప్పదు.

ఒకే కవితను ముగ్గురు కవులు మూడు రాకలైన భావాలను తెలిపారు. ఒకో వ్యక్తి ఆలోచనా సరళి ఒకో విధంగా వుంటుందనడానికి నిదర్శనం ఈ కవిత. అందుకే ఇది బహుళార్థ సాధక కవిత అయినది.

ఈ కవితలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి. వీటిని మానసిక శాస్త్ర దృష్టితో రంగారావుగారు పరిశీలించారు.

"విద్యా మనశ్శాస్త్రంలో విద్యార్థుల మూర్తిమత్వ లక్షణాల్ని తెలుసుకోటానికి విద్యావేత్తలు కొన్ని కార్డుల మీద సిరామరకల్ని వుంచుతారు. ఆ మరకల్ని చూచి విద్యార్థులు, అవి ఎలా కనిపిస్తున్నాయో వ్యాఖ్యానం చేస్తారు. ఒకడికి అందమైన వృక్షం కనిపిస్తే మరొకడికి జుట్టు విరబోసుకున్న రాక్షసుడు కనిపించవచ్చు.... ఇలా విద్యార్థులు చెప్పుంటే వాటిని జాగ్రత్తగా రాసుకొని వాళ్ళ మూర్తిమత్వ లక్షణాల్ని విదావేత్తలు శాస్త్రీయంగా విశ్లేషిస్తారు. అలాగే మూర్తిమత్వ లక్షణాల్ని పరిశోధించటానికి ఈ బహుళార్థ సాధక కవితలెంతో సహకరించగలవు" అని రంగారావు గారు అన్నారు.

రంగారావుగారు 'మినీకవిత' లోని సంక్షిప్తత గురించి పరిశీలించి ప్రయోగం ద్వారా చూపించారు.

**"బలవంతుడ నాకేమని**
**పలువురితో నిగ్రహించి పలుకుట మేలా**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

**బలవంతమైన సర్పము**
**చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ!"**

ఇందులో సంక్షిప్తత లేదు. సంక్షిప్తత అర్థం కావడానికి మార్చి చూపించారు.

**"బలవంతుణ్ణని**
**గర్విస్తావా**
**సర్పాన్ని**
**చలి చీమలు చంపుతాయ్"**

"శతక పద్యంలో ఓ డజను పదాలున్నాయిగాని సంక్షిప్తత కోసం మార్చి వ్రాసిన దీనిలో ఐదు మాటలే వున్నాయి. మాటల సంఖ్య బాగా తగ్గినా భావ ప్రకటనకు లోటు లేదు అని రంగారావు గారు సంక్షిప్త రూపాన్ని ప్రయోగ పూర్వకంగా చూపారు.

"టుమ్రీలలో అంత్య ప్రాసలతో పాటు లయ కూడా వుండవచ్చు. కాని మినీ కవితలో అంత్యప్రాసలతో పాటు లయ కూడా వుండాల్సిన నియమం లేదు. ఎక్కడైనా కొన్ని మినీకవితల్లో లయ కన్పిస్తుంటే అది అనుకోకుండా సహజంగా వచ్చిందై వుంటుంది" అని రంగారావుగారు మల్లిక్ రాసిన టుమ్రీ ఉదాహరణగా చూపించారు.

## రావిరంగారావు మినీకవితల వస్తు రూప విశ్లేషణ:

"గుడ్‌మార్నింగ్" మినీ కవితలలో సామాజిక దృక్పథం వుంది. వ్యంగ్యంగా వున్న కవితలు కొన్ని రాజకీయ దృక్పథంతో వున్న కవితలు కొన్ని, సున్నితంగా బోధించిన కవితలు కొన్ని, గంభీరత్వాన్ని ఆపాదించుకున్న కవితలు కొన్ని వున్నాయి. మినీ కవితకు రంగారావుగారు చెప్పిన లక్షణాలన్నీ ఈ మినీ కవితలలో వున్నాయి.

"అగ్గిపెట్టె" ఇది రజతోత్సవ సంచికలో భాగంగా వచ్చింది. ఇందులో అరవై ఐదు మినీ కవితలు వున్నాయి. ఈ మినీ కవితలలో సమాజంలో జరిగే అవినీతి, అన్యాయాలను వ్యతిరేకిస్తూ సమసమాజం కోసం ఆరాటపడి రాసిన మినీకవితలు ఇవి.

"కాపలా " అనే మినీ కవితలో

**"డబ్బు**
**దేవుడయ్యేసరికి**
**ఇనుము**
**పెట్టయింది**
**రాయి**
**గోడయింది**
**చెక్క**
**తలుపయింది**
**చివరికి**
**ప్రాణం**
**కుక్కయింది."**

మనిషి ప్రాణం డబ్బు చుట్టూ ఏ విధంగా తిరుగుతుందో ఈ కవితలో చెప్పారు. ఇనుము పెట్టె కావడం, రాయి గోడ కావడం, చెక్క తలుపు కావడం డబ్బు కోపమే! అవి ప్రాణం లేనివి, బుద్ధి లేనివి డబ్బు డబ్బు కోసం అట్లా అయ్యాయి. ప్రాణం వున్నా బుద్ధి వున్నదనుకున్న మనిషి కూడా కుక్కలా మారిపోయి డబ్బుకి కాపలా కాస్తున్నాడు. డబ్బు కోసం మనిషి చేసే దుర్మార్గాలు అతని బలహీనతను తెలియచేస్తున్నాయి.

"చట్టం" అనే మినీ కవితలో

**"క్రూర మృగాల్ని**
**బంధించామనుకుంటుండగానే**
**పారిపోతున్నాయి**
**పన్నిన వలకు**
**అన్నీ కన్నాలే"**

ఈ కవితలో చట్టం అవినీతి పరులకు చుట్టం అన్న విషయం స్పష్టమవుతుంది. నిజాయితీపరులు క్రూర మృగన్ని బంధించిన అవినీతి పరులు ఏదో విధంగా తప్పిస్తారు. పన్ని వలకు అన్నీ కన్నాలే అనడం నేటి చట్టం తీరును దుయ్యబట్టారు. 'అగ్గిపెట్టె' మినీ కవితలలో నేటి సమాజం స్థితిని వివరించారు. సమసమాజం ఏర్పడాలన్న భావన కవిలో కనిపిస్తుంది.

❀ ❀ ❀

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

# మినీ కవిత్వం

- **డా॥ శ్రీపాద సీతామహాలక్ష్మి సత్యవతీ పేరమాంబ**
పాఠశాల సహాయకురాలు, తెలుగు
శ్రీరామారెడ్డి ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)
అనపర్తి (మం), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**"ఉదయంతు శతాదిత్యాః**
**ఉదయం త్వింవదవశ్శతం**
**నవినా కవి వాక్యేన**
**నశ్యత్యాభ్యంతరం తమః॥"**

వంద సూర్యులు ఉదయించుగాక ! వంద చంద్రులు ఉదయించుగాక! కాని ఒక్క కవి వాక్కు వల్లనే అజ్ఞానమనే చీకటి నశింపగలదు. విశ్వశ్రేయః కావ్యమ్" విశ్వానికి శ్రేయస్సును కూర్చేది కావ్యం అనినన్నయ అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద పెద్ద కావ్యాలు చదివే సమయం, తీరిక ఎవరికీ ఉండడం లేదు. అందుకే "రమణీయార్ధ ప్రతి పాదక శబ్దః కావ్యమ్" అన్నట్లుగా చిన్న చిన్న పదాలతో ఎంతో రసవత్తరంగా కూర్చబడేవి మినీకవితలు. "అల్పాక్ష రంబుల అనల్పార్ధంబు' అన్నట్లుగా శబ్ద చమత్కారం, అర్ధ చమత్కారం, శబ్దార్ధ ఉభయ చమత్కారం ప్రస్ఫుట య్యేలా చిన్న చిన్న పదాలతో ఎంతో రసవత్తరంగా కూర్చ బడేవి మినీకవితలు.

"మినీకవితలు ముక్తకాలవంటివి. ఇదే ఒక ప్రక్రియ, ఇదే ఒక ముగింపు అంటే నేనొప్పుకోను. ఇది అభ్యాసానికి పనికివస్తుందని నేననుకుంటాను. ఇందులో సమాజ స్పందనలను పూర్తిగా ప్రతిఫలించడానికి వీల్లేదు. వీటి ద్వారానే ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కష్టం" అని కుందుర్తి వారు అభిప్రాయపడ్డారు.

"మినీ కవిత్వమున ఏదో ఒక భావమును చెప్పుటకు వీలుంటుందే కాని, రసానందమును కలిగించు గుణము ఉండదు" అని దివాకర్ల వారి అభిప్రాయం.

"చరణాల్ని బట్టి కాకుండా భావక్లుప్తతను బట్టి మినీ కవిత్వాన్ని నిర్ణయించాలి" అని డా॥ దాశరధి గారు అన్నారు.

"ఇవి మినీ కవితలే కాదు, సౌదామినీ కవితలు. మెరిసేది క్షణం సేపే అయినా గుర్తుంటుంది చాలా కాలం" అని డా॥ సి.నా.రె. ఒక సందర్భంలోను,

**"మినీ కవిత ఆయుష్షు మెరుపంత**
**కాని అది ప్రసరిస్తుంది కాలమంత।"** అని మరో సందర్భంలోను చెప్పడం జరిగింది.

"మినీ కవిత్వం ఈనాడు ఒక చారిత్రక అవసరం" అని ఆరుద్ర గారు చెప్పారు.

"నిజమైన మినీకవిత చదివిన తర్వాత చాలా సేపు ఆలోచింపజేస్తుంది. చెప్పదలచుకున్న భావాన్ని సూటిగా చెప్పక, భంగ్యంతరంగా చెప్పి హృదయం మీద ఎక్కువ ముద్ర వేస్తుంది" అని డా॥ అద్దేపల్లి రామ్మోహనరావు నిర్వచించారు.

"క్లుప్తత, గూఢత, ఆప్తత ఉండేది మినీ కవిత్వం లోనే"నని అలిశెట్టి ప్రభాకర్ గారన్నారు.

సామాజిక స్పృహ మినీకవితకు మూలధాతువుగా ఉంటుంది. ఆ స్పృహే మెరుపు. దానితోనే కవిత చదివే పాఠకుడికి దారి కనిపించడమో, కళ్ళు బైర్లు కమ్మడమో జరిగిపోతుంది.

మన ఉపనిషత్తులు ఎంతో గొప్పవి. అవి హిందువును గొప్ప హిందువుగా నిలబెడతాయి. ముస్లిమ్‌ను గొప్ప ముస్లిమ్‌గా నిలబెడతాయి. క్రైస్తవుని గొప్ప క్రైస్తవునిగా నిలబెడతాయి. తాత్త్వికుడిని గొప్ప తాత్త్వికుడిగా నిలబెడ తాయి. నాస్తికుడిని గొప్ప నాస్తికుడిగా నిలబెడతాయి. అందుకే తప్పనిసరిగా అందరు ఉపనిషత్తులు చదవాలి. ఇవి చదవమని అంటే ఎవరు చదువుతారో చదవరో మనకు తెలీదు కాని డా. చిలకమర్తి దుర్గా ప్రసాద్ గారి ఈ మినీ కవిత మాత్రం చదివి తీరుతారు.

**"'అహం',** అన్నారు ఆదిశంకరులు
**'సో-హం',** అన్నారు రామానుజులు
**'దాసో-హం'** అన్నారు మధ్వాచార్యులు
అక్షరాలు పేర్చారు అర్థాలు మార్చారు
ఆ పేర్పు ఆ మార్పు ఆ నేర్పు
అర్థం కావాలంటే ఉండాలి కొంత ఓర్పు
ఉపనిషత్తులు చదవండి, ఉత్తమ గతులు పొందండి॥"

ప్రస్తుత విద్యార్థుల గురించి చెప్పాలంటే చదువుకునే వారికంటే చదువుకొనేవారే ఎక్కువయ్యారు. దానిని డాక్టర్ చిలకమర్తి దుర్గాప్రసాద్ గారు

**"అర్హత గల అధ్యాపకులొకచోట
అర్హులైన విద్యార్థులు వేరొక చోట
అందమైన సేలరీలు ఒక చోట
అడ్డమైన చాకిరీలు ఇంకొక చోట
చదువుకున్న వాడికన్న
చదువు కొన్న వాడే మిన్నగా
సరస్వతి సిగ్గుతో ఒదిగిపోతోంటే
లక్ష్మి చకచకా ఎదిగిపోతోంది॥ అన్నారు
ఇదే భావాన్ని అలిశెట్టి ప్రభాకర్ సూటిగా
"చేదునిజం చెప్పాలంటే
నేటి చదువులే
రేపటి చెదలు!!"** అన్నారు.

'కళ' అనేది దేవుడిచ్చిన వరం. ఇది ఎవరి సొత్తూ కాదు. మనం ఏ కళ నేర్వాలన్నా కొంచెమైనా సామాజిక స్పృహ ఉండాలి. భరతుడు 64 కళలున్నాయని చెప్పాడు. అయితే కళ సామాజికమా వైయక్తికమా అనే వాదాలున్నాయి. మన దేశంలో మొత్తం 64 కళలూ సామాజికమే.

**"కళ ఒకరి సొమ్ము కాదు।
కళ కళ లాడే ప్రతిభ వమ్ము కాదు!
కలతల్లేకుంటే
కన్న కలలు కల్లలు కాకుంటే"**

అని డా॥ రామడుగు వేంకటేశ్వరశర్మగారు తొలకరి మెరుపులు అనే మినీకవితా సంపుటిలో వివరించారు.

**"విద్యార్థుల ఎగుమతి
నిరుద్యోగుల దిగుమతి
చేయగల రేవులు
యూనివర్శిటీలు"** అని శ్రీ అలిశెట్టి ప్రభాకర్ వ్రాశారు.

అత్తాకోడళ్ళు బాగానే ఉంటారు కాని, మధ్యలో కల్పించుకున్న వాళ్ళు పిండి గుండవుతారని శ్రీ అసురాజేంద్ర తన కవితలో అన్నారు.

**రోలు రోకలి అత్తాకోడళ్ళు
వారి పోట్లాట మధ్య
గుండయి పోయేది
వారిచుట్టూ గుంపుగా చేరినవాళ్ళే!"** అని అంటే చిలకమర్తి వారు కోడికి, కోడలికి సామ్యం చెబుతున్నారు.

**"ఆడ బ్రతుకు కోడి బ్రతుకు ఒకటేనేమో
ఇద్దరూ బలి కావలసినదే
ఎటొచ్చీ ఒకటి అత్తకు
మరొకటి కత్తికి !"
చిలకమర్తి వారే మరోచోట పెళ్ళయ్యాక స్త్రీ
గాలిపటంతో సమానమంటున్నారు
"పెళ్ళికి ముందు విహంగం
పెళ్ళయ్యాక పతంగం
కట్టారు తాళి శ్రీవారు
ఆడిస్తోంది అత్తగారు"।**

పువ్వులోని సువాసన, మనిషిలోని ప్రతిభ ఎంత దాచినా దాగవు. అదే మాదిరిగా మురికిగుడ్డలో చుట్టినా మాణిక్యానికి ఉన్న విలువ తరిగిపోదు. గొప్పవాడు ఎటువంటి ప్రాంతంలో ఉన్నా అతని కీర్తి పరిమళాలను వెదజల్లుతూనే ఉంటుంది. దీనినే రామడుగు వారు

**"మసి గుడ్డలో చుట్టినా**
**తరిగిపోదు మాణిక్యానికి స్ఫూర్తి!**
**మట్టి గుడిసెలోకి నెట్టినా**
**తరలిపోదు మహాత్మునికి కీర్తి!"** అంటున్నారు.

ఆవులు, గేదెలు గడ్డితిని పాలను ఇస్తాయి. ఎంత చిత్రమంటే నెలకు జీతం సక్రమంగా వస్తున్నా కూడా గడ్డి తినడానికి (లంచానికి) ఆశపడుతున్నాం మనం !

**"గడ్డితిని కురిపిస్తాయి**
**పసరాలు గుమ్మ పాలసిరులు**
**కమ్మగా పొందుతూనే నెలసరులు**
**కర్తవ్య నిర్వహణలో**
**గడ్డి కరుస్తారేం నరులు"!!**

అని రామడుగు వారు ప్రశ్నిస్తున్నారిక్కడ. సమాజానికి పట్టిన రుగ్మతలలో అవినీతి ఒకటి విధి నిర్వహణకు మించిన దేశసేవ ఏముంటుంది? ఎవరి విధి వారు సక్రమంగా నిర్వహిస్తే సమాజం ప్రగతిపథంలో నడుస్తుంది. అసలు ప్రతి మనిషి నలుగురితో కలిసిమెలసి బ్రతకడం నేర్చుకోవాలి. వాడని ఇనుపవస్తువుకి తుప్పు పట్టినట్లే నలుగురిలో మెలగలేని నరుడికి ముప్పు వస్తుందని హెచ్చరిస్తున్నారు రామడుగు వారు.

**"వాడకం లేకపోతే**
**ఇనుప వస్తువుకైనా**
**పడుతుంది తుప్పు**
**నలుగురిలో మెలగడం లేకపోతే**
**ఎంతటి నరుడికైనా**
**వస్తుంది ముప్పు"!!**
**ఇదే విషయాన్ని చిలకమర్తి వారు**
**"మనిషి చేసిన లోహయంత్రం**
**వాడకుంటే అరుగుతుంది**
**దేవుడిచ్చిన దేహయంత్రం**
**వాడకుంటే తరుగుతుంది"** అన్నారు.

రాజకీయనాయకుడి గురించి మనందరికీ తెలిసినదే! అయితే శబ్ద చమత్కారంలో చిలకమర్తి వారు మూడు పంక్తుల్లో తెలియజేశారు.

**"ఎలక్షను' ముందు 'తూనీగ'**
**'ఎలక్షను'లో 'జోరీగ'**
**'ఎలక్షను' అయ్యాక 'కందిరీగ' ।"**

అతి పరిచయం వల్ల లోకువతనం వస్తుందని, ఏదైనా తగుపాళ్ళలోనే ఉండాలని శ్రీ అసురాజేంద్ర గారు.

**"ఉడికే పప్పుకు**
**ఉప్పుతో స్నేహ మెక్కువైతే**
**పప్పు బతుకు**
**పెంటపాలువతుంది"** అని చెప్పారు.

శ్రీమతి పి.వి.ఎల్. సుజాత 'గాలివాటం' అనే శీర్షికన ఎలక్షన్ల ముందర వేసే రోడ్లను గురించి ఇలా అన్నారు.

**"ఓట్ల కోసం వేసిన**
**రోడ్లు గాలివానకు**
**కొట్టుకొని పోయాయి**
**'గాలివాటం' అంటే బహుశా ఇదేనేమో"**

'చుక్కేసు కొచ్చిన ఓటరు మీద కూడా చిలకమర్తి వారు చురక వేశారు.

**"చుక్క వ్రేలికి పెట్టడానికి**
**ఒక్కసారి చెయ్యిమ్మన్న అధికారితో**
**చుక్కేసుకునే వచ్చానని మత్తుగా**
**నొక్కి వక్కాణించిన ఓటరు!"**

పిల్లలు భగవంతుని స్వరూపాలు. వారి అమాయకత్వం ఎవరినైనా ఆకర్షిస్తుంది. 70, 80 సం॥ వృద్ధులు ఎక్కడున్నా జనమంతా వారి చుట్టూ చేరుతారు. ఎందుకంటే ఎన్నో అనుభవాలు, కష్టసుఖాల్లో పండిపోయిన వారి అనుభవాలు, సూచనలు ఎవరికైనా శిరోధార్యమే! దీనిని డా॥రామ డుగు వెంకటేశ్వర శర్మగారు. లోకాన్ని ఆకట్టుకొనేవి రెండు

**"పసివయసు అమాయకత్వం**
**పసిడి వయసు అనుభవతత్త్వం"** అన్నారు.

రామడుగు వారే మరోచోట

**"గుళ్ళో దేవుడికైనా తలవంచని వాడైనా**
**ఒళ్ళో పసివాని నవ్వుల కొదిగిపోక తప్పదు!**
**పసి కట్టాడది దేవుడు - అందుకే**
**బైఠాయించాడేమో, ఆ పసి(డి) కన్నుల్లో నవ్వు వెన్నెల్లో !!!"** అన్నారు.

ఎదుటివారు చేసిన పనిలో దోషాలను ఎత్తిచూపేవారు ఎందరో ఉంటారు. అందరి తప్పులు వెదికేవారు తమ తప్పును తెలుసుకోలేరు. "తప్పులెన్నువారు తమ తప్పు లెరుగరు" అని వేమన చెపినట్లుగా రామడుగు వారు.

**"ఎదుటి వారిపై నేరాన్ని**
**ఎత్తి చూపించేది ఒక్కవేలు**
**నీవైపు చూపేవి మూడు వేళ్ళు**
**అంతకు మించి**
**ఆత్మశోధనకు ఏముంది వీలు?"**

ఒక్కవేలు ఎదుటివారి దోషాన్ని చూపిస్తే, మిగిలిన మూడు వేళ్ళు మనవైపు తిరుగుతున్నాయి. అందుకే మనం హంసను ఆదర్శంగా తీసుకుందాం! హంస నీటిని వదలి పాలను స్వీకరించినట్లుగా మనం ఎదుటివారిలోని మంచిని స్వీకరిద్దాం....!

'అక్షర సూర్యుడు' అలిశెట్టి ప్రభాకర్' "సిటీలైఫ్" పేరుతో మినీ కవిత్వం వ్రాసి ఎంతో గుర్తింపు పొందిన కలం యోధుడు. ఆకలి, మహిళ, యువత ప్రభాకర్ కవితా ప్రధానాంశాలు. 'వేశ్య' అనే కవితలో శ్రీ ప్రభాకర్.

**"తను శవమై**
**ఒకరికి వశమై**
**తనువు పుండై**
**ఒకరికి పండై**
**ఎప్పుడూ ఎడారై**
**ఎందరికో ఒయాసిస్సై !!!"** అన్నారు.

పోరాటం అనే కవితలో శ్రీ ప్రభాకర్

**"పురుషాహంకార సముద్రం మధ్యన చిక్కి**
**తల్లడిల్లితే ఒక రమణీయ ద్వీపం**
**వరకట్న దురాచారపు**
**అంధకారంలో పోరేందుకు చిరుదీపం!"** అన్నారు.

వాస్తవికత ఎక్కువగా కనిపిస్తోందిక్కడ.

జీవహింస గురించి శ్రీ తుమ్మ రాజప్ప వ్రాసిన కవిత చూద్దాం..!

**"జీవ హింస మహాపాపం**
**వేదికపై ఉపన్యసించారు.**
**ఇంట్లో వంటకం మాత్రం**
**మాంసం లేకుండా వండరు!"**

ఈ అనంత కాలగమనంలో ఏవి విలువ గలవి అవుతాయో మనం ఊహించలేం. చిలకమర్తి వారు 'విలువ' అనే శీర్షికలో ఇలా తెలియజేస్తున్నారు.

**"పని ముట్టుకున్నవాడికే తెలుస్తుంది**
**పనిముట్టు 'విలువ'!**
**కనిపెంచిన వాడికే తెలుస్తుంది**
**మమకారపు 'చలువ'!!**
**మడికట్టిన వాడికే తెలుస్తుంది**
**తడిబట్ట 'విలువ' !!"**

అక్షరాలు, అంకెలు కనిపెట్టి విద్యకు తొలిమెట్టు వేసిన గురువెవరో మనకు తెలీదు. అగ్గిని రగిలించి అన్నాన్ని ఉడికించే పద్ధతి నేర్పిన ప్రాజ్ఞుడెవరో కూడా తెలీదు. అడవులు పడగొట్టి సస్యశ్యామలంగా పంటలు పండించిన కృషీవలుడెవరో మనకు తెలీదు. చక్ర భ్రమణంతో శకట ప్రయాణం సాధించిపెట్టిన శాస్త్రి గారెవరో కూడా మనకు తెలీదు. ఇక సంగీత కచేరీల విషయానికొస్తే పాట పాడే గాయకుడు వినిపిస్తాడు, కని పిస్తాడు. కాని ఆ పాటకు తగ్గట్లు ప్రధానశ్రుతిగా పరిఢవిల్లే హార్మోనియం వినబడుతుంది. కాని కనబడదు. ఇలా ఎందరెందరో మహానుభావులు చాటునే ఉంటారు. ఈ అంశాన్ని రామడుగు వారు.

**"సంగీత సభలో నిర్విరామంగా మ్రోగే**
**హార్మోనియం ఎప్పుడూ వెనకే ఉంటుంది!**

**సమాజాభివృద్ధికి పాటుపడే**

**ఋషితుల్యులెప్పుడూ చాటునే ఉంటారు!!"....**

ఇలా పునాది వర్గాలెప్పుడూ చాటునే ఉండి సమాజాన్ని నిలబెడుతూనే ఉంటాయి. అనే సామాజికాంశం ఇందులో ధ్వనిస్తోంది.

శ్రీమతి నిర్మలా ఆత్మీయ 'ఆదర్శం' అనే కవితలో కరిగిపోతున్న దీపాన్ని, తరిగిపోతున్న రూపంతో పోల్చారు.

**ఓ దీపం కరిగిపోతూ**

**ఎందరికో వెలుగులనిస్తుంది!**

**ఓ రూపం తరిగిపోతూ**

**ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది!!**

పి.వి.ఎల్. సుజాతగారు ఆదర్శం బోధించడం కాకుండా చేసి చూపించాలంటున్నారు.

**"ఆదర్శం అంటే**

**అందరికీ బోధించేది కాదు!**

**ఆత్మ సంతృప్తి కోసం**

**అవలంబించేది"** అంటున్నారు.

ప్రస్తుత సమాజంలో ఎక్కడచూసినా కవిత్వం వ్రాసే వాళ్ళున్నారు. పుస్తకాలు కొత్తకొత్తవి అచ్చయి కనబడు తున్నాయి. కాని వీటిని రసజ్ఞతతో ఆదరించే పాఠకులు తక్కువగా కనబడుతున్నారు.రచన అచ్చయినంత మాత్రాన గర్వపడాల్సిన పనిలేదు. చక్కని విషయం ఉంటేనే రచన ఆదరించబడుతుంది. వ్రాసిన వారికి పేరు, ప్రఖ్యాతులు వస్తాయి. ఈ భావాన్ని రామడుగు వారు కవితలో బంధించారు.

**"అచ్చయినంత మాత్రాన రచనకు ఏం గొప్ప?**

**అచ్చమైన సరుకుంటేనే తప్పు!!"**

కవి ఎప్పుడూ చెరువులో చేపవంటివాడు. చేప ఎలా చెరువులోని మాలిన్యాన్ని తొలగిస్తుంటుందో అలా కవి సమాజంలోని మాలిన్యాన్ని తన కవితల ద్వారా ఎప్పటి కప్పుడు తొలగిస్తుంటాడు 'వకీలు' గురించి శ్రీ అనిశెట్టి ప్రభాకర్ చమత్కారంగా

**'న్యాయానికి ఏకీలు**

**కాకీలు**

**విరిచేవాడే వకలు!"** అన్నారు.

డా॥ చిలకమర్తి దుర్గాప్రసాద్ గారు దేశభక్తులు, మఠాధిపతులను గురించి చమత్కరించారు.

**"దేశభక్తులకు కొమ్ములొస్తే**

**దేశభుక్తులౌతారు !**

**మఠాధిపతులకు కొమ్ములొస్తే**

**ముఠాధిపతులౌతారు.**

చేసిన మేలు మరిచే కృతఘ్నుల గురించి శ్రీ అలిశెట్టి ప్రభాకర్ చిన్న పదాల్లో

**"గుడిసెలే మేడల్ని కడతాయి!**

**అయినా**

**మేడలే గుడిసెల్ని కొడతాయి!"**

అంటారు. ప్రపంచం ఎంత విచిత్రమైందో, భయపడే వాళ్ళని ఎంత భయపెడుతుందో చిలకమర్తి వారి మాటల్లో చూద్దాం...

**"ఈ ప్రపంచం చాలా విచిత్రమైంది!**

**భయపడితే భయపెడుతుంది!!**

**భయపెడితే భయపడుతుంది!! "**

**'మినీ కవితాశిఖరం'** అనదగ్గ శ్రీ అలిశెట్టి ప్రభాకర్ యువతకు ఇలా సందేశమిస్తున్నారు.

**"నిలబడు బలపడు!**

**సంతకాల మీద కాదు !!**

**సొంత కాళ్ళ మీద!!!"**

మనోధైర్యంతో గుండెను కాగడాగా చేసుకొని, ఆశ మన అస్త్రంగా, శ్వాస శస్త్రంగా, ఆశయం సారధిగా ముందుకు దూసుకుపోవాలి! శ్రీ ప్రభాకర్ మాటల్లో

**"నువ్వు వెలిగించాలనుకుంటే**

**నీ గుండే ఒక కాగడా !!'**

ఈ విధంగా మినీ కవిత నూతన సామాజికాంశాలతో వచ్చిన కొత్త ప్రక్రియ. తెలుగు మినీకవిత మూలాలు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

సంస్కృతంలో ఉన్నప్పటికీ తెలుగులో ఒక ప్రత్యేకతను సంతరించుకుని చివరకు ఒక ఉద్యమంగా రూపు దిద్దుకుంది.

"A Drop of Ink Makes hundred million think" అన్నట్లుగా ఒక్క సిరా చుక్కతో వెయ్యి మెదళ్ళకు పని చెబుతూ మినీ కవితా ప్రహసనం కొనసాగుతోంది. "కాదేదీ కవిత కనర్హం" అన్నట్లుగా మినీకవితలో సృశించని అంశ మంటూ ఏదీ లేదు. అక్షర శరాలను సంధించిన రామ బాణాలు మినీకవితలు.

రెండు పంక్తులు వ్రాసినా, 20 పంక్తులు వ్రాసినా అవి తగలాల్సిన గుండెకు తగిలితే చాలు. సాహితీ సముద్రాన్ని ఆపోశన పట్టిన వారు కూడా ఈ మినీకవితలు వ్రాస్తున్నారు. వారు కూడా ఆశ్చర్యపోయేటట్లుగా యువకులు మినీ కవితలు వ్రాస్తున్నారు. అందుకే 'మినీ కవిత' ఒక చారిత్రకాంశం. ఏ కవితను పట్టి చూసినా మాలలో దాగిన దారంలా, అంతర్లీనంగా సామాజిక స్పృహ ఉండడం మినీ కవిత విశిష్టత. ఈ మినీ కవితలనే (లఘు కవితలు) సీమటపాకాయలను యువకులు అద్భుతంగా పేలుస్తున్నారు.

"Food Comes and Goes
But
Idea Comes and Grows"

**ఉపయుక్త గ్రంథసూచి :**


1) తొలకరి మెరుపులు - డా॥ రామడుగు వేంకటేశ్వర శర్మ
2) భావవీణ - మాసపత్రికలు
3) సిటీలైఫ్ - అలిశెట్టి ప్రభాకర్
4) దినపత్రికలు
5) డా॥ చిలకమర్తి దుర్గా ప్రసాద్ గారి అంతర్జాల వ్యాసాలు


❊ ❊ ❊

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# తెలుగు భాషపై మాండలికాల పరిభాషల ప్రభావం

**యం. అనురాధ లక్ష్మి**
తెలుగు లెక్చరర్, ఎస్.కె.ఎస్.సి. డిగ్రీ కాలేజి,
కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

సుఖవంతమైన జీవనానికి ధనం ఎంత అవసరమో నిరంతర జీవన వ్యవహారానికి భాషాధనం కూడా అంతే అవసరం. భాష ద్వారా సామాజిక వైయుక్తిక పరమైన ప్రయోజనాలు పొందవచ్చు.

**భాషా ఉనికి :**

భాష సుమారు 25 వేల సం॥ల క్రితం మాత్రమే ఉద్భవించిందని భాషా శాస్త్రజ్ఞుల అభిప్రాయం. మానవుడు మొదట చేతి సైగల ద్వారా తరువాత చిన్న చిన్న ధ్వనుల ద్వారా తన భావాలను వ్యక్తం చేసేవాడు. తరువాత తరువాత ధ్వనుల సముదాయాల వల్ల భాష ఏర్పడింది. మానవుడు సమాజంలో మనుగడ సాగించాలంటే ఇతరులతో సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలి. వ్యక్తులు తమ భావాలను ఆలోచనలను, అభిరుచులను, ఎదుటి వారితో పంచుకోవాలన్నా, అలాగే ఎదుటివారి అభిప్రాయాలు, ఆలోచనలు, తాము గ్రహించాలన్నా ప్రధాన సాధనం భాష, సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అత్యంత అవసరమైన సాధనం భాష, కాబట్టి భాష లేకుంటే వ్యక్తి లేడు. వ్యక్తులు లేకపోతే సమాజమే లేదు. సమాజమే లేకపోతే మానవ మనుగడ గాఢాంధకారమవుతుంది. కనుక భాష అనేది మానవ మనుగడకు ఆయువు పట్టులాంటిది.

మేధావులు, తత్వవేత్తలు, సంస్కర్తలు, కవులు, చారిత్రకులు తాము గ్రహించిన వివిధ అంశాలను, భావితరాలకు అందించాలన్నా వాటిని నిక్షిప్తం చేయాలన్నా భాష ఒక్కటే ఆధారం. ప్రతి వ్యక్తి విద్యనార్జించాలంటే భాషే ప్రధాన మరియు చివరి సోపానం. విద్యకు మూలం సూత్రధారి కేవలం భాషయే. ఒక్క మాటలో చెప్పాలంటే విద్య ఉత్సవ విగ్రహం భాష దానికి మూల విరాట్టు వంటిదని పండితుల అభిప్రాయం.

**మాతృభాష ప్రాధాన్యత :**

ప్రపంచంలోని ప్రతి ప్రాంతంలోను ప్రతి జాతిలోను పుట్టిన బిడ్డకు మొట్టమొదటగా సృష్టిని పరిచయం చేసేది తల్లి. శిశువు శారీరక మానసిక అభివృద్ధికి మాతృమూర్తి కారణమవుతుంది. శిశువులు తల్లి ననుసరిస్తూ భాష నేర్చుకోవడం జరుగుతుంది. ఇలా నేర్చుకునే భాషనే మాతృభాష అంటారు. మాతృ భాషా సహాయంతోనే పరభాషలను నేర్చుకోవచ్చు. మాతృభాషను క్రింది విధంగా నిర్వచించవచ్చు.

"శైశవావస్థ నుండి మానవులు తమ హావభావాలను కార్య ఆలోచన ఆచరణాదులను రాగక్రోధాదులను ఏ భాషలో ఐతే యాదృచ్ఛికంగా వ్యక్తం చేస్తారో ఆ భాషే మాతృ భాష అనవచ్చు.

మరో విధంగా చెప్పాలంటే "నేర్చుకుంటున్నారనే స్పృహ లేకుండా అతి సులభంగా యాదృచ్ఛికంగా శిశువులు మొదట ఏ భాషనైతే తమ భావ వ్యక్తికరణకు భావగ్రహణతకు వినియోగించుకుంటారో ఏ భాషా సహాయంతో పరభాషలను అభ్యసించడానికి ప్రయత్నిస్తారో ఆభాషే మాతృ భాష.

ఏ భాష అయినా జాతి జాగృతికి కోసం అటు సామాజికంగా ఇటు విద్యా వ్యవస్తలో మాతృ భాష తన స్ధానాన్ని సుస్థిర పరచుకొని జాతి అభ్యున్నతికి దోహదం చేస్తుంది.

**తెలుగుభాషా ప్రాధాన్యత :**

తెలుగు భాష చాలా ప్రాచీనమైనది, శక్తివంతమైనది, ప్రాచీన కాలం నుండి తెలుగు భాషలో వివిధ భాషా పదాలు యాదృచ్ఛికంగా వచ్చి చేరుతూనే వున్నాయి. మొదట్లో సంస్కృత పదాలు, తరువాత ఉర్దూ పదాలు, అనంతరం ఆంగ్ల పదాలు అనేకం భాషలో వచ్చి చేరాయి.

ఎన్ని భాషా పదాలు వచ్చి చేరినా వాటిన్నింటిని తనలో కలుపుకొని ఎప్పటికప్పుడు తెలుగు భాష తన ఉనికిని ప్రత్యేకతను నిలుపుకుంటూ వస్తున్నది.

తెలుగు సాహిత్యం కూడా నిత్య నూతనంగా భాషిస్తున్నది. తెలుగు భాషలో వెలువడిన ప్రాచీన సాహిత్యమంతా దాదాపుగా సంస్కృత సాహిత్యం నుండి గ్రహించబడినదే. మూలం సంస్కృత సాహిత్యేమే అయినా తెలుగులో అవి ఎక్కువగా అనువాద సాహిత్యంగా కాకుండా స్వతంత్ర సాహిత్యంగా మలచబడ్డాయి. నన్నయ్య, తిక్కన్న, మొదలగు కవులు ఎన్నెన్నో కావ్యాలను రచించారు. ఈ కావ్యాలన్ని తెలుగు భాషా ఔన్నత్యాన్ని చాటి చెప్పాయి. కాని ఈ సాహిత్యమంతా కావ్య భాషలో రచించటం మూలంగా గొప్ప గొప్ప పండితులకే తప్ప సాధారణ అక్షర జ్ఞానం కలి గిన వారికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేక పోయింది. చివరకు పత్రికలు కూడా గ్రాంధిక భాషలోనే ప్రచురించ బడ్డాయి. దీని వల్ల ఆశించినంత ఫలితం లేకపోయింది. ఆ తరువాత గిడుగు రామమూర్తి పంతులు గారి వ్యవహారిక భాషోద్యమ ఫలితం కారణంగా పత్రికలన్ని వ్యవహార భాషలోనే ప్రచురించబడ్డాయి. అయితే ఇక్కడ కూడా కొంత సమస్యను ఎదుర్కొవలసి వచ్చింది. అది ఏంటంటే తెలుగు భాష ఒక్కటే అయినా పరిసరాలననుసరించి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క మాండలిక పరిభాషలున్నాయి. కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ, కళింగాంధ్ర ప్రాంతాల్లో మాండలిక భేదాలుండటం వల్ల, అలాగే యాసలతో కూడిన భాష వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికి ఆమోద యోగ్యమైన ప్రామాణిక భాషను ఏర్పాటు చేశారు.

ప్రామాణిక భాష అనగా ప్రమాణీకరించబడిన భాష దీనికి వివిధ మాండలికాల మధ్య అనుసంధానతను ఏర్పరుస్తూ స్థిరత్వ, సమగ్రత్వ, శాస్వతత్వాలను సాధిస్తూ సర్వ వ్యవహారాలకు సాహిత్య అవగాహణకు సహకరిస్తూ నిరంతరాభివృద్ధి మార్గంలో పయనించే భాష అని చెప్ప వచ్చు. కనుక ప్రామాణిక భాష మండలాల మధ్య సఖ్యతను చేకూర్చి, మాండలిక భాషలన్నింటిని ఏక త్రాటితో కూర్చడమే గాక, భాష ముక్కలైపోయి విడి విడి భాషలుగా రూపాంతరం చెందే ప్రమాదం నుంచి కూడా కాపాడ గలిగింది. సమాజంలోని వ్యక్తులను భాష ఆధారంగా శిష్టులని, శిష్టేతరులని వర్గీకరించవచ్చు, శిష్టేతరులకు సంబంధించినది మాండలిక భాష కాగా శిష్టులకు సంబంధించినది ప్రామాణిక భాష, శిష్ట జవ వ్యవహారంలో వుంటున్న కారణంగా దీనిని శిష్ట వ్యవహారిక భాష అని కూడా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రామాణిక భాష కావ్య భాష నుంచి వేరై 19, 20 శకాల నుండి తెలుగులో సర్వ సాహిత్య ప్రక్రియలకు వివిధ వ్యవహారాలకు నిరవధికంగా నిరంతరం సహకరిస్తూనే వుంది. ఇది మంచి పద్ధతే అయినప్పటికి మాండలిక భాషలు మరుగున పడి పోయే ప్రమాదం కూడా వుండేది. కాని తరువాత కాలంలో చాలా మంది రచయితలు, కథలు, కథానికలు, నవలలను వారి వారి మాండలిక పరిభాషల్లో రాస్తూ వారి భాషాభిమానాన్ని చాటుకుంటున్నారు. అంతే కాక వీటిని పాఠ్యాంశాలుగా నిర్ణయించటం కూడా ఆనందించ దగ్గ విషయమే. దీని మూలంగా విద్యార్థులకు వివిధ మాండలికాల గురించి తెలుసుకొనే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తెలుగును ద్విభాషగా చదివే విద్యార్థులకు వివిధ మాండలికాలను పరిచయం చేసినట్లువుచున్నది. ఒకప్పుడు మాండలిక పరిభాషలో మాట్లాడినా ఏదైనా రచన చేసినా వారిని చిన్న చూపు చూసేవారు. వారిని నాగరికత తెలిసిన వారిగా గుర్తించేవారు కాదు. అంతే కాక చలన చిత్రాలలో కూడా ఇదివరకు ఏదైనా హాస్య సన్నివేశాలలో హాస్యోక్తులుగా మాత్రమే మాండలిక భాషను పలికించేవారు. కాని నేటి చలన చిత్రాలలో చాలా వరకు మొత్తం చలన చిత్రాన్ని మాండలిక పరిభాషలతో నిర్మించడం ఆనందదాయకం. వీటి కారణంగా రాష్ట్రం నలుమూలలకు అన్ని మాండలిక భాషలు, వాటిలోని పదజాలం పరిచయమవ్వటం మూలంగా భాష అభివృద్ధి చెందటమే కాక వివిధ మండలాల్లోని సంస్కృతీ సంప్రదాయాలు, ప్రజల జీవన

విధానం, ఆహార నియమాలు, అలవాట్లు అందరికి పరిచయమవుతాయి. ఒకరి మాండలికాన్ని మరోకరు గౌరవించ గలుగుతారు. అంతే కాక భాష బేధాలు, ప్రాంతీయ బేధాలు కూడా సమసిపోయి ఒకరి పట్ల మరోకరికి గౌరవం కలుగుతుంది. మెల్లమెల్లగా "మేమే భాషా నాగరికుమ"న్న కొందరి భావన సమాజం నుండి దూరమవుతుంది.

కాబట్టి రచయితలందరూ వీలును బట్టి వారి రచనలను మాండలిక పరి భాషలలో రచించినట్లయితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అంతే కాక వివిధ మాండలిక పదాలకు, ప్రాంతీయ యాసలకు, వివరణ ఇచ్చే ప్రత్యేక నిఘంటువులను అందుబాటులోకి తెచ్చినట్లయితే అటు మాండలిక భాష ఇటు ప్రామాణిక భాష ఎల్లప్పటికి నిలిచి ఉంటాయి. భాషోపాధ్యాయులకు కూడా పరిచయాలు లేని ప్రాంతీయ యాసలను అర్థం చేసుకొని చక్కగా బోధించే అవకాశం కలుగుతుంది. ఎన్ని మాండలికాలున్నా, ఎన్ని యాసలున్నా తెలుగు భాష ఒక్కటే. మన మాతృ భాషను కాపాడుకోవడం మన కర్తవ్యం.

❁ ❁ ❁

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

# స్త్రీవాదం – ప్రధాన ధోరణులు

- ఓ. ధాత్రికుమారి
తెలుగు అధ్యాపకురాలు,
వై.ఏ. ప్రభుత్వ మహిళా కళాశాల, చీరాల.

"సమాజంలోనూ, కుటుంబంలోనూ, పనిలోనూ స్త్రీలు గురౌతున్న అణచివేత, దోపిడీకి సంబంధించిన అవగాహన (కలిగిపూడి) కలిగి ఉండి, ఈ పరిస్థితి మార్చ డానికి స్త్రీలు, పురుషులు చేపట్టే చైతన్యవంతమైన కార్య క్రమమే స్త్రీవాదం" - ఫెమినిస్ట్ స్టడీ సర్కిల్

## స్త్రీవాదం :

స్త్రీలకూ ప్రత్యేక హక్కులు, ప్రత్యేక గుర్తింపు, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కావాలనే తలంపుతో ప్రపంచవ్యాప్తంగా మేధావులైన అనేకమంది స్త్రీలు చేపట్టిన ఉద్యమాల ఫలితంగా స్త్రీవాదం రూపుదిద్దుకుంది. అంగ్లంలోని "Feminism" అనే పదానికి సమానార్థకంగా తెలుగులో స్త్రీవాదం అనే పేరు వచ్చింది. క్రీ.శ.1792లో మేరీ ఉల్బ్టన్ క్రాఫ్ట్ రచించిన "ది విండికేషన్ ఆఫ్ ది రైట్స్" అనే గ్రంథంలో మొదటగా స్త్రీవాద ప్రస్తావన కనిపిస్తుంది.

సైమన్-డి-బావురే 'సెకండ్ సెక్స్'(1949), వర్జీనియా ఉల్ఫ్ 'ఏ రూమ్ ఫర్ వన్స్ ఓన్', కేట్ మిల్లెట్ 'సెక్సువల్ పాలిటిక్స్' (1970) మొదలైన రచనలు ఆధునిక స్త్రీవాదానికి ప్రేరణగా చెప్పవచ్చు. తెలుగులో బలిపీఠం, చుట్టాలు జానకి విముక్తి వంటి రంగనాయకమ్మ నవలల్లో తొలితరం స్త్రీవాద ఛాయలు కనిపిస్తాయి.

తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం క్రీ.శ.1975 ప్రాంతం నుండి సాహిత్య రూపాన్ని సంతరించుకొన్నది. 1980వ దశాబ్దం నుండి ఉధృతమై ఉద్యమరూపం దాల్చి, అనేక మౌలికమైన మార్పులను పొంది, స్త్రీలకు సంబంధించిన శారీరక, మానసిక సమస్యలన్నింటిపైనా పోరాటం సాగించింది.

ఫెమినిజం స్త్రీ, పురుష సమానత్వాన్ని కాంక్షిస్తుందే కాని స్త్రీలనీ, పురుషులనీ విడదీయదు. ఇవాళ అన్ని రంగాల్లోను స్త్రీ, పురుషుల మధ్య ఉన్నవి ప్రధానంగా అధికారి - బానిస సంబంధాలే. ఈ తత్వాన్ని ఫెమినిజం ప్రశ్నిస్తుంది. సరిచేస్తుంది. సామాజికంగా, ఆర్థికంగా, లైంగికంగా స్త్రీలను దోపిడీ నుండి విముక్తి చేసే రాజకీయ సిద్ధాంతమే స్త్రీవాదం".

స్త్రీవాద రచయిత్రులు మొదటి దశలో ఓటుహక్కు, గర్భనిరోధ సమాచారం కావాలనే ఉదారభావజాలపు హక్కుల్ని కోరుకున్నారు. క్రమంగా తమకు వ్యతిరేకంగా సమాజంలో వస్తున్న అన్నిరకాల సమస్యలపైన ధ్వజమెత్తి కవితలను, కథలను, కథానికలను, నవలలను, నాటకాలను, వ్యాసాలను వెలువరించారు.

1972లో ఓల్గా రాసిన "ప్రతి స్త్రీ ఓ నిర్మల కావాలి" అనే కవితతో స్త్రీవాదం మొదలైనదని చెప్పవచ్చు. స్త్రీవాద కవిత్వాన్నంతా క్రోడీకరించి 1990లో త్రిపురనేని శ్రీనివాస్ "గురిచూసి పాడే పాట" అనే కవితా సంకలనంగా మన ముందుకు తెచ్చారు. స్త్రీలు రాస్తేనే స్త్రీవాద కవిత్వం శక్తివంతంగా ఉంటుందని పేర్కొన్నారు. 1993లో అస్మిత వారు (Resource Centre for Women) సుమారు ఇరవై సంవత్సరాల (1972-92) మధ్యకాలంలో స్త్రీవాద ధోరణి గల కవితలను సేకరించి "నీలిమేఘాలు" కవితా సంకలనంగా ఓల్గా సంకలనంలో వెలువరించారు. ఈ సంకలనంలో స్త్రీవాద దృక్పథాల్నీ, స్వరూప స్వభావాల్ని సమగ్రంగా చర్చించారు.

స్త్రీవాద కవయిత్రులు, రచయిత్రులు వారి భావాలను వ్యక్తపరచేందుకు కొందరు కొన్ని రకాల ధోరణులను అనుసరించారు. వాటిలో ప్రధాన స్త్రీవాద ధోరణులైన ఉదారవాద, రాడికల్, మార్క్సిస్ట్, సోషలిస్ట్ ధోరణులను గూర్చి ఈ పత్ర సమర్పణలో స్థాలీపులాకంగా వివరించడం జరిగింది.

## స్త్రీవాదం - ప్రధాన ధోరణలు :

స్త్రీవాద ధోరణులను గురించి వసంత కన్నాభిరాన్, ఓల్గా, మల్లాది సుబ్బమ్మ, కాత్యాయనీ విద్మహేగార్లు వారి రచనల్లో ప్రస్తావించారు. వీటిని ప్రధానంగా నాలుగు ధోరణులుగా చెప్పవచ్చు.

1. ఉదారవాద స్త్రీవాదం (Liberal Feminism)
2. రాడికల్ స్త్రీవాదం (Radical Feminism)
3. మార్క్సిస్ట్ స్త్రీవాదం (Marxist Feminism)
4. సోషలిస్ట్ స్త్రీవాదం (Socialist Feminism)

**1. ఉదారవాద స్త్రీవాదం : (Liberal Feminism)**

వ్యవస్థ మారకుండానే ఉన్న వ్యవస్థలోనే అన్ని రంగాల్లో స్త్రీలకు సమాన హక్కులు, అధికారాలు, ప్రయోజనాలు ఉండాలనేది ఈ వాద ప్రధానోద్దేశ్యం. ఓటు హక్కు, విద్య, ఉద్యోగం, పరిపాలనా రంగాల్లో సమప్రాధాన్యం కోరు కోవడం, గర్భస్రావపు హక్కు కూడ వీరి హక్కుల్లో కలదు. మానవుల విచక్షణ, ఆలోచనా శక్తుల ప్రాతిపదిక కలిగినవి వీరి భావాలు.

**2. రాడికల్ స్త్రీవాదం : (Radical Feminism)**

వీరు పురుషాధిక్య సమాజాన్ని వ్యతిరేకిస్తూ వ్యవస్థే మారాలని చెప్తారు. ఈ స్త్రీవాదం లైంగికత (Gender) ప్రాతిపదికపై నడుస్తుంది. స్త్రీల శ్రమను దోపిడీ చేస్తూ, పునరుత్పత్తి విషయంలో కూడ నియంత్రణ చేసే పితృస్వామ్యంపై తిరుగుబాటే ఈ స్త్రీవాదం. స్త్రీకి ప్రత్యేక మైన వ్యక్తిగత జీవితమేదీ లేదని, అందుకే వ్యక్తిగతమంతా రాజకీయమే (as personal is political) అన్నది వీరి వినాదం. అసలు మొత్తం కుటుంబ, వివాహ తదితర వ్యవస్థలన్నీ నశించి కొత్త వ్యవస్థలు రావాలనేది వీరి ప్రధాన లక్ష్యం. వీరిలో ఓల్గాని ప్రముఖంగా చెప్పవచ్చు.

ఒకప్పుడు ఓల్గా మార్క్సిస్ట్ భావాలతో ఉండి తర్వాతి కాలంలో మార్క్సిజంలోని లోపాలను సమీక్షించుకొని మార్క్సిజం మీద తిరుగుబాటుగా ఉండే స్త్రీవాదిగా అయ్యారు.

**3. మార్క్సిస్ట్ స్త్రీవాదం :** (Marxist Feminism)

మార్క్సిస్ట్ ఉద్యమమే స్త్రీవాద లక్ష్యాలను సాధించ గలదని వీరు భావిస్తారు. స్త్రీల సమస్యలన్నింటికీ వర్గమే ప్రధాన అవరోధమని, ఉత్పత్తి విధానాలలో మార్పు ద్వారా సమసమాజ స్థాపనతో స్త్రీల అణచివేత తొలగిపోతుందని వీరి ఉద్దేశ్యం.

ప్రజాస్వామ్య వామపక్ష, సాయుధ వామపక్ష స్త్రీవాదులుగా రెండు రకాల మార్క్సిస్ట్ స్త్రీవాదులు కలరు. కార్యాచరణలో ఇరువర్గాల మధ్య అభిప్రాయ భేదాలున్నప్పటికీ ఇరువురి లక్ష్యం మాత్రం స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛని కల్పించడమే.

ప్రజాస్వామ్య పక్షానికి ముప్పాళ్ళ రంగనాయకమ్మను, సాయుధ పక్షానికి విమల, కాత్యాయనీ విద్మహే వంటి వారిని చెప్పవచ్చు.

**4. సోషలిస్ట్ స్త్రీవాదం :** (Socialist Feminism)

ఉత్పత్తి సంబంధాలను మాత్రమే పరిశీలిస్తే సరిపోదని పునరుత్పత్తి సంబంధాలను కూడ పరిశీలించాలనేది వీరి వాదం. సమాజం కనుక సోషలిస్ట్ సమాజమైతే స్త్రీల సమస్యలు తీరుతాయని వీరి ప్రగాఢ విశ్వాసం. ఆర్థిక అసమానతలే స్త్రీ పురుషుల మధ్య అసమానతలకి ప్రధాన కారణమంటారు సోషలిస్ట్ స్త్రీవాదులు. స్త్రీని ఇంటిపనికి పరిమితం చేయడాన్ని వీరు ప్రశ్నిస్తారు.

వసంత కన్నాభిరాన్ - సోషలిస్ట్ స్త్రీవాదులు రాడికల్ స్త్రీవాదంలోని కొత్త ఆలోచనలను తీసుకుని మార్క్సిస్ట్ పద్ధతిని ఉపయోగిస్తూ స్త్రీల అణచివేత గురించి సమగ్రంగా విశ్లేషించారని పేర్కొన్నారు. స్త్రీలు పురుషులు అనే విభజన కూడ సాంఘిక విభజనేననీ, స్త్రీ పురుషుల సంబంధాలన్నీ సాంఘికంగా నిర్మింపబడ్డవేనని సోషలిస్ట్ స్త్రీవాదుల అభిప్రాయంగా వీరు భావించారు.

పై నాలుగు ధోరణులతో పాటుగా ఇటీవలి కాలంలో తలెత్తుతున్న సమస్యలను ఊనికగా చేసుకొని సాంస్కృతిక, కమ్యూనిస్ట్, విప్లవాత్మక, భౌతికవాద, పర్యావరణ పరిరక్షణ, నిర్మాణానంతర, రాజకీయ మొదలైన విభిన్న

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

స్త్రీవాద ధోరణులు అనేక దేశాల్లో కనిపిస్తున్నాయి. పితృస్వామ్య సమాజంలో స్త్రీ అణచివేతకు గురవటం, ఓటు హక్కు, పురుషాధిక్య వ్యతిరేకత, నైతిక ధర్మాలు, మూఢాచారాలకు వ్యతిరేకత, లైంగికత్వం, సంతానోత్పత్తి, ఇంటి చాకిరీ, సెక్సుకూ, జండర్‌కు గల తేడాను గుర్తించుట మొదలైన అనేక సమస్యలను గూర్చి ఈ ధోరణులలో పేర్కొనటం జరిగింది. 'స్వేచ్ఛ లేని సమానత్వం వ్యర్థం' అని ఓల్గా అంటే, సమాజం మొత్తంలోనూ 'సమానత్వం రానిదే స్వేచ్ఛ ఎండమావే అవుతుంది' అని రంగనాయకమ్మ గారు అభిప్రాయపడ్డారు. పై స్త్రీవాద ధోరణులలో దేనిని అవలంభించినా, అందుకు ఏ ప్రక్రియను అనుసరించినా కుటుంబంలాంటి బంధనాల నుంచి స్త్రీని విముక్తురాల్ని చేసి ఆమెకు సంపూర్ణ స్వేచ్ఛ లభించేలా చేయడమే స్త్రీవాదులందరి అంతిమ లక్ష్యం.

**ఆధార గ్రంథాలు :**


1. నీలిమేఘాలు - స్త్రీవాద కవిత్వం - సంకలనం ఓల్గా, అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్, సికింద్రాబాద్, మార్చి, 2002.
2. తెలుగులో కవిత్యోద్యమాలు - సంపాదకులు ఆచార్య కె. యాదగిరి, ప్రచురణ తెలుగు అకాడమీ, హైదరాబాదు, 2011.
3. తెలుగు భాషా వైభవం - ప్రధాన సంపాదకులు మద్దాలి రఘురామ్ కిన్నెర పబ్లికేషన్స్, హైదరాబాదు, నవంబర్, 2009.
4. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న, దళిత సాహిత్య పీఠం, విశాఖపట్నం, 2014.
5. జండర్ స్పృహ - ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రతిఫలనాలు - సంపాదకులు కాత్యాయనీ విద్మహే, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్లు, మార్చి, 2005.


❋ ❋ ❋

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

# పరిపూర్ణ వ్యక్తిత్వ వికాస సాధనం – విద్య

- డా॥ లంకిపల్లె జ్యోతీశ్వర నాయుడు
ఆంధ్రోపన్యాసకులు, వి.ఆర్.యస్. & వై.ఆర్.ఎన్.
కాలేజి, చీరాల, ప్రకాశం జిల్లా.

అన్ని ప్రాణులలోను సహజంగా కొంత జ్ఞానం ఉంటుంది. పశుపక్ష్యాదులకు పుట్టుకతో ఉన్న జ్ఞానం అవి వయస్సుతో పెరిగినా కూడా చాలా కొంచెమే పెరుగుతుంది. ఆ జ్ఞానం అవి కొంతకాలం ఒక పద్ధతిలో జీవించడానికి మాత్రమే ఉపయోగించేటంతగా ఉంటుంది. అయితే మానవుని విషయంలో వేరు. మానవుడు పూర్తిగా అజ్ఞానంతో పుట్టినా కూడా అత్యున్నతమైన శిఖరాలను అందికొన కలిగిన అద్భుతమైన శక్తిని భగవంతుడు వానికి ప్రసాదించాడు.

మానవుడు తన జ్ఞానాన్ని క్రమక్రమంగా వృద్ధి పొందించుకొనడానికి ఎన్నో సాధనాలు ఉన్నాయి. అయితే - వాటి అన్నింటిలో అత్యంత ప్రధానమైన సాధనం శబ్దం; అనగా - మాటలాడగలిగిన, మాటలర్థం చేసికొన గలిగిన శక్తి. దీని ద్వారా మానవుడు తన మనస్సులోని వివిధ భావాలను తెలిసికొనగలుగుతున్నాడు. ఈ శబ్దం సహాయంతో మానవుడు కేవలం తన ప్రక్కనున్న సమకాలికుల భావాలను ఆలోచనా విధానాలను మాత్రమే కాకుండా తన కంటె ఎన్నో వేల సంవత్సరాలకు ముందు జీవించినవారి భావాలను కూడా తెలిసికొనగలుగుతున్నాడు. తన భావాలను, తన సమకాలిన సమాజంలో ప్రచుర ప్రచారంలో ఉన్న భావాలను కూడా రాబోయే తరాలవారికి అందజేయగలుగుతున్నాడు. అందుచేతనే దండి అనే ఒక మహాకవి పండితుడు "శబ్దం అజ్ఞానమనే అంధకారాన్ని పటాపంచలు చేసే ఒక మహా తేజస్సు" అని వర్ణిస్తూ-" ఈ ప్రపంచకం ప్రారంభం అయిన నాటినుండి ఈ శబ్దమనే మహాతేజస్సు ప్రకాశిస్తుండక పోతే మూడు లోకాలూ కూడా గ్రుడ్డివైపోయి ఉండేవి" అని అంటాడు.

భారతీయ తత్త్వశాస్త్రం ప్రకారం-జ్ఞానం బ్రహ్మస్వరూపం, జ్ఞానమే బ్రహ్మ, బ్రహ్మయే జ్ఞానం. ప్రతీ బాలుని హృదయంలోను ప్రప్రథమంగా జ్ఞానబీజాలు నాటినవారు తల్లిదండ్రులు. బాలుడు తల్లిదండ్రుల నుండి ఎన్నో విషయాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నేర్చుకుంటాడు. అందుచేత వాని ప్రథమ గురువు తల్లిదండ్రులు. వయస్సు పెరిగిన కొలది ఆయా విద్యాస్థానాలలో గురువుల నుండి వివిధ విషయాలు, విద్యలూ అభ్యసిస్తాడు. బోధించిన విషయం అత్యల్పమైనా, అత్యున్నతమైనా ఆ విషయాలను బోధించిన ప్రతిఒక్కరూ గురువే. విషయాలలో ఉన్న అత్యల్ప-ఉన్నత తత్త్వాలు నేర్చుకొనేవాని వయోబేధాన్ని, బుద్ధితారతమ్యాన్ని బట్టి ఉంటాయి. జ్ఞానం అంటే బ్రహ్మయే కదా! అన్నారు పెద్దలు. ఆ పరబ్రహ్మకు సంబంధించిన విభిన్నరూపాలే (చతుర్ముఖ) బ్రహ్మ - విష్ణు - పరమేశ్వరులని శాస్త్ర సిద్ధాంతం. అందుచేత సాక్షాత్తు పరబ్రహ్మస్వరూపుడే అయిన గురువు బ్రహ్మ - విష్ణు - పరమేశ్వర స్వరూపుడు కూడా అని చెప్పడం శిష్యునికి సంబంధించినంతవరకు ఆ గురువుకున్న వైశిష్ట్యాన్ని స్పష్టీకరిండమే. ప్రతీ మానవుడు జీవితాంతం వరకు ప్రతి దినమూ స్మరించవలసిన ఈ విషయమే 'గురుర్బ్రహ్మ' ఇత్యాది శ్లోకంలో చెప్పబడింది. సమాజ క్షేమాన్ని కోరే ఒక ఉత్తమ గురువు తాను శ్రమపడి సంపాదించిన జ్ఞానాన్ని అర్హతగల వారికి ఎలా అంద జేయాలో అని నిత్యమూ తహతహలాడుతుంటాడని తైత్తిరీయోపనిషత్తులో చెప్పబడింది.

జ్ఞానందానం చేసిన సద్గురువుకు తగిన దృష్టాంతం మూడు లోకాలలోను కూడ కనబడదు. "స్పర్శమణి (పరసవేది) ఇనుప ముక్కను బంగారంగా మారుస్తుంది. దానిని దృష్టాంతంగా చూపవచ్చును కదా?" అంటే అది యుక్తం కాదు. ఎందువల్లననగా బంగారంగా మారిన ఇనుప ముక్క మరొక ఇనుపముక్కను బంగారంగా

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

మార్చజాలదు. కాని గురువు తన పాదాలు ఆశ్రయించిన శిష్యుణ్ణి తనవంటి వానినిగా చేయగా అతడు మళ్లీ మరొకనిని కూడా తనంతటి వానిని చేస్తాడు. ఇది అవిచ్ఛిన్నంగా తరాలబాటు జరుగుతూనే ఉంటుంది. అందుచేత సద్గురువుకు ఉపమానం లేనేలేదు. గురువు లోకోత్తరుడు. లోకంలో అందరినీ మించినవాడు. "అన్నదానం గొప్పదానమైతే విద్యాదానం దానికంటె గొప్పది. అన్నం వల్ల కలిగే తృప్తి క్షణికమైనది. విద్యవల్ల కలిగే తృప్తియైతే యావజ్జీవమూ ఉంటుంది" అని ఒక ప్రసిద్ధమైన శ్లోకంలో చెప్పబడింది.

**అన్నదానం మహాదానం విద్యాదానం మహత్తరమ్,**
**అన్నేన క్షణికా తృప్తి: యావజ్జీవం తు విద్యయా.**

ఒకనికి విద్యలు నేర్పితే విద్యాసహాయంతో అన్నాదులు అతడే సంపాదించుకొనగలుగుతాడు కదా? విద్యాదానానికున్న గొప్పతనాన్ని ఆంధ్ర మహాభారతం కూడ ఈ విధంగా వర్ణించి చెప్పింది.

**జ్ఞానము కేవల కృప న**
**జ్ఞానికి నుపదేశవిధింబ్రకాశము సేయం**
**గా నది సకలధరిత్రీ**
**దానంబునకంటె నధికతరఫలద మగున్. - (మహాభారతము శాంతి.1.255)**

స్వార్థచింతన లేకుండా కేవలం దయతో, ప్రేమతో, జ్ఞానం లేనివారికి ఉపదేశించి వానిలో జ్ఞానమనే దీపం ప్రకాశింప చెయ్యాలి. అలా చేసిన వానికి ఈ భూమండలం అంతా దానం చేసిన ఫలం, పుణ్యం లభిస్తుంది. అయితే గురువు కొన్ని విద్యలలో మహాపండితుడైనంత మాత్రాన సరిపోదు. తనకున్న జ్ఞానాన్ని అందించగల నేర్పును కూడా అతడు అనుదినమూ పెంపొందించుకోవాలి. అలాంటి గురువే ఉత్తముడైన ఉపాధ్యాయుడు అని కాళిదాసు "మాళవికాగ్నిమిత్రం" అను నాటకంలో అంటాడు.

ఒక ఉపాధ్యాయుని విద్య వానిలో ఉన్నంత వరకే బాగుంటుంది. మరొకని విద్య వాని శిష్యులలో రాణిస్తుంది. ఎవని విద్య రెండు విధాలా కూడా బాగా రాణిస్తుందో అతనిని ఉపాధ్యాయులలో అగ్రస్థానంలో కూర్చుండబెట్టాలి. శిష్యులకు ఆయా గ్రంథాలలో ఉన్న వివిధ విషయాలు బోధించి వాళ్లను గొప్ప విద్యావంతులుగా చేయడం ఎంత ప్రధానమో వాళ్లను ఉత్తమ సంస్కారవంతులుగా మంచి నడవడిక గల ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం అంతకంటె ప్రధానమైంది. ఈ కార్యం గురువు కేవలం మాటలతో చేసిన ఉపదేశాలకంటె అధికంగా తాను అవలంబించిన నిర్దుష్టజీవన విధానం ద్వారా చేయగలుగుతాడు. ఇలా చేసిన సన్మార్గోపదేశం విద్యార్థుల మనస్సులలో జీవితాంతం నిలిచిపోతుంది. ఇలాంటి గురువుకే ఆచార్యుడు అని పేరు.

గురువు వేర్వేరు శాస్త్రాల నుండి అనేక విషయాలను సేకరించి బోధించడమే కాకుండా తన శిష్యులు తాను చూపిన సన్మార్గంలో స్థిరంగా నిలచేటట్లు చేస్తాడు. అంతే కాక వాళ్లకు బోధించిన నియమావళిని తాను కూడా నిశ్చితంగా పాటిస్తాడు. అలాంటి గురువే ఆచార్యుడనడానికి అర్హుడు. ఎంతటివారికైనా ఒకప్పుడు పొరబటు తప్పదు. "మేము చేసిన మంచి పనులు మాత్రమే నువ్వు ఆచరించాలిగాని ఎప్పుడైనా మేము ప్రమాదవశం చేత శాస్త్రవిర్ధంగా ప్రవర్తిస్తే నువ్వు కూడా అలా ప్రవర్తించ కూడదు" అని గురువు శిష్యుణ్ణి హెచ్చరిస్తాడు. ఈ విషయంలో గురువులకున్న బాధ్యత తల్లిదండ్రులకు కూడా ఉంది. వాస్తవంలో ఈ కాలంలో వాళ్లపై ఎక్కువ ఉంది. పూర్వం విద్యాభ్యాసం కోసం శిష్యులు తల్లిదండ్రులకు దూరంగా గురుకులాలలోనే ఉండేవారు. ఈ కాలంలో విద్యాస్థానాలలో కంటె అధికకాలం విద్యార్థులు తల్లిదండ్రుల దగ్గరనే ఉండడంచేత వాళ్లు ఆదర్శమైన జీవితాలను గడపడం ద్వారా పిల్లలకు సన్మార్గోపదేశం చేయవలసి ఉంటుంది. బాలబాలికలకు ఆ వయస్సులో తల్లిదండ్రులు, గురువులూ మాత్రమే అత్యంత ఆదర పాత్రులైనవారు. వాళ్లు చెప్పినదీ, చేసినదీ కూడా ఆ బాలుర మనస్సులలో పరమ ప్రమాణంగా నిలిచిపోతాయి.

శ్రేష్ఠుడైన వ్యక్తి ఏ పని చేస్తే ఆ పనే ఇతర జను లందరూ చేస్తారు. అతడు దేనిని ప్రమాణంగా గ్రహిస్తాడో దానినే వారు కూడా ప్రమాణంగా గ్రహిస్తారు అను మాట విద్యార్థి దశలో ఉన్నవారి విషయంలో నూటికి నూరు పాళ్లు సత్యమైనది. ఆ వయస్సులో వాళ్ల దృష్టిలో తమ తల్లిదండ్రులను, గురువులను మించిన శ్రేష్ఠవ్యక్తు లుండరు. ఉత్తములైన గురువులు రామాయణ మహా భారతాదులలోని కొన్ని కథలను, కొందరు మహాపురుషుల జీవితాలకు సంబంధించిన సంఘటనలను వివరిస్తూ, సమయానుసారంగా మంచి నీతి శ్లోకాలనో, పద్యాలనో ఉదాహరిస్తూ విద్యార్థుల హృదయాలలో ఆ ధర్మాలు, ఉత్తమ భావాలు స్థిరంగా ఉండేటట్లు చేస్తారు. తాము చేసిన ఉప దేశాలకు అనుగుణంగా ప్రవర్తించడం ద్వారా ఉత్తమమైన ఆదర్శాలను నెలకొల్పిన వారవుతారు. అలాంటి గురువు లను శిష్యులు -

**అజ్ఞానతిమిరాన్ధస్య జ్ఞానాఞ్జనశలాకయా,**
**చక్షురున్మీలితం యేన తస్మై శ్రీగురవే నమః**

అజ్ఞానమనే నేత్రరోగంచేత గ్రుడ్డివాడనైన నా కళ్లు, ఏ గురువు జ్ఞానం అను కాటుక పుడకతో తెరిచాడో ఆ గురువుకు నమస్కారము అని అంటూ ప్రతిదినము స్మరించుకొంటారు.

నేటి ఉపాధ్యాయుల బాధ్యతలను గూర్చి, ఒక ఉపాధ్యాయ సభలో శ్రీ స్వామి రంగనాథానంద The Role and Responsibility of Teacher in Building up Modern India, అనే శీర్షికపై ఉపన్యసించారు. అది కాలాం తరంలో ముద్రితమైనది. "మన ప్రజా ప్రభుత్వంలో స్త్రీ పురుషులకు సమానమైన అధికారాలున్నా యనే విషయం వీరు విద్యార్థులకు బోధించాలి. వర్ణ - వర్గాదులకు సంబంధించిన ఉచ్చ-నీచ భావాన్ని, అస్పృ శ్యతాభావాన్ని, మతద్వేషాలను వాళ్ల మనస్సుల నుండి తొలగించాలి. మానవతపై గౌరవాన్ని, దేశసమైక్యభావాన్ని వాళ్లలో పెంపొందింప జేయాలి" వైజ్ఞానిక దృక్పథంతో Scientific Temper పాటు విద్యార్థులతో మానవతా దృష్టి Humanistic Temper కూడా సమంగా వృద్ధి పొందేటట్లు చూడాలి".

ఏనాటికీ తీర్చడానికి శక్యం గాని సుఖభోగాభిలాష, ధనతృష్ణ, అధికారవాంఛ అనేవి ఈనాటి మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న అసురప్రవృత్తులు, పాలకులనే వారిలో ప్రబలివున్న ఈ ప్రవృత్తులు మహామ్మారివలె ప్రజలలో అతిశీఘ్రంగా వ్యాపిస్తూ మానవతను మానవతా వాదల మని చెప్పుకొనే కొందరు రచయితల రచనల వరకే పరి మితం చేసి అంతగా రాక్షసత్వం విలయతాండవం చేసే టట్లు చేస్తున్నాయి. దీనిని అడ్డుకొనడానికి తగిన ప్రయత్నం విద్యాశాఖలోనే ఉపాధ్యాయుల ద్వారా ప్రారంభం కావాలి. ఇలాంటి దోషాల ప్రభావానికి లోను కాని కొందరు ఉపాధ్యాయులు ఈనాటికి కూడా అక్కడక్కడ కనబడు తూండడం సంతోషావహం. వారి మీదనే దేశం భవితవ్యం ఆధారపడి ఉంది. వారు వారి కర్తవ్యాన్ని ఆచరించడంలో సహకరించవలసిన బాధ్యత ప్రభుత్వాల మీదా, ప్రజల మీదా కూడా ఉన్నది.

అనంతమైన భోగాభిలాష అత్యధిక ధనసంపాదనేచ్ఛ, అతితీవ్ర స్వర్థాభావం- ఇవన్నీ ఎలా అనర్థానికి దారి తీస్తాయో స్వామి వివేకానంద ఏనాడో చెప్పిన మాట లలోని సత్యాన్ని ఈనాడు మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం. "అధికమైన సుఖాలను, ఎక్కువ ఆహారాన్నీ సంపాదించు కొనడానికి ఉపయోగించే విద్య ప్రారంభంలో చాలా అద్భుతంగాను, ఆనందదాయకంగానూ కనబడినా కొంత కాలానికి అది చాలా నీచమైన స్థితికి దిగజారిపోతుంది. సంపద అభివృద్ధి చెందడంతోపాటు మానవునిలోని సహజంగా ఉండే అసూయలు, ద్వేషాలు శుక్లాగ్ని (White Fire) జ్వాలలవలె విజృంభిస్తాయి. పరస్పర స్పర్థ, (Competition) దయావేశం కూడా లేని కౄరత్వము దైనందిన జీవన విధానంలో అనివార్యభాగంగా ఏర్పడ తాయి".- (వివేకానంద గ్రంథావళి 3.157)

సమాజంలో ఉన్న అవాంఛనీయ ప్రవృత్తులను తొల గించి దేశంలో శాంతి సుఖమయ జీవన విధానాన్ని నెల

కొల్పడానికి నేటి గురువులు (ఉపాధ్యాయులు) ఎక్కు వగా శ్రమపడవలసి ఉంది. ఇందుకు ఒకే ఒక సాధనం- భారతీయుల దృష్టిని వారికి సహజమైన ఆధ్యాత్మికతవైపు మరల్చడం.

పుణ్యకర్మయైనా పాపకర్మయైనా చేసిన కర్మ ఏనాట కైనా దాని ఫలం ఇచ్చి తీరుతుంది. వాటి ఫలాలు అను భవించడానికి ఇతర లోకాలలో గాని, ఈ లోకంలో గాని ఎన్నో జన్మ లెత్తవలసి ఉంటుంది. ఈ విశ్వాసంతో భగ వత్సేవ చేసేవాడు జనన మరణ చక్రం నుండి ఏనాటికైనా తప్పక విముక్తుడౌతాడు. ఈ సిద్ధాంతం మీద పూర్తి విశ్వాసం గల ఎవ్వడు కూడా పాపకర్మలు ఆచరించడానికి పరులకు అపకారం చేయడానికి ఎన్నడూ సాహసించడు. యథాశక్తిగా పరోపకారతత్పరుడై ఉంటాడు. ఈ విషయా లన్నీ మన పూర్వులు సర్వదా స్మరింపదగిన అనేక వాక్యా లలో బోధించి ఉన్నారు.

గురుశిష్యుల మధ్య సత్సంబంధాలు నెలకొని నిరం తర విద్యాభ్యాసం జరిగే దేశమే సంపన్నదేశం. గురు స్థానాన్ని అలంకరించిన వారు కొందరు ఇతరులకు గురు వులుగా ఉంటూ కూడా తాము మాత్రం ఆజన్మాంతము విద్యార్థులుగా ఉంటూ వివిధ గ్రంథపఠనం ద్వారా, ఉత్తమ పండితసంగం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొంది చుకొంటూ దానినే తమ శిష్యులకు అందజేస్తుంటారు. అలాంటి వారే నిజమైన విద్యావేత్తలు. పాండిత్య ప్రకర్ష సంపాదించడానికి నిరంతర గ్రంథపఠనం ఎంత అవశ్య కమో భర్తృహరి వాక్యపదీయంలో విశదీకరించి ఉన్నాడు. వివిధ శాస్త్రాలు చదవడంచేత ప్రతిభ వికసిస్తుంది. కేవలం తన తర్కబలాన్నే నమ్ముకొన్నవాడు ఎన్ని విషయాలని తెలుసుకొనగలుగుతాడు?

ప్రాచీన శాస్త్రాల పరిచయం లేకుండా ఏమేమో ఊహించేవాళ్ల విద్య, పెద్దల దగ్గర కూర్చుండి విషయాలు తెలిసికొనిన వాళ్ల విద్య అంతగా పరిశుద్ధంగా ఉం డదు. భర్తృహరి చేసిన ఈ ఉపదేశం ఉత్తమోపాధ్యా యులుగా కావాలనుకునే వాళ్లు తప్పక గుర్తుంచుకొని ఆచరించవలసిన ఉపదేశం. విద్యాభ్యాసం కోసం గురు వును చేరిన శిష్యుడు తన అధ్యయనం సఫలం కావాలనీ, తన విషయంలో గురువు ఎల్లప్పుడు ప్రసన్నుడుగా ఉండాలనీ, తనకెన్నడూ గురువుపట్ల అనాదర భావం కలగకూడదనీ, అధ్యయనం నిర్విఘ్నంగా కొనసాగాలనీ అనుదినమూ కోరుకుంటూ ఉంటాడు.

**సహ నావవతు, సహ నౌ భునక్తు; సహ వీర్యం కరవావహై,**
**తేజస్వి నావధీతమస్తు, మా విద్విషావహై**
**ఓమ్ శాన్తి: శాన్తి: శాన్తి:**

బ్రహ్మ లేదా విద్య నన్ను నా గురువునూ ఇద్దరినీ కూడా రక్షించును గాక, మమ్ముల నిద్దరినీ పాలించుగాక. లేదా విద్యాఫలము మాకిరువురకూ చెందేటట్లు చేయు గాక. మేమిద్దరము కలిసి విద్యాదులవల్ల కలుగు సామ ర్థ్యాన్ని పెంపొందించెదము గాక. మా అధ్యయనము తేజస్సు కలది అగుకాక. మేము ఎన్నడూ ఒకరినొకరు ద్వేషింపకుందుము గాక.

"విద్యను సంపాదించడంలో కలిగే ఆధ్యాత్మిక విఘ్నాలు శమించగాక", ఆధిభౌతికవిఘ్నాలు శమించు గాక. ఆధిదైవికవిఘ్నాలు శమించుగాక". జ్వరము, శిరోవ్యాధి మొదలైనవి ఆధ్యాత్మికవిఘ్నాలు. దేవాదుల వల్ల కలిగే ఉపద్రవాలు ఆధిదైవిక విఘ్నాలు. యక్షరాక్ష సాదుల వల్ల కలిగే ఉపద్రవాలు ఆధిభౌతికాలు, విద్యా భ్యాసకాలంలో వచ్చే ఈ మూడు విధాలైన విఘ్నాలు శమించుగాక అని మూడు పర్యాయాలు ఉచ్చరించి 'శాన్తి:' అనుదానికి ఇక్కడ అర్థం.

ఇంతవరకు మనం చెప్పుకొన్నది ఉత్తమోపాధ్యా యులను గూర్చి మాత్రమే. తాము బోధించవలసిన విద్యలలో సరియైన ప్రావీణ్యం సంపాదించుకొనక తమ వృత్తిమీద తగు శ్రద్ధ కూడా లేక సదాచార దూరులై ఉత్తమ సంస్కార శూన్యులైన వాళ్లు. విద్యాస్థానాలలో ప్రవేశిస్తే వాళ్ల చేతులలో పడిన ఎన్నో విద్యార్థిసమూహాలు కనీసం 30 సంవత్స రాలపాటు వాళ్ల దుష్ప్రభావంలో

చిక్కుకొని మూర్ఖాగ్రేసరులుగా, వ్యర్థజీవనులుగా, సమాజానికి భారభూతులుగా తయారవడం తథ్యం. దేశం ఉజ్జ్వల భవిష్యత్తు విద్యార్థుల మీదా, వాళ్లకు విద్యా బుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులనుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయుల మీదా ఆధారపడి ఉన్నది అను విషయం తెలియనివారు లేరు. ఈ విష యాన్ని విస్మరించకుండా, తాత్కాలిక స్వీయ ప్రయోజనాలు దూరంగా ఉంచి అధికారులు విద్యాస్థానాలలో అర్హత కలవాళ్లను మాత్రమే నియమిస్తే దేశాన్ని నిశ్చితంగా అభివృద్ధి పథంలోకి తీసికొని వెళ్లిన వారవుతారు.

❊ ❊ ❊

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

# 'లందపొద్దు' కవితా సంకలనం – బహుజనుల కర్తవ్యం

- రాఘవేందర్ .కె
పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ,
హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఉపోద్ఘాతం :**

క్రీస్తుపూర్వం పదిహేను వందల సంవత్సరాలకు పూర్వమే మనదేశం మాతృస్వామ్య వ్యవస్థతో నాగరికత కలిగిన దేశంగా విరాజిల్లుతున్నది. తదనంతరం వలసగా వచ్చిన బ్రాహ్మణులు మన దేశాన్ని వారి గుప్పిట్లోకి తీసుకున్నారు. వారి ఆధిపత్యం కోసం ఈ మానవ సృష్టి బ్రాహ్మనులు నాలుగు వర్ణాలు (చాతుర్వర్ణాలు)గా విభజించారు. "సకల సృష్టికర్త అయిన బ్రహ్మ ముఖం నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించారు" (కృష్ణారెడ్డి, పానుగోటి 2017 : 10) బ్రాహ్మణులు వేద శాస్త్రాలను చదువుతూ దేవతలకు యజ్ఞయాగాదులు చేయాలని, క్షత్రియులు రాజ్యపాలన చేయాలని, వైశ్యులు వ్యాపారం చేయాలని, శూద్రులుపై మూడు వర్ణాల వారికి సేవచేస్తూ బ్రతకాలని నిర్దేశించారు. వర్ణాశ్రమం నుండి వెలివేసిన వారిని అవర్ణులు (అతిశూద్రులు) అంటారు. వీరిని అంటరానివారిగా భావించి చిత్ర హింసలకు గురిచేశారు. బ్రతకడానికి కావలసిన కనీస అవసరాలు కూడా వారికి దక్కకుండా చేశారు. వీరు ఉమ్మిస్తే భూమ్మీద పడకుండా ఎల్లప్పుడూ మూతికి ముంత ఉండాలి, ముడ్డికి తాటాకు ఉండాలి. వీరివల్ల భూమి మైల పడుతుందని ఆంక్షలు విధించారు. ఒకవేళ ఈ వర్ణ ధర్మాన్ని పాటించకపోతే కఠినమైన శిక్షలకు గురిచేసేవారు. ఈ దేశ మూలవాసులైన బహుజనులు, వలసొచ్చిన ఆర్యుల ఆధిపత్యానికి గురై వేల సంవత్సరాలు బానిసలుగా, అంటరానివారిగా దుర్భర జీవితాన్ని గడిపారు.

అనాదిగా వర్ణ వ్యవస్థ కారణంగా, ఉన్నత కులాలవారు పీడిత కులాలవారిని అణచివేశారు. ఇప్పటికీ అణచివేస్తూనే ఉన్నారు. స్వతంత్ర రాజ్యాంగ పాలనలో కూడా వర్ణ వ్యవస్థ పీడన కొనసాగుతుంది. పీడనకు గురవుతున్న కులాలన్నీ కలిసి ఒకటిగా పోరాడడమే బహుజనోద్యమ పునాది. బహుజనుల, ఆశయాల్కై పాటుపడిన బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ వంటి మహనీయుల ఆశయాలతో కాన్షీరాం బహుజనోద్యమాన్ని స్థాపించారు. "1984, ఏప్రిల్ 14వ తేదీన భారతదేశంలో 'బహుజన్ సమాజ్ పార్టీ' ఏర్పడిన తర్వాత సామాజికరంగంలో బహుజనులు అనే భావన బాగా వ్యాప్తిలోకి వచ్చింది. మనువాద వ్యవస్థ వల్ల కష్టనష్టాలకు గురైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులతో పాటు, మతపరంగా అల్పసంఖ్యాకవర్గాలైన సిక్కు, ముస్లిం, క్రైస్తవులు, పార్శీలు, బౌద్ధులంతా, బహుజనులవుతారని 'బముజన్ సమాజ్ పార్టీ' తమ పార్టీ ప్రణాళికలో ప్రకటించింది. సమాజంలో వీళ్ళంతా సుమారు 85 శాతం మంది ఉన్నారనీ, అయినా 15 శాతం కూడా లేని అగ్రవర్ణ హిందువులు రాజకీయాధికారాన్ని చెలాయిస్తూ బహుజనుల్ని అన్ని రంగాల్లోను అణచివేతకు గురిచేస్తున్నారే భావాల్ని ప్రచారం చేసింది" (వెంకటేశ్వరరావు, దార్ల. 2012 : 13). ప్రస్తుతం అణచివేతకు గురవుతున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ., మహిళలందరు బహుజనులుగా చెప్పవచ్చు. "సహజ మిత్రులైన దళిత వెనుకబడిన కులాలవారు బహుజనులుగా ఏకీకృతమై అగ్రకులాధిపత్యాన్ని కూల్చినప్పుడే, సామాజిక ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని స్థాపించినప్పుడే, కుల నిర్మూలనకు, అస్పృశ్యతా నిర్మూలనకు మార్గం సుగమం" (గౌరీశంకర్, జూలూరు, 2015 : 17). పీడించబడిన బహుజనుల ఐక్యత ఆవశ్యకం.

పీడనకు గురవుతున్న వారంతా ఐక్యమై ఆధిపత్య రహిత సమాజాన్ని నిర్మించడమే బహుజనోద్యమం. ఈ

నేపథ్యంతో కూడినది బహుజన (బహుజనోద్యమ) సాహిత్యం అంటారు. బహుజనోద్యమంలో భాగంగానే గుడిపల్లి నిరంజన్ 'లందపొద్దు' కవితా సంకలనాన్ని రచించాడు. ఈ కవితా సంకలనంలో గల బహుజనోద్యమ కర్తవ్యాన్ని తెలుపడమే ఈ పత్రం ఉద్దేశం.

**'లందపొద్దు' కవితా సంకలనం - బహుజనోద్యమ పునాది :**

గుడిపల్లి నిరంజన్ 'లందపొద్దు' కవితా సంకలనం బహుజనోద్యమానికి పునాదిగా కనిపిస్తుంది. 'లందపొద్దు' పేరు వినగానే లందలో పొద్దు పొడవడం ఏంటనే అభిప్రాయం కలగొచ్చు. వర్ణ వ్యవస్థలో అట్టడుగున ఉన్న షెడ్యూల్డ్ కులాల వారు మిగతా కులాల వారికంటే ఎక్కువగా పీడనకు గురయ్యారు. అధిక పీడనకు గురైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి స్వాతంత్ర్యానంతరం అంబేడ్కర్ కృషి వల్ల రాజకీయ, ప్రభుత్యోద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించబడినాయి. అందుతున్న కొన్ని ఫలాల్లో కూడా ఒక్కరే తింటే సామాజిక న్యాయం ఎలా అవుతుందని కవి అంతరార్థం. ఉన్నత కులాల వారితో సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న మనం, మనలో మనం కూడా సమానంగా ఉండాలనేది సామాజిక న్యాయం. అందుకే అట్టడుగునున్న షెడ్యూల్డ్ కులాల వారైన మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు సమానంగా అనుభవించని కారణంగా, సామాజిక న్యాయం అట్టడుగునున్న వారినుండి మొదలవ్వాలి. మాదిగలు చెప్పులను కుట్టడానికి ఉపయోగించే తోలు లందలో నానబెడుతారు. తోలు నానడానికి ఉపయోగపడే లంద మాదిగలకు ప్రత్యేకం. పీడనకు గురైనవారికి లభించే ప్రత్యేక వనరుల్లో కూడా అసమానత ఉండొద్దని, మొదట సామాజిక న్యాయం మాదిగలనుండి మొదలవ్వాలని, చెప్పులు కుట్టడానికి ఉపయోగపడులందను మాదిగలకు ప్రతిరూపంగా తీసుకొని కవి ఈ కవితా సంకలనానికి 'లందపొద్దు' అని పేరు పెట్టడం జరిగింది. 'అన్నంగిన్నెలో అగ్ని పర్వతం' అనే కవితలో రిజర్వేషన్లకు సంబంధించిన అంశాన్ని కవి ఇలా పేర్కొన్నాడు.

> **"నాపైనే నా పోరాటంతో / సత్తువంతా కరిగిపోయింది**
> **అసలే రక్తహీనత / ఉన్న కొంచెం రక్తమన్నా / అన్ని అంగాలకు సమానంగా**
> **పంపిణీ చేయమని గుండెనడిగితే / గుండేమో తనలోనే దాచుకుంది**
> **ఏండ్ల నుంచి ఏలికల పంచబుడ్డల్లో / మాట సాగించినోడు**
> **అంబేడ్కర్ ఆశించిన రాజ్యం / పేదవుల మద్దతుతో రావాలంటాడు**
> **దళిత చైతన్య రవళి ఎగిసిపడాలంటాడు / రిజర్వేషన్లు పంచమంటే మూతిరుస్తాడు**
> **................ రిజర్వేషన్ల అన్నంగిన్నెలో / అగ్నిపర్వతం బద్దలవ్వాలి**
> **59 ముక్కలను సమానంగా ఏరుకుని తినాలి"**
> **(నిరంజన్, గుడిపల్లి 2016 : 69).**

అగ్రకుల ఆధిపత్యం అంతం కావాలన్న, సామాజిక న్యాయం జరగాలన్న రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అనేది బహుజన నినాదం. అంబేడ్కర్ కృషి వల్ల ప్రభుత్వ రంగంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ రిజర్వేషన్లు అన్ని కులాల వారు సమానంగా ఉపయోగించుకోలేకపోతున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది అంతర్గత సమస్య. రిజర్వేషన్ అనేది స్వల్ప, సమాజానికి మాత్రమే ఉపయుక్తం. దీనికోసం మాదిగలు ఇరవై సంవత్సరాలకు పైగా ఉద్యమించి మాదిగల శక్తంతా వృధా అయిందని, దీనికి మనలో మనమే సామరస్యంతో పంచుకుందామని కవి సూచించాడు.

**వర్ణ వ్యవస్థపై తిరుగుబాటు :**

మానవ పరిణామ క్రమంలో అనేక మార్పులు

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

సంభవించినా, అగ్రకుల ఆధిపత్యం మాత్రం అంతం కాలేదు. ఈ ఆధిపత్యమంతా వర్ణ వ్యవస్థ ప్రతిబింబంగానే కొనసాగుతుంది. ఈ ఆధిపత్యంలో పీడితుల బ్రతుకు పోరాటాన్ని కవి మాటల్లోనే చెప్పాలంటే.

**"ఇన్నేండ్లు వ్యవస్థ / అవమానిస్తూనే నన్ను బతక నిచ్చింది**
**నాకేమో బతకడం ఇష్టంలేదు / జీవించడం ఇష్టం"**
**(నిరంజన్, గుడిపల్లి 2016 : 56)**

**"ఇక్కడి వేదమునకు... / నా వేదనలు అర్థం కాలే**
**ఇక్కడి నాదానికి../నా గుండె ప్రతిధ్వని అర్థం కాలే**
**ఇక్కడి చదువుల తల్లి / నన్ను కొడుకుగా స్వీక రించలే**
**ప్రసవించని శిశువునని / పైగా పంచమున్నని వేలవేల సంవత్సరాల**
**తరతరాల వెలిని వెంట పంపించిన భూమి / ఈ వేదభూమి" (నిరంజన్ గుడిపల్లి 2016 : 78)**

**"ఎప్పుడూ కాళ్లకు / హత్తుకుపోయే / చెప్పులు తిరగబడి**
**దేశ కుల చరిత్ర ముఖచిత్రం మీద / పల్లుమని రెండు సరిసింది" (నిరంజన్, గుడిపల్లి 2016 : 67)**

వర్ణ వ్యవస్థ వల్ల నష్టపోయిన పీడితుల ఆవేదనను కవి కళ్ళకు కట్టినట్లు చూయించాడు. అగ్రకులాల వారి అణచివేత, అవమానాలతో పీడితులు ఏనాడు సుఖంగా జీవించలేదు. పీడితుల ఆలోచన, అభిప్రాయాలకు స్థానమే లేదు. సాటి మనుషులనే విషయాన్ని మరచి అంటరానివారిగా చిత్రించి వెలివేసిన జీవితాలను చూసి జులైనా కలగని వేదభూమి మనది. ఇలాంటి కులాధిపత్యం ఉన్న సమాజం అంతం, కావాలనేది కవి ఆశయం.

### బహుజనులపై దాడులు :

నేటికి కూడా బ్రాహ్మణీయ భావజాలంతో దేశం నలుమూలల బహుజనులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. అందుకుగాను ఈ మధ్య జరిగిన సంఘటనలను తార్కాణంగా చెప్పవచ్చు. పీడిత కులాలవారు కాలుమీద కాలు వేసుకున్నా, ఎదురు మాట్లాడినా, చెప్పినపని చేయకున్నా, ఘనంగా పెళ్లి చేసుకున్నా, కులాంతర వివాహాలు చేసుకున్నా, నచ్చిన ఆహారం తిన్నా హత్యలకు, దాడులకు గురవుతున్నారు. ఇప్పటి వరకు బహుజనులపై జరిగిన దాడులను కవి స్మరించుకునే సందర్భం ఇది.

**"గ్రహంస్టీన్ గాయం మానకముందే / గుజరాత్ గోద్రా కుంపటి ఆరకముందే**
**'కందమాల్' క్రైస్తవ చంద్రులపై / రక్తపు మరకలు!**
**కారంచేడు / నీరుకొండ / చుండూరు / దళిత క్రైస్తవులపై**
**కాగడపు మూకల ఆగడాలు" (నిరంజన్, గుడిపల్లి, 2016 : 98)**

**"లక్ష్మింపేట నరమేధం / ఎవరి కండకావరం..." (నిరంజన్, గుడిపల్లి, 2016 : 46)**

ఆధునిక యుగంలో కూడా బహుజనులు ఆత్మ గౌరవంగా బ్రతికినా అగ్రకుల ఆగ్రహానికి బలౌతున్న సంఘటనలు వెంటాడుతూనే ఉన్నాయి. బహుజనులు ఆత్మగౌరవంగా బ్రతుకుతేనే సహించిన ఉన్నత కులాలు, రాజ్యాధికారం వారి గుప్పిట్లోనే ఉండగా బహుజనులకు సామాజిక న్యాయం జరుగుతుందనుకోవటం భ్రమనే.

### రాజ్యాధికారమే లక్ష్యంగా!

అగ్రకుల ఆధిపత్యంతో ఇంతకాలం అణచబడ్డ బహుజనులకు సామాజిక న్యాయం జరగాలంటే రాజ్యాధికారమే అంతిమలక్ష్యం అనేది వారి దృఢ సంకల్పం. బహుజనులకోసం పాటుపడిన మహనీయుల ఆశయాలే అందుకు దిక్సూచిగా 'అంబేడ్కర్ సాక్షిరూపం' అనే కవితలో కవి పేర్కొన్నాడు.

**"ఒక మనిషి స్వేచ్ఛ/మరొక మనిషి అదుపులో ఉంది**
**ఒక వర్గపు భూమి / మరొక వర్గపు చేతిలో ఉంది**
**ఒక కులం ఆత్మగౌరవం / మరో అహంకార**
**కులంలో ఒదిగింది / మన ఆర్థిక విప్లవం**

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

**వాడి ఉత్పత్తి సాదనాల క్రింద / నాలుక కరిచింది**
**ఒక వర్గం 'రాజ్యాధికారం' / మరో వర్గం నాశనంలో ఉంది**
**ఒక జాతిని 'తట్టి' లేపే శక్తి / అంబేడ్కర్‌లో ఉంది! / పూలేలో ఉంది!!**
**బుద్ధుడిలో ఉంది!!!" (నిరంజన్, గుడిపల్లి 2016 : 112)**

ఇంతకాలం కులాధిపత్య వ్యవస్థలో పీడితుడు ఏనాడు స్వతంత్ర్యంగా, స్వేచ్ఛగా జీవించలేకపోయాడు. కనీసం ఆత్మగౌరవంతో కూడా జీవించలేకపోయాడు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఉత్పత్తి కులాల వారి జీవితం దారిద్ర్యరేఖకు దగ్గరగా ఉంది. బుద్ధుడు, పూలే, అంబేడ్కర్ వంటి మహనీయుల ఆశయాలతో రాజ్యాధికారమే బహుజనులకు శరణ్యమని కవి పేర్కొన్నాడు.

బహుజనుల రాజ్యాధికారం అనేది మానవీయ లక్షణాలు కలిగినట్టిది. అణచివేత, అవమానం, ఆధిపత్య ధోరణిని రూపుమాపి సమసమాజాన్ని స్థాపించడం అంతిమ లక్ష్యం. బహుజనుల రాజ్యాధికార పాలన కోసం కవి తాపత్రయమంతా 'చరిత్ర గర్వం' కవిత్వంలో కనిపిస్తుంది.

**"ఆశో... అత్యాశో.... దురాశో కానీ / చరిత్ర మారుతుందనే ఎదురుచూపు!**
**చరిత్ర గర్వాన్ని / మాదిగ డప్పు స్వరం చేత / మార్చాలనే ఆశ**
**చరిత్ర నిగర్విలా ఉండాలి / నీలాకాశంలా ఉండాలి**
**పసిపాప నవ్వులా ఉండాలి" (నిరంజన్, గుడిపల్లి 2016 : 82)**

రాజ్యాధికారాన్ని సాధించి, సామాజిక న్యాయపాలన జరగాలని బహుజనుల ఆశయం. ఇక్కడ చరిత్ర మారుతుందనడంలో ఆధిపత్యం మారాలనే భావన స్ఫురిస్తుంది. పసిపాప నవ్వువలె కల్మషం లేని రాజ్యపాలన జరగాలని కవి ఉద్దేశం. అందుకోసం బహుజనులు ముందుకు సాగాలని 'అడుగులు' కవితలో సూచించాడు.

**"మన అడుగులు / రాజ్యాధికారాన్ని / లాక్కోవడానికి వేయవద్దా?**
**వడిగా వడిగా / అడుగులు వేస్తూనే వెళ్ళాలి /**
**అడుగులు ఆ పూట కొరకే వేస్తే**
**బడుగులకు ఎండమావే!**
**దిక్కులు పిక్కటిల్లేలా / సుడిగాలులు చెలరేగేలా / సవర్ణపు గుండెల్లో**
**మంటలు రేపి...**
**బహుజన మహనీయుల స్ఫూర్తితో.. / ఈ దేశ / పార్లమెంట్ సింహాసనం వైపు...**
**అడుగులు పిడుగుల్లా పడాలి!!" (నిరంజన్, గుడిపల్లి 2016 : 115)**

కులాధిపత్యంలో బహుజనులు ఇంతకాలం కోల్పోయింది చాలు, ఇకనైనా మన అంతిమలక్ష్యం రాజ్యాధికారమే ఉండాలని ఇందులోని భావన. అందుకోసం బహుజనోద్యమాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇక్కడ "అడుగులు ఆ పూటకొరకేస్తే ఎండమావే" అని అనడంలో స్వంత లాభం కోసం పీడితులు అమ్ముడు పోవద్దనేది అంతరార్థం. మహనీయుల ఆశయాలతో ఉద్యమించి దేశ రాజకీయాలను బహుజనులు అభివృద్ధి పథంలో నడిపించాలని గుడిపల్లి నిరంజన్ గారి ఆశయం.

## స్త్రీల సమస్యలు :

పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ కలిగిన దేశం మనది. ఆర్యుల రాకతో పితృస్వామ్య వ్యవస్థ బలపడింది. పితృస్వామ్య వ్యవస్థలోని స్త్రీ అంటే మగవారి అవసరాలకు ఉపయోగపడు ఒక యంత్రం వంటిది. స్త్రీ బాల్యంలో తండ్రి ఆధీనంలో, యవ్వనంలో భర్త ఆధీనంలో, వృద్ధాప్యంలో కొడుకుల ఆధీనంలో ఉండాలనే నిబంధనలతో స్త్రీల యొక్క స్వేచ్ఛ హరించబడింది. స్త్రీల దయనీయ స్థితిని గుడిపల్లి నిరంజన్ ఈ విధంగా పేర్కొన్నాడు.

**"ఒక స్త్రీ కూడా తరపడి గుడిలో... / ప్రధాన పూజారి ఎందుగ్గాలేదో! / నాలుగు పడగల హైదవ నాగరాజు**

స్త్రీలను జూస్తే ఎందుకు బుసకొడ్తడో... / జెర్ర సెప్పరాదు రాజా! / స్త్రీల అణచివేతను...
దైవానుగ్రహ నైతికంగా ప్రకటించింది..." (నిరంజన్, గుడిపల్లి 2016 : 41)

"మత మౌఢ్యంతో / మగ మృగాలు వికటాట్టహాసంతో / క్రూరత్వమే వికృతమై
ప్రతిసారి నిన్ను / సెక్స్ బొమ్మగానే అనుభవిస్తుంది / తెలియకుండానే / బలిపీఠం ఎక్కిస్తుంది!
............................ ప్రతిమతం కత్తి కట్టింది / స్త్రీల శరీరాలపై / ప్రతి ఆచారానికి
బలైంది స్త్రీ మూగజీవాలే! / ప్రతి సాంప్రదాయం / పితృస్వామ్య భావజాల జనితాలే!
ఏ దుస్తులేసుకోవాలో నుండి / ఎక్కడ ఎలా ఉండాలో
నిర్దేశించింది మగరాయులే" (నిరంజన్, గుడిపల్లి 2016 : 121, 122)

దైవానుగ్రహం పేరుతో కొన్ని కట్టుబాట్లు పెట్టి స్త్రీలను ఇంతకాలం అణచివేశారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం నేటికి కూడా బహిర్గతంగా కనిపిస్తుంది. తిరుపతి గుడిలో స్త్రీ ప్రధాన పూజారి కావాలని అనడంలో అంతరార్థం లేక పోలేదు. దైవాన్ని అడ్డుపెట్టుకొని స్త్రీలను అణచివేసే విధానం పోవాలని, అన్ని రంగాల్లో పురుషులతోపాటు స్త్రీలకు సమానత్వం ఉండాలనే భావన స్ఫురిస్తుంది. పురుషాధిపత్యం నిలబెట్టుకోవడం కోసం ఏ మతస్తులైనా సాంప్రదాయం పేరుతో స్త్రీలపై రకరకాల నిబంధనలను కల్పించారు. తదనుగుణంగా స్త్రీ పుట్టింది మొదలు చని పోయేంత వరకు ఏ మాత్రం స్వేచ్ఛ లేని జీవితాన్ని గడిపింది. ఈ పురుషాధిపత్య ధోరణి అంతమొంది స్త్రీ పురుషులు సమానం అనే భావన కలగాలని కవి ఆవేదన.

**ముగింపు :**

అగ్రకుల ఆధిపత్యంతో పీడించబడే వారి విముక్తిని కోరునది బహుజన సాహిత్యం. తెలుగులో బహుజన సాహిత్యం కవిత్వ రూపంలో విస్తృతంగా వచ్చింది. 'లంద పొద్దు' కవితా సంకలనం బహుజనోద్యమ పునాదిగా దర్శనమిస్తుంది. స్వాతంత్ర్య భారతంలో కూడా అగ్రకుల ఆధిపత్యాన్ని బహుజనులు వ్యతిరేకించారు. అణచివేత, ఆధిపత్యం, అవమానాలు ఇప్పటికీ, అంతం కాకపోవడం దురదృష్టకరమైన విషయం. అందుకు బహుజనులకు రాజ్యాధికారమే శరణ్యమని గుడిపల్లి నిరంజన్ గారి ఆశయం.

**ఆధార గ్రంథాలు :**

1. కృష్ణారెడ్డి, పానుగోటి, మనుస్మృతి, విజయవాడ, జయంతి పబ్లికేషన్స్, 2017.
2. గౌరీశంకర్, జూలూరు, కవిత్వంలో బిసి సూర్యోదయం, హైదరాబాద్ : స్పృహ సాహితీ సంస్థ, 2015.
3. నిరంజన్, గుడిపల్లి, లంద పొద్దు, నాగర్ కర్నూల్ : పూలే-అంబేడ్కర్ అధ్యయన వేదిక, 2016.
4. వెంకటేశ్వరరావు, దార్ల. బహుజన సాహిత్య దృక్పథం, హైదరాబాద్ : సొసైటీ ఎడ్యుకేషన్ ట్రస్టు, 2012.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

# ఆచార్య సుమతీ నరేంద్ర సాహిత్యం – సమాలోచనం

- డా॥ వి. త్రివేణి
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయనశాఖ
తెలంగాణ విశ్వవిద్యాలయం నిజామాబాద్.

ఆచార్య సుమతీ నరేంద్ర ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగంలో విశ్రాంత అధ్యాపకులు. పూర్వ విభాగాధిపతి. పూర్వ పాఠ్యప్రణాళిక సంఘ అధ్యక్షులు. గొప్ప వక్త. అనర్గళ వచో విన్యాసిని. ఉపన్యాసకళ బాగా తెలిసిన వారు. ఆమె మంచి రచయిత్రి కూడా. ఆమె వెలువరించిన వ్యాససంపుటాలు వ్యాసమతి, భాసమతి, సౌమనస్యం; సిద్ధాంత గ్రంథం 'తిక్కన చేసిన మార్పులు- ఔచిత్యపు తీర్పులు' అందుకు తార్కాణంగా నిలుస్తాయి. ఆమెలో కవితావిష్కరణ కొంత ఆలస్యంగా వెలువడింది. కాని మంచి కవయిత్రిగా రాణించింది. అందుకు ఉదాహరణ ఆమె రచించిన కవితా సంపుటాలు మొలకెత్తిన అక్షరం, అత్తరు సీస. తిక్కన కవిత్వం మీద ఆమెకు సాధికారత ఉంది. అందుకే 'తిక్కన సోమయాజి' అనే నాటకం రచించారు. 2012లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో 'తిక్కన కవిత్వం - విశ్లేషణ' మోనోగ్రాఫ్‌ను రచించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర 5 నవంబర్ 1950వ సంవత్సరంలో జన్మించారు. జన్మస్థలం నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట. తల్లిదండ్రులు యశోధర, పోలంరెడ్డి నారాయణరెడ్డి. చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారు. తర్వాత అమ్మమ్మ తాతయ్యలైన రంగనాయకమ్మ, యర్రంరెడ్డి బాలకృష్ణారెడ్డి (వై.బి.రెడ్డి) ఆమెను పెంచి పోషించారు. వై.బి.రెడ్డి సాహిత్యాభిమానం గల వ్యక్తి. మంచి సంస్కృతి పరులు. సమకాలీన రచయితలతో సాహితీ సంబంధాలు ఏర్పరుచుకున్నారు. మరుపరి కోదండరామిరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి వంటి వారితో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. సాహిత్య చర్చా గోష్ఠులు వారి మధ్య కొనసాగుతుండేవి. వీరందరూ సన్నిహిత మిత్రులు కూడా. మంచి సాహిత్య వాతావరణంలో సుమతీ నరేంద్ర పెరిగి పెద్ద అయ్యారు.

పాఠశాల విద్య అంతా ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే జరిగింది. బండ్ల వెంకటరమణయ్య తెలుగు పాఠాలు బోధించేవారు. వీరి ద్వారానే ఆమెకు సాహిత్య పరిచయం కలిగింది. ఇంటర్మీడియట్ విద్య విజయవాడలోని మెరిస్టెల్లా కళాశాలలో జరిగింది. హైదరాబాదులోని రాజాబహద్దూరు వెంకట రామారెడ్డి మహిళా కళాశాలలో డిగ్రీ చదివారు. డిగ్రీలో బీఎస్సీ కోర్సును ఎంచుకొని పూర్తిచేశారు. కాని ఆమెకు తెలుగు సాహిత్యం మీదనే ఆసక్తి ఎక్కువ. అందుకే అదే కళాశాలలో ఎం.ఎ. తెలుగు సాహిత్యాన్ని అభ్యసించారు. అందులో తెలుగు శాఖాధ్యక్షులు డా॥ రావి భారతి ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. ఆ ప్రోత్సాహంతోనే ఎం.ఎ. తెలుగులో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడమే గాక, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మొదటి ర్యాంకును సాధించారు. తర్వాత ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో 'తిక్కన చేసిన మార్పులు - ఔచిత్యపు తీర్పులు' అనే అంశంపై పిహెచ్.డి. పరిశోధన చేశారు. డాక్టరేట్ పట్టా సాధించారు. ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో వచ్చిన మొట్టమొదటి సిద్ధాంత గ్రంథం ఇది కావడం విశేషం.

తెలుగు సాహిత్యంలో డాక్టరేట్‌ను సాధించిన ఆమె, కొంత కాలం కస్తూర్బా కళాశాలలో పనిచేశారు. తర్వాత 1984లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖలో అధ్యాపకురాలిగా నియమితులై 2010లో పదవీ విరమణ పొందారు. తెలుగుశాఖకు పాఠ్య ప్రణాళికాసంఘం అధ్యక్షులుగా, తెలుగుశాఖ అధ్యక్షులుగా ఎనలేని సేవలందించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా పదోన్నతులు పొందారు. జాతీయ / అంతర్జాతీయ సాహిత్య సదస్సులలో అనేక పత్ర సమర్పణలు చేశారు. అనేక సదస్సులు నిర్వహించారు. ఎందరో

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

విద్యార్థులకు ఎం.ఫిల్., పిహెచ్.డి. పరిశోధనల్లో మార్గ నిర్దేశం చేశారు.

శాస్త్రుల రఘుపతి, ప్రతాపరెడ్డి, జయప్రభ, రఘు, ఉమాశశి, జ్యోత్స్నప్రభ, మనోహరి, స్నేహప్రభ, ఇందిరా ప్రియదర్శిని, వరలక్ష్మి, పద్మాక్షి, వీరయ్య, రవీందర్, కమల సుధారాణి, శ్రీనివాసులు, హేమ, భవానీ, లక్ష్మణ రావు, వింధ్యావాసిని, వరప్రసాద్, బాలకామేశ్వరి, శ్రీకాంత్ కుమార్, రమ లాంటివారు ఆమె పర్యవేక్షణలోనే ఎం. ఫిల్, పిహెచ్.డి పరిశోధన చేశారు. కవిత్రయ భారతం, అర్జునుడిపాత్ర, అనర్ఘరాఘవం వంటి సంప్రదాయ సాహిత్యాల మీదనేగాక; కాటూరి, విశ్వనాథ సత్య నారాయణ, రావిశాస్త్రి, సినారె, తిరుమల శ్రీనివాసాచార్య, కూరెళ్ళ విఠలాచార్య, ముదిగొండ శివప్రసాద్, మునిపల్లె రాజు, చింతాదీక్షితులు, ధనికొండ హనుమంతరావు, వాన రెడ్డి సీతాదేవి, ఇల్లిందల సరస్వతీ దేవి, ముదిగంటి సుజాతారెడ్డి వంటి ప్రసిద్ధ కవులు, రచయితల సాహిత్యం మీద పరిశోధనలకు పర్యవేక్షణ వహించారు. అదేవిధంగా ఆధునిక కవిత్వం, నవలలోగల అంతర్ముఖీనత, వ్యాపార ధోరణి, స్త్రీ చిత్రణ, ఉద్యోగినుల సమస్య, వరకట్న సమస్య వంటి వాటిపై పరిశోధకులకు మార్గ నిర్దేశం చేశారు. శాసన సాహిత్యం, గ్రామ నామాలను పరిశోధ కులు ప్రత్యేక అధ్యయనం చేసేవిధంగా ప్రోత్సాహాన్ని అందించారు. ఆమె వద్ద పరిశోధన చేసిన చాలామంది వివిధ రంగాలలో స్థిరపడ్డారు. అందులో ఎక్కువశాతం అధ్యాపక, పత్రికా సంపాదక రంగంలో రాణించారు. ఆ కోవలోకే నేను (డా॥ వి.త్రివేణి) వస్తాను. నేను ఆచార్య సుమతీనరేంద్ర పర్యవేక్షణలో పిహెచ్.డి. చేసి డాక్టరేట్ సాధించాను. ప్రస్తుతం తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

మంచి వక్త, పరిశోధకులు, సాహితీ విమర్శకులు అయిన ఆచార్య సుమతీ నరేంద్ర పర్యవేక్షణలో పిహెచ్.డి. పరిశోధన చేయడం నేను గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. 2005లో 'ముదిగంటి సుజాతారెడ్డి రచనలు - సమగ్ర పరిశీలన' అనే అంశంపై నేను తీసుకున్న పరిశోధనాంశానికి గాను ఆచార్య సుమతీ నరేంద్ర పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో ఆమె తెలుగు అధ్యయనశాఖకు అధ్యక్షులుగా ఉన్నారు. తెలుగుశాఖను సమాయత్తం చేయడంలో, అధ్యాపకు లందరినీ సమన్వయం చేయడంలో చక్కని నేర్పు ప్రదర్శించారు. ఆమె కార్యదక్షతను నేను ప్రత్యక్షంగా దర్శిం చాను. కార్యక్రమ సరణిలో నిబద్ధతను పాటించేవారు. ఆమెలోగల పట్టుదల, ఏకాగ్రత, కార్య సఫలత అనేవి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయి.

ఆచార్య సుమతీ నరేంద్ర శ్రీనాథ కవితా వైజయంతి పేర సభలు నిర్వహించారు. వీటిని తమ మాతృమూర్తి యశోధర స్మృత్యర్థం నెల్లూరులో ఏర్పాటు చేశారు. ఇవి రెండు దశాబ్దాలపాటు నిర్విఘ్నంగా కొనసాగాయి. సాహిత్యంలో ఉద్దండ పండితులైన వెంపరాల సూర్య నారాయణశాస్త్రి, మరుపూరి కోదండరామిరెడ్డి, దివాకర్ల వెంకటావధాని, సి.నారాయణరెడ్డి, పాకాల యశోదారెడ్డి, ప్రసాదరాయ కులపతి, ఇరివెంటి కృష్ణమూర్తి, కొర్లపాటి శ్రీరామమూర్తి, నేలటూరి రామ దాసయ్యంగార్ వంటి వారు ఈ సభల్లో ప్రసంగించారు. ఈ ప్రసంగాలన్నింటిని ఆచార్య సుమతీ నరేంద్ర 'శ్రీనాథ కవితా వైజయంతి' అన్న పేరుతో సంకలనం చేసి ప్రచురించారు. ఈ సంక లనం రూపొందించడంలో ఆచార్య వెల్లండ నిత్యానంద రావు సహకరించారని సుమతీ నరేంద్ర గూర్చి అనుభవాలు పంచుకుంటున్న సందర్భంలో పేర్కొన్నారు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖలో సీనియర్ ఆచార్యులుగా ఉన్నారు. ఆచార్య సుమతీ నరేం ద్రకు ఆయన శిష్యసమానులు. స్నేహశీలి. నిరంతరం ఆమె వెన్నంటే ఉండేవారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగు శాఖా ధ్యక్షులుగా ఉండి 'వర్తమాన సాహిత్యం - సమకాలీన ధోరణులు', 'పరావస్తు చిన్నయసూరి', 'తాళ్ళపాక అన్న మయ్య' వంటి సాహిత్యాలపై జాతీయ సదస్సులు

నిర్వహించి, ప్రామాణికమైన పత్ర సమర్పణలకు మార్గం సుగమం చేశారు. ఈ సదస్సుల ద్వారా పరిశోధకులకు, అధ్యాపకులకు సాహిత్య పరిశోధనపై అవగాహన కల్పించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర నిరంతరం చేస్తున్న సాహిత్య కృషికి పలు సంస్థలు పురస్కారాలు, అవార్డులు, బహుమతులు ప్రదానం చేసి ప్రశంసించాయి. తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలు, సురవరం ప్రతాపరెడ్డి పురస్కారం, బూదపూరి సుబ్రహ్మణ్యశాస్త్రి పురస్కారం (కడప), కవిత్రయ అవార్డు (నెల్లూరు), ఎర్రనపీఠం అవార్డు (ఒంగోలు), నన్నయ శరత్పూర్ణిమ అవార్డు (రాజమండ్రి), భావరాజు రంగనాయకమ్మ అవార్డు (బెంగుళూరు) వంటివి సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు.

అదేవిధంగా పలు సమాచార ప్రసార ప్రచారాల ద్వారా తెలుగు సాహిత్య విలువలను పునరుద్ధరించారు. టీవీ, రేడియోలో పలు ప్రసంగాలు చేశారు. వివిధ సాహిత్య పత్రికలలో విభిన్నాంశాలపై వ్యాసాలను ప్రచురించారు.

'మహాభారత మాద్యంత మహృద్యము. అయినను వయోభిరుచిభేదమును బట్టి కొందఱాది సభాపర్వములను, కొందఱు విరాటోద్యోగములను, కొందఱు శాంత్యానుశాసనికములను ఎక్కువగా నభిమానింతురు. పలువురు విరాటోద్యోగములకు ప్రాధాన్య మొసంగుదురు. తిక్కన విరాట పర్వారంభమున 'హృదయాహ్లాది చతుర్థ మూర్జిత కథోపేతంబు, నానారసాభ్యుదయోల్లాసి విరాట పర్వము' అని విరాట పర్వమునందలి గుణములు పేర్కొనెను. ఈ విశేషణములన్ని పర్వములకును సాధారణముగను విరాట పర్వమునకు ప్రత్యేకముగను అన్వయించును. ఇతర పర్వములందు కంటె విరాటోద్యోగములందు తిక్కన స్వతంత్ర కల్పనా చాతుర్యమెక్కువగా కనిపించును. తిక్కన భారతమునంతను మూలముతో పోల్చి అందలి మార్పులను, ఔచిత్యపు తీర్పులను సమగ్రముగా ప్రదర్శించు యెవ్వరికైనను మహాభారమనిపించును. అందుకే చి.సౌ సుమతి విరాటోద్యోగ పర్వములు రెండింటిని మాత్రమే గ్రహించి ఆ మార్పు తీర్పులను నేర్పుతో ప్రకటించినది. ఇతర పర్వముల విషయమున నీ మార్గమవలంబింపనెంచు వారికీ సిద్ధాంత వ్యాసమొజ్జబంతి యగుననుటలో సందేహము లేదు. ఆమె దీనిని రచించుటలో చూపిన ప్రతిభా ప్రావీణ్యములట్టివి' (పుట.5) అని కళా ప్రపూర్ణ డా.దివాకర్ల వెంకటావధాని 'తిక్కన చేసిన మార్పులు - ఔచిత్యపు తీర్పులు' పుస్తకానికి ముందుమాట రాస్తూ వ్యాఖ్యానించిన అంశాలు.

డా.జి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో వెలువడిన మొట్టమొదటి పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం ఇది. ఆచార్య సుమతీనరేంద్ర భారతీయ ధార్మిక గ్రంథాల పట్ల ఆసక్తి, సాహిత్య అభినివేశం కలది. సాహిత్య పరమైన ఆలోచన, విచక్షణ ఈ సిద్ధాంత గ్రంథం రూపొందించడంలో ఆమెకు తోడ్పడి ఉండవచ్చు. పరిశోధనా మూలాలకు ఈ గ్రంథం ఒక దృష్టాంతంగా నిలుస్తుంది. ఈ గ్రంథంలో సుమతీ నరేంద్ర రెండు ప్రధానమైన అంశాలపై తన దృష్టిని సారించారు. ఒకటి తిక్కన తన భారతంలో అమూలక కల్పనలను నిర్ధారించి, వాటి ప్రాశస్త్యాన్ని ప్రకటించడం. రెండవది ఆ అమూలక కల్పనల్లో గల సందర్భోచిత అంశాలను, ఔచిత్యపరమైన చర్చను విమర్శనాత్మకంగా నిరూపించడం. ఈ రెండింటిలోనూ ఆచార్య సుమతీ నరేంద్ర ప్రత్యేకమైన పరిశోధనా ఒరవడిని, మెలుకువలను ప్రదర్శించారు. ఔచిత్య చర్చ చేసేదిశగా కావ్య లక్షణాలను విగడించారు. కావ్య జీవితం, కావాత్మ, కావ్య శరీరం, కావ్యాంగాలు వంటివి వర్ణిస్తూనే రసం, వర్ణనలు, కల్పనలు, పాత్ర గుణశీలాలను గురించి స్పష్టంగా తెలియజేశారు.

ఈ సిద్ధాంత గ్రంథాన్ని ఆమె ఆరు అధ్యాయాలుగా విభజించారు. సన్నివేశ కల్పనము, ఔచిత్య విభాగ విచారము, వర్ణనల వైశిష్ట్యము, పాత్రచిత్రణ ప్రాగల్భ్యము, అంగాంగిరస పోషణము, ఉపాఖ్యానోపదేశము. మహాభారతంలోని విరాటోద్యోగ పర్వాలలో తిక్కన చేసిన ఔచిత్యపు మార్పులను విశ్లేషించారు.

మొదటి విభాగంలో సన్నివేశ కల్పనకు సంబంధించిన విషయాలను ప్రస్తావించారు. కల్పనా ప్రయోజనాలైన ఆకృతి, అలంకృతి, నిర్మితి, వ్యాస్మృతి వంటివి వర్ణించారు. లాక్షణికులు నిర్దేశించిన కల్పనా స్వరూప స్వభావాలను వివరించి, తిక్కన చేసిన అనువాదంలో కల్పనాస్థానాన్ని వివేచించారు. క్షేమేంద్రుడు తన లక్షణ గ్రంథంలో ఔచిత్య విచార చర్చను ప్రస్తావించినప్పుడు ఇరువైఏడు ఔచిత్య భేదాలను పేర్కొన్నారు. ఆచార్య సుమతీ నరేంద్ర వాటిని అయిదు శాఖలుగా వర్గీకరించి వివేచించారు. 'వాక్య, వస్తు, పాత్ర, రస, రచనా' శాఖలుగా విభజించి, తిక్కన చేసిన సన్నివేశ కల్పనలో వృత్తౌచిత్యాన్ని ప్రత్యేకంగా గణించారు. కావ్య ప్రయోజనాన్ని ఆశించి విరాటోద్యోగ పర్వాలలో ఔచిత్యభేదాలను ప్రతిక్షేపించారు.

విరాటోద్యోగ పర్వాలలో 'ఉత్తరను బృహన్నలకు అప్పగించుట, ఉత్తరాభివరణానం, కీచక విరహం, దుర్యోధనుని నీత్యుపాయాలు, పాండవుల ఏకాంతమందిర సమావేశం వంటి సన్నివేశ కల్పనల్లో ఔచిత్య పోషణను సమర్థవంతంగా అధ్యయనం చేశారు. అన్నింటిలో కల్పనా ప్రయోజనాలను పేర్కొన్నారు. 'ఆకృతి, అలంకృతి, నిర్మితి, వాసృతి' వంటివి ఆయా సన్నివేశ కల్పనల్లో ఎంతటి ప్రాధాన్యతను సంతరించుకున్నవో వివరించారు. తిక్కన చేసిన సన్నివేశ కల్పన కథాంశాన్ని పరిపుష్టం చేయడానికి ఎంతగా దోహదం చేసిందో ఆమె చేసిన లక్ష్య లక్షణ సమన్వయం ద్వారా గ్రహించవచ్చు.

రెండవ విభాగంలో ఔచిత్యాంశాలను వర్గీకరించారు. తిక్కన విరాటోద్యోగ పర్వాలలో కల్పించిన అమూలకాంశాలను పేర్కొన్నారు. అందులో వాక్య సంబంధమైనవి, వస్తు సంబంధమైనవి, పాత్ర సంబంధమైనవి, రస సంబంధమైనవి, రచనా సంబంధమైనవి ప్రత్యేకంగా వర్ణించి; ఔచిత్య చర్చ చేశారు. ఇందులోనే వృత్తౌచిత్యాన్ని ప్రదర్శించారు. క్షేమేంద్రుడు ప్రవచించిన ఇరువైఏడు ఔచిత్య భేదాలను తెలియజేశారు. అందులో పదం, వాక్యం, క్రియ, కారకం, లింగం, వచనం, కాలం, నిపాతం, నామం, ఆశీస్సు, ఉపసర్గం, విశేషణం వంటి ఔచిత్య భేదాలను వాక్యసంబంధి శాఖగా; ప్రబంధార్థం, దేశం వంటి ఔచిత్యభేదాలను వస్తు సంబంధి శాఖగా; కులం, వ్రతం, సత్త్వం, స్వభావం, అవస్థ వంటి ఔచిత్య భేదాలను పాత్ర సంబంధిశాఖగా; గుణం, అలంకారం, రసం వంటి ఔచిత్య భేదాలను రస సంబంధి శాఖగా; తత్త్వం, అభిప్రాయం, సార సంగ్రహం, ప్రతిభ, విచారం వంటి ఔచిత్య భేదాలను రచనా సంబంధి శాఖగా విభజించి విరాటోద్యోగ పర్వాలలో సారూపింపజేశారు. క్షేమేంద్రుడు తన సువృత్త తిలకంలో పేర్కొన్న వృత్తౌచిత్యాన్ని సుమతీ నరేంద్ర ప్రత్యేక ఔచిత్య భేదంగా స్వీకరించారు. కావ్యాన్ని వర్ణించేటప్పుడు వివిధ ఔచిత్యాలను ప్రమాణంగా నిర్ణయిస్తారు. వాటిలో పాత్రౌచిత్యం, సన్నివేశ కల్పనం, సంభాషణౌచిత్యం, జాతీయౌచిత్యం, లోకోక్త్యాచిత్యం, భాషౌచిత్యం, వర్ణనౌచిత్యం వంటివి ఆధునిక విమర్శకులు ప్రత్యేకంగా పాటిస్తారు. సుమతీ నరేంద్ర ప్రామాణిక పరిశోధనకు ఈ విధానం ఉపయుక్తంగా నిలిచింది.

వాక్య సంబంధి ఔచిత్య భేదంలో అధిక్షేప వాక్యాలు, తార్కిక వాక్యాలను ఉదాహరించారు. ఉద్యోగ పర్వంలో భీష్ముడు కర్ణుడిని మందలిస్తూ చెప్పిన పద్యాన్ని సుమతీ నరేంద్ర పేర్కొన్నారు.

'ఉ. చిక్కని పోటు మానిసి విసీ వినువారలు నవ్వనేమిగా
నెక్కుడు మాటలాడెద వహీన పరాక్రమ శాలి యర్జునుం
డొక్కడ యార్వురన్ మనల నుగ్ర రణంబున గెల్చె నిన్న నే
డిక్కడ బల్కులన్ గెలిచె దీనతనిన్ మన రాజు కొల్వునన్ (5-1-253)

అనే పద్యంలో అధిక్షేప ఔచిత్యం ఉందని ఆమె విమర్శించారు. యుద్ధరంగంలో విఫలుడై కూడా తన వాక్శూరత్వాన్ని ప్రకటిస్తూ నిండుసభలో బీరాలు పలుకుతున్న కర్ణుడిని భీష్ముడు ఔచిత్యం వీడకుండా అధిక్షేపిం

చాడనే విషయాన్ని ఆమె వివరించారు. అదేవిధంగా తార్కిక ప్రయోగ వాక్యాలను కూడా ఉద్యోగ పర్వంలోనే సుమతీ నరేంద్ర గుర్తించారు. తిక్కన ప్రయోగించిన తర్కబద్ధమైన మీమాంసను ఆమె ఇందులో ఉదా హరించారు.

సారవంతమైన ఆలోచనా విధానానికి, వాక్యాలు సంగ్రహం కావడానికి తిక్కన తార్కిక దృష్టి అనువైందిగా ఆమె ప్రశంసించారు. అందుకే ఉద్యోగ పర్వంలో ధర్మ రాజు పలికిన రెండు పద్యాలు ఆంధ్రావళి ప్రశంసను పొందుతాయని అన్నారు. ఇవి నిర్మాణంలోనూ, విషయం ప్రతిపాదనలోను సజాతీయతను ప్రదర్శిస్తున్నట్టు ఆమె తెలియజేశారు. ఈ రెండు పద్యాలలో నిశ్చయార్థం స్పష్టంగా ద్యోతకమవుతుందన్నారు. అందులో అభిప్రాయ ప్రతిపాదనం, స్థిరీకరణం, పూర్వపక్ష ప్రతి సమాధానం, నిశ్చితార్థ స్పష్టీకరణం అనేవి ప్రయోగింపబడినట్టు వివ రించారు. తార్కిక వాక్య సంబంధమైన ఔచిత్య భేదంగా ఉద్యోగపర్వంలో **'పగ యడగించు టెంతయు శుభంబది లెస్స యడుగునే' (5-3-21) 'కావున శాంతి బొందుటయు కర్జము దానదియట్టులుంతె' (5-3-22)** అనే పద్యాలను ఉదాహరణంగా సుమతీ నరేంద్ర పేర్కొన్నారు.

వృత్తౌచిత్యంలో తిక్కన ప్రత్యేకంగా ప్రయోగించిన ఛందోరీతులను సుమతీ నరేంద్ర పేర్కొన్నారు. స్రగ్ధర, శార్దూలం, మత్తేభం, చంపకం, ఉత్పలం, సీసం, తేటగీతి, ఆటవెలది, కందం వంటి వాటిలో ఔచిత్య వంతమైన వర్ణనలు, రసం, పాత్రల గుణగణాలు తిక్కన ప్రయోగిం చిన తీర్పును ఆమె వ్యక్తపరిచారు.

మూడవ విభాగంలో 'వర్ణనలు- వైశిష్ట్యం' గూర్చి సవివరంగా తెలియజేశారు. తిక్కన తన కావ్యాన్ని 'ప్రబంధ మండలి' అన్న నేపథ్యంగా సుమతీ నరేంద్ర విరాటోద్యోగ పర్వాలలోగల అష్టాదశ వర్ణనలను ప్రత్యేకంగా పేర్కొ న్నారు. వీటిని ప్రకృతి, వస్తు, యుద్ధ వర్ణనలుగా విభ జించారు. ప్రకృతి వర్ణనల్లో తిక్కన వర్ణించిన ప్రభాత కాలవర్ణన, సూర్యాస్తమయ వర్ణన, చంద్రోదయ వర్ణనలను పేర్కొన్నారు. వస్తు వర్ణనల్లో కథా వస్తు పరంగా ధర్మరాజు, భీముడు, నకులుడు, సహదేవుడు, ద్రౌపది, అర్జునుడు మొదలగువారి ఇతివృత్తాలకు సంబంధించిన కథాంశం; అదేవిధంగా ఉత్తరాభిమన్యుల వివాహం, శమీవృక్షం నర్తనశాల వర్ణన వంటివి ఆమె విశ్లేషించారు. యుద్ధ వర్ణనల్లో కూడా భీమ మల్లయుద్ధం, భీమ కీచక ద్వంద్వ యుద్ధం, ఉత్తర గోగ్రహణం మొదలైన యుద్ధ విశే షాంశాలను తిక్కన ఎంత ఔచిత్య పరిపోషకంగా ప్రదర్శిం చారో ఆమె వింగడించారు.

నాల్గవ విభాగంలో 'పాత్ర చిత్రణం - తిక్కన నేర్పు'ను గూర్చి సుమతీ నరేంద్ర పేర్కొన్నారు. మూడు విభాగాల్లో సన్నివేశ కల్పన, ఔచిత్య భేదాలు, వర్ణనలను పేర్కొని ఇందులో పాత్ర చిత్రణను ప్రత్యేకంగా అధ్యయనం చేయడంలో ఆమె మూర్తిమత్వం అవగతమవుతుంది.

తిక్కన విరాటోద్యోగ పర్వాలలో భారత కథకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడని; ఉపాఖ్యానాలు, ఉపదేశా వంటివి క్లుప్తంగా పేర్కొన్నాడని ఆమె వివరించారు. ఆ నేపథ్యం లోనే విరాటపర్వంలో తిక్కన భారతకథలోనే అంతర్నాట కాన్ని చిత్రించారని, ఎంతో రస స్ఫోరకంగా ప్రదర్శించారని తెలియజేశారు. ఇందులో పాండవులు అజ్ఞాత వేషధారులై నటించగా; భీముడు, ద్రౌపది ప్రధాన పాత్రలుగా ఎన్నదగి నవి పేర్కొన్నారు. ఈ పాత్రల్లో తిక్కన చేసిన మార్పులు అధికంగా ఉన్నాయని అన్నారు. బృహన్నలగా అర్జునుడిని వర్ణించినా, ఆ పాత్రలో అధికమైన మార్పులేమి చేయ లేదన్నారు. యుద్ధ వర్ణనల్లో తిక్కన చేసిన అర్జునుడి ప్రసక్తిని ఈ విభాగంలో ఆమె పేర్కొన్నారు. ఉద్యోగ పర్వంలోని ధర్మరాజు, శ్రీకృష్ణుడు, సంజయుడు, ధృత రాష్ట్రుడు, దుర్యోధనుడు వంటివి ప్రధాన పాత్రలుగా ఆమె పేర్కొన్నారు. పాత్ర వ్యక్తిత్వ తీర్పు, ఓర్పు వంటివి ఈ పర్వంలోనే ద్యోతకమవుతాయని తెలియజేశారు.

అయిదవ విభాగంలో 'రసాభ్యుదయం - రసోల్లాసం' అని తిక్కన కూర్చిన రస ప్రాధాన్యతను సుమతీ నరేంద్ర వివేచించారు. 'విభావానుభావ సంచారీ సంయోగాత్

రసనిష్ఠ:' అని ఆలంకారికుల నిర్వచనాలను దృష్టాం తాలుగా నిలిపి, తిక్కన రచించిన కథాంశాలలో రస సమీక్షను అర్థవంతంగా ఆమె పేర్కొన్నారు. కావ్యేతి హాసమైన భారతం రసస్ఫోరకమైంది. ఇతిహాస గతమై బహునాయకాశ్రమైంది. అందుకే సుమతీ నరేంద్ర నాయక చిత్తవృత్తిని పేర్కొంటూనే అంగిరస ప్రవృత్తిని వివరించారు. అంగిరస వాదాలు, అన్వయ భేదాలు ప్రత్యేకంగా వివ రించారు. ఇందులోనే అంగిరసాన్ని అభ్యుదయంగా, అంగరసాన్ని ఉల్లాసంగా విభజించారు. అంగిరసాభ్యు దయం, అంగరసోల్లాసంగా ఆమె వర్ణిస్తూ అన్నింటిలో విశిష్టతను పొందిన ధర్మవీర స్వభావాన్ని పేర్కొన్నారు.

తర్వాత ఆరవ విభాగంలో తిక్కన కావించిన 'ఉ పాఖ్యానాలు - ఉపదేశాలు' సుమతీ నరేంద్ర తెలియ జేశారు. కథా సందర్భానికి ఔచితీమంతంగా తిక్కన చేసిన ఉపాఖ్యానాలను - ఉపదేశాలను ఆమె పేర్కొన్నారు. విరాటోద్యోగ పర్వాలలో తిక్కన కొన్ని ఉపాఖ్యానాలను, ధర్మబోధను సూచించి వదిలివేశాడని, మరికొన్ని వృత్తాం తాలను అసలేమి పేర్కొనకుండానే వదిలివేశాడని, ఇంకొ న్నింటిని సంగ్రహంగా రచించాడని, మిగిలినవాటిని సార వంతంగా, సంగ్రహంగా సంక్షేపించాడని ఆమె ఆరోపిం చారు. వాటిల్లో సనత్సు జాతీయం, విదులా సంజయో పాఖ్యానం వంటివి సూచించి వదిలివేసినవిగా పేర్కొ న్నారు. దత్తాత్రేయ - సాధ్యుల సంభాషణ, బోయవాడు - పక్షుల కథ, బోయలు -తేనెకథ వంటివి తిక్కన సూచిం చకుండానే వదిలి వేశాడని అన్నారు. మిక్కిలి సంగ్రహంగా రచించిన భాగాల్లో గరుడ గర్వభంగం, గాలవ్యోపాఖ్యానం, ఉలూకుని వృత్తాంతం, విదురనీతి, శ్రీకృష్ణ కర్ణ సంవాదం, పురందర విజయోపాఖ్యానం, అంబోపాఖ్యానం వంటి వాటిని సుమతీ నరేంద్ర తీసుకొని చక్కగా వర్ణించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర రచించిన వ్యాసమతి, భాసమతి, సౌమనస్యం వంటి వ్యాస సంపుటులు సాహితీ విమర్శకుల పరిశీలనా దృష్టికి తార్కాణంగా నిలుస్తాయి. ప్రస్తుత వ్యాస పరిమితి దృష్ట్యా వ్యాసమంజరిగా పేర్గాం చిన 'సౌమనస్యం' గూర్చి ప్రస్తావించదలిచాను. ఈ వ్యాస సంపుటిలోని మొదటి వ్యాసంలో 'తెలుగులో పురాణేతి హాసాల ప్రాశస్త్యం' గురించి తెలియజేశారు. తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రాచీనమైన ప్రక్రియగా పేరు గాంచినవి పురాణాలు. ఇది వ్యాససంకలమైనా; దైవ, క్షేత్ర, స్థల ప్రారబ్ధ ప్రాశస్త్యాలను తెలుపుతున్నాయి. పురాణాలకు సంబంధించిన అత్యంత ప్రాచీన నిర్వచనాలను సుమతీ నరేంద్ర వివరించారు. 'పురాభవమితి పురాణమ్', 'పురా పూర్వస్మిన్ భూతమితి పురాణమ్', 'పురానీయతే ఇతి పురాణమ్', 'పురానవం భవతి పురాణమ్', 'పురాపి నవమ్ పురాణమ్' వంటి నిర్వచనాలను ఇచ్చి పురాణానికి ఉన్న అత్యంత ప్రాచీన ప్రాశస్త్యాన్ని తెలియబరిచారు. ఇంకా ఈ వ్యాసంలో పురాణాలకు పంచలక్షణాలను వివ రిస్తూ...'సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణిచ వంశాను చరితంచైవ పురాణం పంచలక్షణం' అంటూ పురాణాల సమగ్రతను వెల్లడించారు. పురాణాల చరిత్ర అద్భుత మైందని, సృష్టి స్థితి లయల కారణ జన్మం పురాణాల ద్వారా తెలుస్తుందని, యుగాల ఆరంభం, మనువు పుట్టుకలకు సంబంధించిన చర్చనీయాంశాలు పురాణాల కథాక్రమంలో వివరించబడ్డాయని ఆమె తెలిపారు. విశ్లేషణాత్మకమైన విషయాలు ఈ వ్యాసంలో రచయిత్రి పొందుపరిచారు. పురాణాలకు సంబంధించిన సమగ్రమైన విషయాలకు ఈ వ్యాసం ఒక మూలాధారంగా నిలుస్తుం దనడంలో అతిశయోక్తి లేదు. అదేవిధంగా ఇతిహాసం గూర్చి తెలుపుతూ పురాణేతిహాసాల అవిభాజ్య సంబం ధాన్ని వర్ణించారు. కథాంశంతో కూడిన ఇతిహాసం లోక రీతిని, నడవడికను తెలుపుతుందని; పురాణం ప్రాచీన యుగధర్మం, నీతి, న్యాయం, సత్యసాధన వంటి విష యాలతో మేళవింపు ఉంటుందని; ఈ రెండింటి రచనా నేపథ్యం తెలుగు సాహిత్యంలో సామాజిక, సాంస్కృతిక, ధార్మిక, మతపరమైన అభివృద్ధికి బాటలు వేశాయని ఆమె పరిశీలనలో అర్థమవుతుంది.

'కవిత్రయ కవితానుశీలనం'లో నన్నయ, తిక్కన, ఎర్రనల కవితా తాత్త్వికతను అద్భుతంగా వర్ణించారు.

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC Approved Journal No. 42500

ఆదికవి, ఉభయకవిమిత్రుడు, ప్రబంధ పరమేశ్వరుడు వంటి బిరుదులు కలిగిన కవిత్రయం అంతర్గత కవిత్వ రేఖను ప్రసరింపజేసి; భారతంలో నవజీవన కాంతులను వెలుగింపజేశారని ఈ వ్యాసం ద్వారా ద్యోతకమవుతుంది. కవిత్రయం కవితా నాడిని రచయిత్రి అత్యంత సున్నితంగా వివరించారు. కవిత్రయం వారు అనుసరించిన ఛందో వైవిధ్య పద్ధతులను, అలంకార విశిష్టతలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. నన్నయ కవితా రీతులను ప్రసన్న కథా కలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం వంటివాటిని సోదాహరణంగా విశ్లేషించారు. ఈవిధంగా సమగ్రంగా, సంక్షిప్తంగా వ్యాసం రాయగల నేర్పు కేవలం సుమతీ నరేంద్రకే ఉందంటే అతిశయోక్తి కాదేమో!?

'తిక్కన కవితా ఔచిత్యం' మీద పరిశోధన చేసిన నేర్పు ఉండటం వల్ల కావచ్చు సుమతీనరేంద్ర 'తిక్కన కవితా తత్త్వం' అనే వ్యాసం రచించారు. ఆమె ప్రాచీన కవిత్వం మీద సాధికారత ప్రదర్శించిందంటే తిక్కన కవిత్వమే అందుకు సాధనంగా ఉపయోగపడిందని చెప్పవచ్చు. ఈ ఒక్కవ్యాసమే గాక చాలా వ్యాసాలు తిక్కన కవితా సౌశీల్యాన్ని నేపథ్యంగా చేసుకొని వచ్చినవే.

మనీషి, గొప్ప తాత్త్వికుడు. తిక్కన కవిత్వం మీద సుమతీ నరేంద్రకు అంతటి అభిమానం ఎందుకు కలిగిందని ఆలోచిస్తే ఇద్దరికి స్థానీయమైన సంబంధం ఉంది. సుమతీనరేంద్ర జన్మస్థలం నెల్లూరు కావడం, తిక్కన నడయాడిన ప్రదేశంలో ఆమె పుట్టి పెరగడం ఆ అభిమానానికి ఒక హేతువుగా మారి ఉండవచ్చు. స్వాభిమానం స్థలాభిమానం విడదీయరానివి. సుమతీనరేంద్ర ప్రాంతీయమైన ప్రశస్తిని దశదిశలా చాటడంలో, అస్తిత్వ రూపురేఖలను సజీవంగా నిలపడంలో, తిక్కన కవిత్వ విశిష్టతను పరిశీలించి తెలుగు సాహిత్యంలో సుస్థిరతను సాధించడంలో ఆమె చేసిన పరిశోధన, ఈ వ్యాసం నేపథ్యం తార్కాణంగా నిలుస్తాయి. తిక్కన కవిత్వాశయాలు; అనువాద విధానం, భాష, తెలుగుమాటల తీరు, నాటకీయత, రసపోషణ, ధ్వని, వర్ణనలు, ముఖ్యంగా హరిహరనాథ తత్త్వం, భారతంలో అతను ప్రదర్శించిన రచనా విధానం వంటి వాటిని సుమతీ నరేంద్ర సోదాహరణంగా విశ్లేషించారు.

'తిక్కన యుగకవులు' వ్యాసం కూడా చాలా ప్రాశస్త్య మైంది. తిక్కనకు సమకాలికులైన కవులను గూర్చి, వారి రచనా నేపథ్యాల గూర్చి విశ్లేషించారు సుమతీ నరేంద్ర. ఇందులో తిక్కనకు ప్రత్యక్ష శిష్యులున్నారు, పరోక్షంగా సంస్కృతాంధ్ర కవులు కూడా ఉన్నారు. 'ఉభయ కవిమిత్రుడు' అనే బిరుదు ఆయా భాషా కవి పండితులతో మెలిగిన సాన్నిహిత్యం, సందేహ నివృత్తి, కవిత్వ ధారకు సంబంధించిన మెళకువలు విడమరిచి చెప్పడం వల్ల సిద్ధించిందే. సుమతీనరేంద్ర తిక్కనకు సాటిగా వారి సమకాలికులను నిలపడం ఇందుకు ఉదాహరణగా భావించవచ్చు. కేతన తిక్కన మూర్తిమత్వాన్ని ఆధారంగా కవిత్వ వర్ణన గావించిన విషయం తెలిసిందే. దశకుమార చరిత్ర అవతారికలో తిక్కనను కవిత్వ చిత్రంగా తీర్చిదిద్ది, మూర్తిమత్వం ఆధారంగా చక్కని రూపునిచ్చిన ఘనతను సుమతీనరేంద్ర కొనియాడారు. అదేవిధంగా మారన, మంచన, బద్దెన, కృష్ణమాచార్యులు, గోనబుద్ధారెడ్డి, హుళక్కి భాస్కరుడు వంటి వారిని సవివరంగా వర్ణించారు. అందరూ కవిత్వపరంగా ఉద్దండులే. సాహితీ చరిత్రలో ఒక్కో అధ్యాయాన్ని ఆర్జించిన వారే. వారి కవిత్వ పటుత్వం ద్వారానే తెలుగు సాహిత్యం వికాసం చెందింది. గోన బుద్ధారెడ్డి 'రంగనాథ రామాయణం', హుళక్కి భాస్కరుడి 'భాస్కర రామాయణం' ప్రాశస్త్య విషయాలు తెలుగు సాహిత్యంలో రామాయణ కీర్తి సుమతీ నరేంద్ర ఈ వ్యాసంలో పేర్కొన్నారు.

'మహాభారతంలో స్త్రీ పాత్రలు' ఒక స్త్రీగా సుమతీ నరేంద్ర ప్రాచీన కావ్యేతిహాసాల్లో గల స్త్రీ పాత్రలను అధ్యయనం చేయడం స్వాభిమానికం. సముచితం. సంప్రదాయతను కాపాడేవిధంగా, ప్రాచీన ధర్మాలను పునరుజ్జీవనం చేసే విధంగా ఆమె ఎప్పటికి పాటు

పడుతూనే ఉంటారు. పరిశోధనకు ప్రాచీన కవిని ఎంచుకున్నప్పటి నుంచి ధార్మిక విషయాల పట్ల అభిరుచిని, ఆసక్తిని ఏర్పరచుకున్నారు. తన అస్తిత్వ మూలాలు, కుటుంబ నేపథ్యం, సాంస్కృతిక నేపథ్యం, హిందూ మత ప్రాబల్యం కలిగిన ప్రదేశం నెల్లూరు ప్రాంతం కాబట్టి, అటువంటి లక్షణాలు సుమతీ నరేంద్రలో అంతర్లీన ధర్మాలను వ్యక్తపరుస్తున్నాయి. అందుకే మహాభారతంలో స్త్రీ పాత్రలను అధ్యయనం చేయగల సామర్థ్యాన్ని ఆమె సాధించారు. ఏ సమాజాన్ని సంస్కృతి పరంగా అధ్యయనం చేయాలన్నా ఆ సమాజపు స్త్రీల ఆచార సంప్రదాయాల జీవన నేపథ్యాలను, వ్యవహార శైలి వంటివి పరిశీలిస్తే తెలుస్తుందంటారు పెద్దలు. తద్వారా ఆ సమాజాన్ని ఒక సాంస్కృతిక అంచనా కిందికి తీసుకొని రావచ్చు. ఇటువంటి ప్రాతిపదికను దృష్టిలో పెట్టుకొని సుమతీనరేంద్ర భారతీయ సమాజాన్ని అధ్యయనం చేయడానికే నాటి భారత స్త్రీ పాత్రలను పరిచయం చేశారనిపిస్తుంది. జ్ఞానం పరంగా, సౌశీల్యం పరంగా, శౌర్యం - ధైర్యం పరంగా, ధర్మం - సత్యం పరంగా ఒక్కొక్క స్త్రీ పాత్ర కనబరచిన తెలివితేటలను, చురుకుదనాన్ని సుమతీ నరేంద్ర విడమరిచి వర్ణించారు. ఇందులో సత్యవతి, గాంధారి, కుంతి, ద్రౌపది, సుభద్ర, ఉలూచి, చిత్రాంగద, హిడింబి, ఉత్తర, సుధేష్ణ, కద్రువ వినతలు, శకుంతల, దమయంతి, సావిత్రి, చంద్రమతి, శర్మిష్ఠ, దేవయాని, మాధవి, సుకన్య వంటి సుప్రసిద్ధ స్త్రీ పాత్రలను గూర్చి సుమతీ నరేంద్ర వర్ణించారు. ఒకే వ్యాసంలో సమగ్రంగా ఇంతమందిని విశ్లేషించడం అంటే ప్రాచీన భారతీయ సంస్కృతిని రికార్డు చేయడంగానే భావించాలి.

'తిక్కన చిత్రించిన ద్రౌపది' అనే వ్యాసం సుమతీ నరేంద్ర అంతకుముందు రాసిన స్త్రీ పాత్రలకు కొనసాగింపుగా రచించి ఉండవచ్చు. భారత స్త్రీ పాత్రల్లో ద్రౌపదికి ఎంతటి ప్రాశస్త్యం ఉందో అందరికి తెలిసిన విషయమే. అపురూప సౌందర్యవతిగా ద్రౌపది తిక్కన చిత్రీకరణలో రూపుదిద్దుకుందని సుమతీనరేంద్ర వివరించారు. గంధర్వ కన్యలకు సాటిగా ద్రౌపది సౌందర్యం కొనియాడబడిందని ఆమె తెలిపారు. ద్రౌపది ధైర్యం, స్థైర్యం పాండవుల వీర పరాక్రమాలకు ఆయువు పట్టుగా నిలిచాయనడంలో అతిశయోక్తి లేదు. సుమతీ నరేంద్ర ద్రౌపదిలో సహనం, వ్యక్తిత్వం, కర్తవ్యదీక్ష, రాజ్యకాంక్ష, శ్రీకృష్ణుని సోదరిగా పరిపూర్ణత్వం సాధించడం వంటివి ప్రత్యేకంగా వర్ణించారు. తిక్కన ద్రౌపదిని నిలువెత్తు విగ్రహంగా నిలబెట్టడంలో ఆయన చూపిన కవిత్వధార ఎంత విలువైందో సుమతీ నరేంద్ర వివరించారు. ముఖ్యంగా ద్రౌపది పుట్టుపూర్వోత్తరాలు, అరణ్యవాసం - అజ్ఞాతవాసంలో ఆమె అనుభవించిన కష్టనష్టాలు, జూదంలో నరేంద్ర వర్ణించారు. తిక్కన ద్రౌపదిగా ఆమె తన వ్యాసంలో ప్రతిక్షేపించారు. నన్నయ, ఎర్రనాదుల కంటే తిక్కనకే ద్రౌపది అత్యంత ఆత్మీయురాలుగా సుమతీ నరేంద్ర వెల్లడించారు. ఉపపాండవుల విషయంలో కూడా అశ్వత్థామను నిలదీయడంలో ద్రౌపది మాతృవేదనను ప్రదర్శించారు. మొత్తంగా సమగ్ర సౌష్ఠవాన్ని ప్రదర్శించిన తిక్కన కవితా శిల్పం ద్రౌపదిని ఒక చిత్రికగా నిలబెట్ట గలిగిందని ఆమె నిరూపించారు.

తెలుగు సాహిత్యంలో స్త్రీ పరంగా ఆలోచించడంతో స్త్రీవాదం ఉద్భవించింది. ప్రపంచ దేశాల్లో ఏర్పడిన స్త్రీ సాధికారతా విషయాలు తెలుగు సాహిత్యంలో కూడా చోటు చేసుకున్నాయి. ప్రతి విమర్శలోను స్త్రీ చైతన్యాన్ని, స్త్రీ సమస్యలను పరిష్కార మార్గాల పట్ల అనువైన పద్ధతులను ఏర్పరచడానికి అవకాశం లభించింది. విమర్శ - పరిశోధనను వ్యాసం ఆ దిశగా ప్రయత్నం చేయడం ఆధునిక కాలంలో అనివార్యంగా భాసిల్లింది. సుమతీ నరేంద్ర స్వయంగా స్త్రీగా పరాయి స్త్రీలలో గల స్వాభావికతను, మన:స్థితిని అవగతం చేసుకొనే సౌమనస్యం గలవారు. ఈ వ్యాసరచన కాలం నాటి పరిస్థితులు గానీ, సామాజిక స్థితిగతులు గానీ ఆమె ఈ అంశాన్ని ఎన్నుకోవడానికి కారణం కావచ్చు. 'మహాభారతం - స్త్రీల సమస్యలు' అనే వ్యాసం స్త్రీపరంగా నాటి సమాజం ఏవిధంగా రూపుదిద్దు

కుందో అత్యంత నేర్పుతో పరిశీలించారు. 'యత్ర నార్యంతు పూజ్యతే రమంతే తత్ర దేవతా:' వంటి ఆర్యోక్తులకు అనుసరణీయంగా నాటి సాంస్కృతిక జీవనం ఉన్నా; సామాజికంగా భారతంలో స్త్రీలు అనుభవించిన సమస్యలను సుమతీ నరేంద్ర వెల్లడించారు. 'భారతంలో ఉన్నది లోకంలో ఉంది. లోకంలో ఉన్నది భారతంలో ఉంది' అనే ప్రసిద్ధ ప్రవచనాలను మదించినప్పుడు లోకంలో ఉన్న ప్రతిబంధకాలు, ప్రతిక్షేపణలు నాటి స్త్రీలను శాసించే ఉంటాయి. బాల్య వివాహాలు, వివాహ వ్యవస్థ, పతివ్రతా లక్షణాలు, స్త్రీ పురుషుడి సొంత ఆస్తి, వైధవ్యం, కన్యాశుల్కం - వరకట్నం వంటి అంశాలన్నింటినీ సోదాహరణంగా సుమతీ నరేంద్ర వివరించారు.

'ఆముక్త మాల్యద - కథన వైశిష్ట్యం' వ్యాసం సుమతీ నరేంద్ర విమర్శా ప్రకర్షకు నిదర్శనంగా భావించవచ్చు. శ్రీకృష్ణదేవరాయ శైలి నారికేళపాకం. ఉత్కృష్టమైన కవిత్వ కాఠిన్యాన్ని అత్యంత సులువుగా అధ్యయనం చేసి కథన వైశిష్ట్యాన్ని తెలియజేశారు. 'ఆముక్త మాల్యద' లోగల కథాంశం పట్ల చరిత్రకారులు ప్రత్యేకమైన శ్రద్ధ ఆసక్తి కనబరుస్తుంటారు. ఎందుకంటే 'ఆముక్తమాల్యద' ప్రబంధం చోళదేశంలోని నాటి సామాజిక స్థితిగతులకు దర్పణం పడుతుంది. నాటి ఆంధ్ర కర్ణాట ప్రదేశాలలోగల ప్రజల ఆచార వ్యవహారాలను, జీవన స్థితిగతులను ప్రత్యక్షంగా వెల్లడిస్తుంది. అందుకే పరిశోధకులు, చరిత్రకారులు నాటి సామాజిక రాజకీయ విషయాలను రికార్డు చేయడానికి ఈ ప్రబంధాన్ని పునాదిగా స్వీకరిస్తారు. సుమతీ నరేంద్ర రచించిన ఈ వ్యాసం కథనపరంగా ఆముక్త మాల్యదను ఆవిష్కరించింది. విష్ణుచిత్తుడు, గోదాదేవి, యామునాచార్యుడు, ఖాండిక్యకేశిధ్వజులు, మాలదాసరి వంటి వారితో చక్కని ఇతివృత్తాలను పొందుపరచబడి ఉన్న ఆముక్తమాల్యదను రచయిత్రి విమర్శనాత్మకంగా పరిశీలించారు. ఈ వృత్తాంతాలకు ఆధారంగా నిలిచిన విష్ణుపురాణం, వరాహ పురాణం వంటి కథనాంశాలతో విశ్లేషించడం రచయిత్రి నిశితదృష్టికి సాపేక్షంగా నిలుస్తున్నాయి.

'సౌమనస్యం' వ్యాస సంపుటిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది 'ప్రాచీన తెలుగు సాహిత్యంలో చిత్రలేఖనం'. ఇది చాలా విశిష్టమైన వ్యాసం. సుమతీ నరేంద్ర అన్ని వ్యాస సంపుటాలలోనే ఈ వ్యాసం ప్రత్యేకతను సంతరించుకుంది. సాహిత్యం సన్నిహితమైంది. 'స: + హితం' - సాహిత్యం అనే నిర్వచనం తెలిసిందే. కాని కళలతో సాన్నిహిత్యం సాహిత్యానికి ఎలా? అనే విషయాన్ని ఈ వ్యాసంలో సమగ్రంగా తెలుసుకోవచ్చు. లలిత కళలతో సాహిత్యానికి సారూప్య ధర్మం ఉంది. చిత్రలేఖనం, శిల్పం, నృత్యం, సంగీతం వంటి కళలు సాహిత్యంలో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉంటాయి. ఇవన్నీ సోదర కళలు. సాహిత్యం వస్తు విధేయమే కాదని సుమతీ నరేంద్ర అభిప్రాయం. జీవకళతో కూడిన వస్తువు చిత్ర నేపథ్యాన్ని కలిగి ఉంటుందనేది ఆమె పరిశీలనాదృష్టి. కావ్యంలో ప్రతి సన్నివేశం వర్ణించేటప్పుడు ఏదో ఒక దృశ్యం పాఠకుల మనోఫలకం మీద కదలాడుతుంది. ప్రాచీన తెలుగు సాహిత్యం కళలకు పుట్టినిల్లు. అనివార్యంగానే కళావంతమైన వస్తు సంస్కృతిని కవులు తమ కావ్యాల్లో పొందుపరిచారు. కళా సంస్కృతులను వ్యాస నిర్దేశాలకు అనుగుణంగా సుమతీ నరేంద్ర వెల్లడించిన సన్నివేశాలు ఆయా చిత్రీకరణకు జీవం పోస్తున్నాయి. నన్నెచోడుడి 'కుమార సంభవం'లో గల ఒక పద్యం ఈశ్వరుడిని కళ్ళముందు చిత్రించినట్టుగా ఆమె పేర్కొన్నారు. ఇంకా హరివంశం, ఉషా పరిణయం, కాశీఖండం, శృంగారనైషదం, క్రీడాభిరామం, కవి కర్ణ రసాయనం వంటి కావ్యాలలో గల శిల్ప, చిత్రకళ రసహృదయులకు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని ఆమె వివరించారు.

ఆధునిక భావజాలం కలిగిన ఆచార్య సుమతీనరేంద్ర ఆ నేపథ్యంలోనే ఆధునిక వస్తు సంస్కృతికి దర్పణం పట్టే కవితా సంపుటాలు 'మొలకెత్తిన అక్షరం', 'అత్తరుసీమ' రచించినా వ్యాసపరిమితి దృష్ట్యా వీటిని వివరించలేక పోతున్నాను. ఈ కవితా సంపుటాలలో నిండా సుమతీ నరేంద్ర అనుభూతి గీతికలే విహరిస్తాయి. ఇవి నిత్య

చైతన్య జ్వలితమైన వీరి స్వభావానికి ప్రతీకలుగా నిలుస్తాయి. వస్తు ధ్వనికి, భావోద్వేగానికి నిదర్శనాలుగా ప్రతిబింబిస్తాయి. ఈ కవితల్లో విభిన్న వస్తు వైవిధ్యంతో పాటు సంఘటనా కౌశలం, సంవేదనం, అనుభవం అన్నింటికీ మించి మహోన్నత జీవన వ్యక్తిత్వం దర్శింపబడింది. అస్మిత, అస్తిత్వాలకు పథ నిర్దేశం చేయబడింది. జీవన తాత్వికతనంతా ఈ కవితా సంపుటాలలో నిక్షిప్తం చేసిన కవయిత్రి విభిన్న సంఘటనల వైవిధ్య సమాహారంగా అల్లారు. తన మనస్సులో కలిగిన సంస్పందనలకు వచన కవిత్వంలోనే వివరణాత్మకమైన విశ్లేషణ చేశారు. మొలకెత్తిన భావాలకు కవిత్వంతోనే ఊపిరి సెగలను అందించారు. సమాజంలో అడుగడుగున ఎదురవుతున్న సమస్యలెన్నింటికో తానొక చక్కని పరిష్కారదిశగా పయనించారు.

ఆచార్య సుమతీ నరేంద్ర మంచి పరిశోధకురాలిగా, సద్విమర్శకురాలిగా, కవయిత్రిగా, నాటక రచయిత్రిగా, సంపాదకురాలిగా సాహిత్య చరిత్రలో ఘనమైన స్థానం సాధించారు. అన్నిటికీ మించి ఉత్తమ అధ్యాపకురాలిగా ప్రాచీన, ఆధునిక తెలుగు సాహిత్య క్షేత్రంలో సేద్యం చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖలో మొలకెత్తిన అక్షరాలెన్నింటికో జీవధారగా నిలిచారు.

❀ ❀ ❀

# వర్తమాన లిపి – సామాజిక వ్యవస్థ

- డా॥. బూసి వెంకటస్వామి,
శాఖాధిపతి, తెలుగు విభాగం,
పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల,
పెదనందిపాడు, గుంటూరు జిల్లా.

మానవ జీవితం పరిణమశీలమైంది. పరిణామ శీల మైన మానవ జీవితంలో సమాజం ప్రముఖ పాత్ర వహి స్తుంది. సమాజంలో ప్రజల మధ్య ఏర్పడే అస్థిత్వాలను తొలగించడానికి కవులు, రచయితలు తమ రచనల ద్వారా ప్రయత్నిస్తారు. ఆ క్రమంలో ఎన్నో సాహిత్య ప్రక్రియలను ఊతకర్రగా మలుచుకొని సన్మార్గాన్ని ఏర్పరచడానికి పూనుకుంటారు. అటువంటి ప్రక్రియలలో విలక్షణమైనది వచన కవిత్వం. కవి యొక్క భావావేశాన్ని సరళ సుందరమైన భాషా శైలిలో అభివ్యక్తం చేయబడే వచన కవిత్వం ప్రపంచవ్యాప్తంగా ఆదరించబడుతుంది. వచన కవిత్వం ద్వారా సామాజిక జీవన వ్యవస్థను సరైన దారిలో నడిపించడానికి ప్రయత్నిస్తున్న నేటి ఆధునిక కవులలో కె.జె. రమేష్ వర్తమాన లిపి ద్వారా తన భావాలను అభివ్యక్తీకరించారు.

**Key Words (ముఖ్యాంశాలు) :**

వచన కవిత్వం, కవి పరిచయం, వర్తమాన లిపి - సామాజిక వ్యవస్థ - సంస్కరణ, కులతత్వంపై నిరసన, ఆత్మస్థైర్యం పెంపుదల, పర్యావరణ పరి రక్షణ.

## వచన కవిత్వం :

నన్నయ కాలంలో బీజప్రాయంగా వెలసిన ఆంధ్ర సాహిత్యం అనంతర కవుల కాలంలో వటవృక్షమై, ఆధునిక కాలంలో అనేక శాఖోపశాఖలుగా విస్తరిల్లింది. ఆ శాఖల్లో వచన కవిత్వం బలీయమైన శక్తిగా ఎదిగింది. వచన కవిత్వం అంటే ఛందోబద్ధ మాత్రా గణాలను యతి ప్రాస లను తప్పించి ఇష్టమొచ్చిన రీతిలో కవిత్వాన్ని నడపటం. దీనికి లయ అంతర్లీనంగా ఉంటుంది. మొదట వచన కవిత్వం పరిమితార్థంలో వాడబడినా నేడు విస్తృతార్థారిన్న పొందింది. కవి భావనా సంద్రపు ఆలోచనా తరంగ కెర టాలను పాఠకులు హృదయ తీరాన్ని తాకించడానికి చేసే ప్రయత్నంలో సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మత లను సృజించి మార్పును కోరుకోవటమే వచన కవిత్వ ప్రధాన లక్షణం. 1940 నుండి నేటి వరకు ఎంతోమంది కవులు మలయ మారుత ప్రభంజనవలె హోరెత్తుతూ వచన కవిత్వం ద్వారా సామాజిక మార్పు తీసుకువచ్చారు. నేటి తరంలో ఆ ప్రయత్నాన్ని కొనసాగిస్తున్న కవి శ్రీ కొర్రపాటి జోజి రమేష్.

## కవి పరిచయం :

శ్రీ కొర్రపాటి జోజి రమేష్ గుంటూరు జిల్లా కొమ్మూరులో 1961న కొర్రపాటి జేమ్సు, నాగరత్తమ్మ దంపతులకు జన్మించారు. పాఠశాల, ఉన్నత విద్యను కొమ్మూరు, బాపట్లలో పూర్తి చేశారు. కళాశాల విద్యను పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కాలేజిలో, బి.యిడి.ని భీమవరం డి.యన్.ఆర్. కాలేజిలో, యం.యస్సీ. యం.ఇడి. లను భారతదాసన్ విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేశారు. జీవన ప్రయాణంలో అనేక ప్రయాస మైళ్ళరాళ్ళను అధిగమించి చివరకు ఉపాధ్యాయునిగా స్థిరపడ్డారు. కావూరు, పెదనందిపాడు, వినుకొండ ఉన్నత పాఠశాలల్లో పనిచేసి ప్రస్తుతం శావల్యాపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు.

వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైన ప్రవృత్తి రీత్యా రచనా వ్యాసంగ ధురందురుడు. వర్తమాన లిపి, భ్రమల్ని మోసు కుంటూ, గుంటూరు నానీలు, పాయలు వంటి కవితా సంపుటాల ద్వారా సాహితీ వినీలాకాశంలో ధృవతారగా వెలు గొందారు. సామాజిక సమస్యల పట్ల అవగాహన గల రమేష్ తన కవితల్లో అంతర్భావజాలాన్ని కురిపించ గలడు. రమేష్ కవితలకు అనేక అవార్డులు రావటమే గాకుండా ప్రముఖ సాహితీ సంస్థలు ఘనంగా సన్మా నించాయి. జాషువా కళా సమైక్య వారు "సాహితీ కృషీ

వలుడు" బిరుదుతో సత్కరించారు. రమేష్ వ్రాసిన వర్త మాన లిపి కవితా సంపుటి నేటి సమాజంలో సామాజిక జీవన వ్యవస్థకు అద్దం పట్టేదిగా నిలుస్తుంది.

## వర్తమాన లిపి - సామాజిక వ్యవస్థ :

సమస్యలు లేని సమాజం లేదు. దుఃఖ స్పర్శలేని హృదయం ఉండదు. సగటు మనిషి నిరంతరం సంక్షోభ దశలో ఉంటాడు. అసలైన కవి అలాకాదు. అతడు ద్వంద్వ ప్రవత్తుల రాపిడిలోనూ ఆశాజీవి. శిలను సుందర మైన ప్రతిమగా తీర్చిదిద్దాలంటే శిల్పకారుడికి ఆ శిలపట్ల సంపూర్ణమైన అవగాహన ఉండాలి. అలానే సమాజం పట్ల కవికి కూడా సరైన దృక్పథం ఉండాలంటారు కె.జి. రమేష్. ఏ కవికైతే సమాజం పట్ల సరైన అవగాహన ఉంటుందో వారు తమ రచనల ద్వారా సమాజ చైతన్యం తీసుకు రావటానికి అవకాశం ఉంటుందని బలంగా నమ్మే రమేష్.

**మంచి శబ్దాల్ని ఏరి**
**వాక్యాలుగా మలచి**
**వాటిని ఓ వరుసలో పేర్చి**
**మస్తిష్కంలో బాంబుగా**
**నిక్షిప్తం చేశా**

రిమోట్ సాయంతో పేల్చాలని"అంటాడు. అంటే సమా జాన్ని చైతన్యం చేయటానికి అక్షరాలనే ఆయుధంగా చేసుకున్నాననే భావనను, కవి యొక్క అంతర్భావ జాలాన్ని మనం గమనించవచ్చు.

సమాజంలో ఎంత ఉన్నత కుటుంబంలో జన్మించినా ఏదో ఒక బాధ వెంటాడుతూనే ఉంటుంది. అయితే ఇది కొందరి విషయంలో తక్కువగా ఉన్నా కొందరి విష యంలో ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సహృదయత గల కవులు సమాజ రుగ్మతలను చూసి వేదన చెంది బాధాతప్త హృదయంతో ఎన్నో బాధలు అనుభవిస్తున్నా నంటూ

**నా మనసు ఒక గాయాల పుట్ట**
**ఒక్క గాయానిదో గాథ**
**వ్యథల బాధల సమ్మేళనంతో**
**మొదలై గాయాలు చివరకు"**

తన కవిత్వానికి పునాదులయ్యాయని దానితోనే తాను కవిత్వం వ్రాస్తున్నానంటూ

**భూతకాలపు గాయాల్ని చూస్తూ**
**అనుభవాలను మననం చేసుకుంటూ**
**ఆగమన దిశను నిర్దేశించుకుంటూ**
**భవిష్యత్‌లోకి ఆశగా తొంగిచూస్తూ**
**తలంచుకుంటూ**
**లిఖిస్తున్నా వర్తమానాన్ని**
**చలిస్తూ, జ్వలిస్తూ వ్రాస్తున్నా**
**చెక్కుతున్నా వర్తమానపు జీవన శిల్పాన్ని"**
**అంటాడు.**

మనిషి జీవించడానికి ఆహారం ఎంత ముఖ్యమో సమాజాన్ని సంస్కరించడానికి కవిత్వం అంతే ప్రధానమని భావించే రమేష్

**రోజుకు రెండు ముద్దలు తింటే**
**బతుకు గడుస్తుంది**
**నిరంతరం కవిత్వం రాస్తే**
**సమాజం బ్రతుకుతుంది**
**అన్నం ముద్దలో కోట్లాది జీవుల**
**ఆంతర్యం దాగి ఉంది**
**అక్షరంలో అసంఖ్యాక హృదయాల ఆర్తి ఉంది**
**ముందడుగు వేయాలంటే అక్షరం కావాలి"**

అని దానితో కోట్లాది జీవుల హృదయాంతరాళ సమస్య లను తొలిగించవచ్చని అంటాడు.

## సంస్కరణ దృక్పథం :

మానవజన్మ గొప్పవరమని భూమిపై కోట్లాది మానవు లున్నా మానవజాతి ఒక్కటైనా వారి మనఃప్రవృత్తులలో ఎన్నో మార్పులు కలవని చెబుతారు. ఆధునిక సమాజంలో సమాజ అభ్యున్నతకు పాటుపడుతున్నామనే కపట సంస్క ర్తలు కోకల్లులగా ఉద్భవిస్తున్నారని వారిపట్ల జాగురకతతో

మెలగాలని వాళ్ళు చెప్పే కల్లబొల్లి కబుర్లు వద్దని హృదయ కాలుష్యంలేని మానవత్వ పరిమళాలు వెదజల్లే సంస్కర్తలు కావాలంటూ

**పైన గులాబి అత్తర్లు గుబాలిస్తున్నా**
**హృదయ కాలుష్యాన్ని తొలగించే**
**అసలైన అత్తర్లు ఇప్పుడు కావాలని" హితవు పలికారు.**

## కులతత్వంపై నిరసన :

ప్రస్తుత సమాజంలో వ్యక్తుల మధ్య కులాంతరాలు పెరిగి పోయాయని కులం కంటే మమతానురాగాలు చాలా గొప్పవని అది తెలుసుకొని మసలాలంటూ

**అద్దం పగిలితే ముక్కలు కలియవు**
**మనసు విరిగితే మమతానురాగాలు వెల్లివిరియవు**
**అందుకే అద్దం అబద్ధం చెప్పదు**
**అద్దం అందర్ని సమానంగా చూపుతుందని"**

అటువంటి సమతా భావన కలిగి జీవించాలంటారు. కొంతమంది కులాల ప్రాతిపదికగా గొప్పవాళ్ళుగా భావిస్తూ సామాన్య మానవున్ని ఎటువంటి వివక్షతకు గురి చేస్తున్నారో తెల్పుతూ...

**"నోటితో పొగుడుతూ**
**నొసటితో వెక్కిరిస్తున్నారు కొందరు**
**పెదాలతో దీవిస్తూ, అంతరంగంలో**
**అంతం కోరుతున్నారు మరికొందరు**
**భుజాలపై తడుతూ నిమురుతూ**
**వేటి కోసమో వెదుకుతుంటారు కొందరు"**

అని కులాల మధ్య మానవుడు నలిగిపోయే సన్ని వేశాన్ని సున్నితంగా విమర్శించారు.

## వ్యక్తిత్వ వికాసం - ఆత్మస్థైర్యం :

సమాజంలో మనిషి బ్రతకటం ఒక కళ. ఆ కళాత్మక మైన జీవనంలో కొంతమంది ఆటుపోట్లు ఎదుర్కొంటూ జీవితం వ్యర్థమనే భ్రమలో కొట్టుమిట్టాడుతూ మధ్యలోనే అర్థాంతరంగా జీవనం ముగించేస్తున్నారు. ఇటువంటి చర్య కవి పిరికిచర్యగా భావిస్తూ మనలో ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలని పిలుపునిస్తున్నారు.

**పుట్టుకతో ప్రారంభమైన నా ఈ పోరాటం**
**నాకు తెలియని ఏదో ఆరాటం**
**కాని అసలైన జీవిత పోరాటం**
**ఇప్పుడిప్పుడే ఆరంభం, అనుభవం**
**అనుభవసారం రంగరించుకుంటే నాకు తెల్సింది**
**జీవితం పూలపాన్పుకాదని**
**ఇది భయంకర విషజ్వాలల సర్పంతో పోరాటమని"**

ఆ పోరాటంలో పడగ విప్పి బుసకొట్టే విష సర్పాలను అంతం చేయాలని, అది తెలుసికొని ధైర్యంగా ఆ సమస్య లను అధిగమించాలని ఆత్మస్థైర్యాన్ని నూరిపోస్తారు.

## పర్యావరణ - పరిరక్షణ :

దేవుడిచ్చిన ప్రకృతికి మనం అనేక హానికరమైన పనులు చేస్తుటాం. విజ్ఞానం ఎంత పెరిగిపోతుందో, నాగ రికత ఎంత అభివృద్ధి పథంలోకి ప్రయాణిస్తుందో మాన వుడు ప్రకృతిని అంత క్షీణింప జేస్తున్నాడు. అటువంటి ప్రకృతిని గూర్చి ఎంతో హృద్యంగా

**ప్రకృతి మాత పేషంటుగా మారి**
**వికృత రూపం దాల్చి విరుగుడు మందు కొరకు**
**విలవిలలాడుతూ వీధులవెంట పడింది"**

అని మనం ప్రకృతికి నష్టమనే జబ్బును కలుగజేస్తే ఆ జబ్బు దావానంలా మనల్నే కాల్చి వేస్తుందని ఆ జబ్బుకు వైద్యం చేయాల్సిన అవసరం ఉందని చెబుతూ

**ప్రకృతి మాత చికిత్సకు తగిన వైద్యం కోసం**
**వైద్యశాల కోసం.. వెదకండి.. వెదుకుదాం**
**చికిత్స లేకుంటే మనకన్నీ వ్యథలే**
**మానవ కోటికి మిగిలేదేమీ లేదు**
**అసలు... మనమయినా మిగిలితేగా"**

అనే జీవన సత్యాన్ని తెలియజేస్తాడు.

**ముగింపు :**

ఈ విధంగా కె.జి. రమేష్ సమకాలీన సమాజంలో తన దృష్టిపథానికి వచ్చిన సామాజిక రుగ్మతలను తెలియ జేస్తూనే సమాజ ప్రక్షాళనకు పూనుకోకపోతే వచ్చే నష్టానికి, కష్టానికి మనమే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేస్తూ సామాజిక స్పృహను కలగజేస్తున్నారు. వారి రచనలన్నీ, సమ సమాజ స్థాపనకు, సమాజాభివృద్ధి ప్రయాణ మార్గానికి వార ధులు ఉన్నాయని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి కాదు.

**ఆధార గ్రంథాలు :**

1. వర్తమాన లిపి-కె.జె. రమేష్

❊ ❊ ❊

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 UGC Approved Journal No. 42500

# కవిత్వ లఘు రూపాలు

- డా॥ మన్యం నరసింహులు
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
నగరి, చిత్తూరు జిల్లా.

సంస్కృత సాహిత్య అనుష్టుప్పు శ్లోకాలు, శతక శ్లోకాలు, తెలుగులో వెలువడిన శతక పద్యాల, ఉర్దూలో గజళ్ళు, రుబాయీలు మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని, ఆధునిక కాలంలో సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకొని తెలుగు కవులు కూడా కొన్ని లఘు కవితా ప్రక్రియల్ని రూపొందించారు.

ఈమధ్యకాలంలో కవిత్వ లఘురూపాల మీద ఆసక్తి విస్తృతంగా ప్రభావం చూపిస్తోంది. ఎందుకంటే భావ ప్రకటనలో విశాల పరిధికీ, పరిమిత పరిధికీ ఉన్న ప్రాధాన్యాల్లో దేనికదే ప్రత్యేకంగా ఉంటుంది. పరిమిత పరిధిలో అపరిమితమైన భావాన్ని ఇనుమడించాలనే లక్ష్యంతో లఘురూపాలు ప్రచలితమవుతూ ఉంటాయి.

ఒక లఘు రూపాన్ని అక్షర, పంక్తి, సంఖ్యానియమంతోనో, ప్రాస, అనుప్రాస, యతిపరమైన నిర్దేశాలతోనో సులభంగా తయారు చేయవచ్చు. ఇలా కొన్ని వందల రూపాయలను సృష్టించే అవకాశం ఉంది. అయితే భావ ప్రసరణకీ ఈ నియమాలకీ అవినాభావ సంబంధం ఏమైనా ఉందా అనేది ఆలోచించవలసిన విషయం. లేకపోతే ఏరూపమైనా ఒకటే. కేవలం కవి ప్రతిభ చేత ఏ రూపమైనా వెలగటం, వెలగకపోవటం జరుగుతుంది. కవి ప్రతిభవల్ల లఘు కవితా రూపాలు ఉన్నత స్థానం పొందినా పొందక పోయినా వాటి రూపం/రూపాలు ఇచ్చే సౌందర్యం మాత్రం స్పష్టంగానే ఉంటుంది. ఈ దృష్టిలో చూచినపుడు ఇంతవరకూ తెలుగులో అనకేమంది రాస్తున్న లఘురూపాల్లో మినీకవిత, హైకూ, నానీలు, రెక్కలు - వీటికి మాత్రమే నిర్మాణ సౌష్టవం ఉన్నట్లు కనిపిస్తుంది.

## మినీకవిత :

ఆధునిక మానవుని జీవితం వేగవంతం కావటంతో పెద్ద పెద్ద సాహిత్య ప్రక్రియలను చదివే తీరిక గానీ, ఓపిక గానీ లేకపోయింది. అందుకే నేటి పాఠకులు సంక్షిప్త రచనలపటల ఆసక్తి చూపుతున్నారు. ఈ సంద ర్భంలో వచ్చిన కొత్త కవితా రూపమే 'మినీ కవిత'.

మినీ కవిత్వాన్ని చిన్నకవిత, పొట్టికవిత, లఘుకవిత, వామన కవిత అనే పేరుతో పిలిచినప్పటికీ 'మినీకవిత' అనే పదమే బాగా ప్రచారంలోకి వచ్చి స్థిరపడింది. 'మినీ కవిత ఆయుష్షు మెరుపంతకాగా, అది ప్రసరిస్తుంది కాలమంత' అని సినారె మినీ కవితను నిర్వచించారు. మినీ కవిత్వం ఒక ప్రక్రియగా 1970లో ప్రారంభమై 1980నాటికి ఉధృతంగా ప్రచారాన్ని పొందింది. ఇప్పటికీ ఎంతోమంది మినీ కవితల్ని, మినీ కవితా సంపుటాన్ని రాస్తూ ప్రచురిస్తూ ఉన్నారు.

**లక్షణాలు :**

సంక్షిప్తత, నవ్యశైలి, చమత్కారం, వ్యంగ్యం, చురక, భావనవ్యత, భావగాంభీర్యం, వ్యవహారిక భాష, శీర్షిక మొదలైన కొన్నింటిని మినీ కవితా లక్షణాలుగా విమర్శకులు పేర్కొన్నారు. మినీ కవితలో **రెండు నుంచి పన్నెండు పాదాలదాకా** ఉండవచ్చు.

**"గుడిసెలో మానానికి గుడ్డ కరువు / షోకేసులో బొమ్మకు గుడ్డ బరువు"** - ఈ మినీ కవితలో తక్కువ అక్షరాల్లో పేదల, ధనవంతుల జీవితంలోని తారతమ్యాన్ని తెలియజేశాడు రసరాజు.

**మరొక కవి :**

**"పులి - సింహం క్రూర జంతువులు /**
**గొర్రె - మేక కూర జంతువులు"**

ఇక్కడ 'క్రా'వడి తీసివేయడం ద్వారా చమత్కారం పొందుపరచబడింది. మినీ కవితలో పరోక్షంగా ఎత్తి పొడుపు ఒక లక్షణం.

డా॥ రావి రంగారావు వనమహోత్సవాలను గురించి చెబుతూ...

**"ఇదిగో ఇక్కడే నాటండి మొక్క /**
**గత పదేళ్లుగా అందరూ ఇక్కడే నాటుతున్నారు"**

అంటూ వ్యంగ్యంగా వనమహోత్సవాన్ని నిర్వహించే తీరును ఎత్తిపొడిచారు. మినీ కవిత ఒక ఉద్యమంగా పుంజుకున్నాక చాలామంది యువకులు మినీ కవితల సంపుటాలను ప్రచురించారు. అలిశెట్టి ప్రభాకర్ 'చుర కత్తులు', డా॥ రావిరంగారావు 'గుడ్ మార్నింగ్', 'అగ్గిపెట్టె', 'గుండెచప్పుళ్ళు', కొల్లూరి 'కొల్లూరి మినీ కవితలు', మోదు రాజేశ్వరరావు 'అక్షర లక్షలు', పోతుకూచి సాంబశివరావు 'చుక్కలు' మొదలైన మినీ కవితా సంపుటాలతో పాటు ఇంకా అనేకం ప్రచురింపబడ్డాయి. ఇంకా శీర్షిక లేని మినీ కవితలతో అనేక సంపుటాలు వచ్చాయి. ఎల్లోరా 'మినీ కవిత' అనే పేరుతో ఎన్నో మినీ కవితల్ని ప్రచురించారు.

డా॥ రావిరంగారావు మినీ కవితలమీద 1994లో 'మినీ కవిత విద్యావిలువలు' అనే పేరుతో ఎం.ఫిల్ (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం), 1998లో 'పిల్లలలో మినీ కవిత్వ రచనా నైపుణ్యాలు' అనే శీర్షికలో పిహెచ్.డి చేశారు. డా॥ రావి రంగారావు మినీ కవితలను రాస్తూ, ప్రోత్సహిస్తూ, విమర్శావ్యాసాలు కూడా రాస్తున్నారు.

**హైకూ** : జపాన్ దేశంలో గత మూడు శతాబ్దాల నుంచి విశేషంగా ప్రాచుర్యం పొందుతున్న కవితా ప్రక్రియ 'హైకూ'. "టంకా" అనే ఏడుపాదాల జపనీయ కవితా ప్రక్రియలో ఒక్కొక్క పాదంలో క్రమక్రమంగా 5-7-5-7-7 'ఓంజి'లు చొప్పున ఉంటాయి. జపాన్ భాషలో ధ్వని సంకేతాన్ని 'ఓంజి' (Onji) అంటారు. తక్కిన రెండు పాదాలను 'Shaminoku' (Lower Poem) అంటారు. క్రీ.శ. 17వ శతాబ్దంలో బషో (1644-94) 'టంకా' అనే ఏడు పాదాల కవితలోని మొదటి మూడు పాదాలను గ్రహించి 'హొక్కు' (Hokku) అనే స్వతంత్ర కవితా రూపంగా మలిచారు. 'హొక్కు' అనే పదానికి 'ఆరంభ కవిత' అని భావం. మసవోకషికి (1866-1902) అనే కవి 'హైకూ'గా మార్చాడని అంటారు. జపాన్ ప్రభావంతోనే ఈ 'హైకూ' తెలుగు సాహిత్యంలోకి వచ్చింది.

**లక్షణాలు** : ఇందులో మూడు పాదాలు ఉంటాయి. 5-7-5 అక్షరాల వంతున మొత్తం 17 అక్షరాలు ఉండాలి. హైకూలకు శీర్షిక ఉండదు. ఏ హైకూకి ఆ హైకూ వేరు వేరుగా స్వతంత్రంగా ఉంటాయి. కొనసాగింపు ఉండదు. సాధారణంగా 'హైకూ'లో ప్రాకృతిక. తాత్విక, చారిత్రిక, సామాజికాంశాలు చోటు చేసుకుంటాయి.

భారతదేశంలో హిందీ, గుజరాతీ కవులు ఈ హైకూల్ని ఎక్కువుగా రాశారు. తెలుగులో కూడా 'హైకూ' ప్రక్రియలో పేరుగాంచిన రచయితలు ఎందరో ఉన్నారు. "తన మూడు పాదాలతోనే సమస్త లోకవృత్తాన్ని ఆవరించగల త్రివిక్రమ పరాక్రమం గల ప్రక్రియ హైకూ" అని ప్రముఖ రచయిత్రి, విమర్శకులు ఆచార్య కాత్యాయని విద్మహే అన్నారు. తెలుగు సాహిత్యంలో ఈ 'హైకూ' కవిత్వాన్ని గాలి నాసరరెడ్డి, డా॥ పెన్నా శివరామకృష్ణ, ఇస్మాయిల్, బి.వి.వి. ప్రసాద్ గార్లు ప్రారంభించారు. డా॥పెన్నా శివ రామకృష్ణగారి 'రహస్యద్వారం', 'చినుకుల చిత్రాలు', డా॥ గాలి వాసర రెడ్డి 'కంజిర' బి.వి.వి.ప్రసాద్ "దృశ్యాదృశ్యం", "హైకూ", "పూలు రాలాయి", ఇస్మాయిల్ 'కప్పల నిశ్శబ్దం' వంటి హైకూ సంపుటాలను ప్రచు రించారు. వీరేకాక ఇంకా అనేక మంది కవులు హైకూలను రాస్తున్నారు. హైకుల వ్యాప్తికోసం డా॥తలతోటి పృథ్వీ రాజ్‌గారు 2002లో "ఇండియన్ హైకూ క్లబ్"ను ఏర్పాటు చేశారు.

**"ఖాళీపాత్ర / శూన్యానికి / ఆకారమిస్తూ "**

**- లలితానంద్.**

ద్రవ పదార్థాలు పాత్ర ఆకారాన్ని పొందినట్టే పాత్రలోని శూన్యానిదీ అదే ఆకృతి అని పైకి కనిపించే అర్థం. నిజానికి సగటు మనిషి జీవితాలన్నీ శూన్యపాత్రలే. ప్రవృత్తికి భిన్నమైన వృత్తులలో ఉన్నవారి జీవితాలు శూన్యపాత్రలే కదా!

**"కులమతాలు / మన్నుకు లేని అంటు / మట్టి బొమ్మకు"- డా॥ తలతోటి పృథ్వీరాజ్**

కుల మతాలు, వాటి ఆచారాల మీద కవి ఎక్కు పెట్టిన సునిశిత విమర్శయిది.

**"పూలు రాలాయి / రాత్రి ఆమె సిగలో / మరులు కొల్పి" - గణపతిరాజు చంద్రశేఖర్‌రాజు**

తాత్విక అంశాన్నే కాకుండా ఏ విషయాన్నైనా తీసుకొని కొంతమంది హైకూలు రాస్తున్నారని పై ఉదాహరణ ద్వారా తెలుస్తుంది. హైకూల్లో తాత్విక, ప్రాకృతిక అంశాలే కాక సామాజిక సార్వత్రిక సత్యాలు చోటుచేసుకొంటు న్నాయి. అయితే కొంతమంది కవులు అక్షర నియమాన్ని పాటించటం లేదన విమర్శ హైకూ ప్రక్రియపై ఉంది.

**నానీలు :** సమాజంలో మార్పు సహజం. ఈ పరిణామం భాషలో కూడా సహజవే. తెలుగు సాహిత్యంలో కొత్తగా వచ్చిన వచన ప్రక్రియ 'నానీలు'. నానీలు ఒక విలక్షణమైన వచన కవితా ప్రక్రియ. సూక్ష్మంలో మోక్షంలా నాలుగు చిన్నపాదాలలో ఎన్నో భావాల్ని వ్యక్తం చేయగల ప్రక్రియ నానీలు. చిన్న పిల్లల్ని ముద్దుగా 'నానీ' అని పిలిచినట్లుగా ఈ చిన్న కవితా ప్రక్రియుకు 'నానీలు' అని పేరుపెట్టడం ఎంతో సముచితం నానీల ప్రక్రియకు ఆద్యులు ఆచార్య ఎన్.గోపి. ఆచార్య ఎన్. గోపీగారు 1997లో వార్త దిన పత్రికలో 'నానీలు' రాశారు. వీరు మొత్తం 2 గ్రంథాల్లో 730 నానీలు రాశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు నానీ ప్రక్రియలో 200కు పైగా గ్రంథాలు వెలువడటం అంటే ఎంత పాఠకుల అభిమానాన్ని చూరగొన్నాయో తెలుస్తుంది.

**లక్షణాలు :** నానీల్లో నాలుగు పాదాలుంటాయి. మొత్తం 20 నుండి 25 అక్షరాలు ఉంటాయి. నానీల్లో మొదటి రెండు పాదాలు ఒక భావాంశంగానూ, చివరి రెండు పాదాలు మరో భావాంశంగానూ భావించాలి. అయితే ఇవి ఒకదానికొకటి సమర్థిస్తున్నట్లుగానో, సమన్వయం చేస్తున్నట్లుగానో ఉంటాయి. నానీలు గాన యోగ్యంగా, సరళంగా ఉంటాయి. నానీల్లో 'పంచ్' (చరుపు) కూడా ముఖ్యమైన లక్షణం. నానీలు గొప్ప అభివ్యక్తిని సొంతం చేసుకొని సాగిపోవటంతో పాటు అంత్య ప్రాసలతో పాఠకులను ఆకట్టుకొనే లక్షణమూ ఉంది. నానీలకు క్లుప్తత, సున్నితత్వమే బలం.

**"నగరంలో పుట్టడం / లోపం కాదు / పల్లెల్ని మర్చిపోవడం / పాపం - ఆచార్య ఎన్.గోపి.**

మొదటి భావాంశానికి, రెండవ భావాంశం సమర్థకంగా ఉంది.

**"ప్రేమకు / అర్థం వెతుక్కున్నావా / చూడాల్సింది నిఘంటువు కాదు / అమ్మ ముఖం"**

**- నేతల ప్రతాప్ కుమార్**

ఈ నానీ 'అమ్మ' అనే పదానికి నిర్వచనం ఇచ్చినట్లుగా ఉంది.

**"ప్రేమమైకంలో / ప్రియా ప్రియా / పెళ్ళి పర్వం ముగిసాక / ఏమేయ్ ఓసేయ్"**

**- సోమేపల్లి వెంకటసుబ్బయ్య**

ప్రేమ, పెళ్ళి తంతుపైన వ్యంగ్యాస్త్రం ఈ నానీ.

**"జీవితం / వైకుంఠపాళి / నిచ్చెనెక్కి / పాములు వద్దంటే ఎలా" - శారదా అశోక్‌వర్ధన్**

మనం ఎప్పుడూ విజయాలే కావాలనుకుంటాము, కానీ అపజయాలు కూడా ఉంటాయని ఈ నానీలో శారదా అశోక్ వర్ధన్ నర్మగర్భంగా చెప్పారు.

**"పుస్తకానికి / రెక్కలుండవు / చదివితే / మనకు పుట్టుకొస్తాయి"**

అంటూ డా॥ఎస్.రఘు పుస్తకం యొక్క గొప్పతనాన్ని అధ్యయనం యొక్క ప్రాముఖ్యాన్ని చిత్రించారు.

నానీలపై మొదటి పి.హెచ్.డి. పట్టాను విశాఖ పట్నంకు చెందిన సీనియర్ పాత్రికేయులు చింతకింది శ్రీనివాసరావు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పొందారు.

ఈ గ్రంథం పేరు "నవ్యకవితారూపం నానీ వివేచన". ఈ నానీల ప్రక్రియ మున్ముందు మరెంతో ఆదరణ పొందుతుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

**రెక్కలు :** మినీ కవిత, హైకూలు, నానీలు, రెక్కలు మొదలైనవన్నీ కవిత్వ లఘురూపాలుగా ప్రసిద్ధి చెందాయి. జీవిత సంఘటనల్లోంచి సారభూతంగా ప్రతిపాదించే తాత్త్వికత 'రెక్కలు'లో ఉంటుంది.

